




ESTD: 1999
www.voodayam.com

# వుదయం

ఖమ్మం | 10-09-2026 గురువారం | సంపుటి : 13 | సంచిక : 283 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal
Follow us on







# స్పీకర్ దూషణను ఉపేక్షించేది లేదు



### దళిత స్పీకర్ దూషణ, ఎర్రవల్లి ఘటనలపై సీఎం రేవంత్ ఫైర్
### మనుసుల్లోని కుళ్లును శుద్ధి చేసుకోవాలి తప్ప నేలను కాదు
### కుట్రదారులు, దోషులపై క్రిమినల్ కేసులు - సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వుదయం)**

దళితుడైన శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి ఘోరంగా దూషించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలు ఏవైనా ఉండొచ్చు కానీ, కన్నతల్లిని అవమానించినట్లు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. కుల వివక్షను, అణచివేత ధోరణులను తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ఎర్రవల్లిలో దళితులు నడిచారనే నెపంతో రోడ్డును శుద్ధి చేసిన ఘటనతో పాటు, సెప్టెంబర్ 6 నుంచి జరిగిన వరుస పరిణామాలపై ఉన్నత స్థాయి సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు వెల్లడించారు. శాసనసభ వేదికగా ఆయన ఈ అంశాలపై ఘాటుగా స్పందించారు. కసబ్‌కు, స్పీకర్‌ను తిట్టిన వారికి తేడా లేదు: ఉగ్రవాది కసబ్‌కు, సభాపతిని దూషించిన వారికి ఎలాంటి తేడా లేదన్న సీఎం, అన్ని పార్టీలు కోరినట్లుగా వెంటనే స్పీకర్‌కు క్షమాపణలు చెప్పి తప్పు సరిదిద్దుకోవాలని హితవు పలికారు. దళిత సభాపతిని అవమానించడం ద్వారా యావత్ సమాజం మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

డప్పు మోతపై దుష్ప్రచారం: ఎక్కడ కుట్ర జరిగిందో అక్కడే డప్పు మోగించి దళితులు శాంతియుతంగా నిరసన తెలిపారే తప్ప, ఎవరిపై దాడి చేయలేదని స్పష్టం చేశారు. కేవలం దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని మాత్రమే వారు కోరితే, కేసీఆర్ ఆదేశాలతో మరో కుట్రకు తెరలేపారని ఆరోపించారు.

మనసుల్లోని కుళ్లును శుద్ధి చేయాలి: ఫాంహౌస్ వద్ద దళితులు నడిచిన నేలను శుద్ధి చేయడంపై మండిపడిన సీఎం.. నేలను కాదు, తరతరాలుగా కొందరి మనసుల్లో పేరుకుపోయిన కుళ్లును, అంటరాని అహంకారాన్ని శుద్ధి చేసుకోవాలని చురకలంటించారు. విచారణాధికారిగా జాయింట్ సీపీ విజయ్‌కుమార్ నియామకం: ఈ మొత్తం వ్యవహారంపై హైదరాబాద్ జాయింట్ కమిషనర్ విజయ్‌కుమార్‌ను విచారణాధికారిగా నియమిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. సెప్టెంబర్ 6 నాటి ఫాంహౌస్ సమావేశం నుంచి జరిగిన ప్రతి సంఘటనపై దర్యాప్తు జరిపి, సూత్రధారులు, పాత్రధారులపై చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి కోర్టు ముందు దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు.

---

### అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ కేంద్ర కార్యాలయానికి

# రూ.1,472.8 కోట్ల వసూళ్లు

### అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి ఎన్నికల్లో
### బీజేపీ ఖర్చు రూ.160 కోట్లు: ఈసీ గణాంకాలు వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (ఏఎంఎస్) :**



బెంగాల్, అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ కేంద్ర పార్టీ ప్రధాన కార్యాలయానికి మొత్తం రూ.1,472.8 కోట్ల విరాళాలు/వసూళ్లు అందినట్లు పార్టీ ఎన్నికల వ్యయ నివేదికల ద్వారా వెల్లడైంది. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలకు సంబంధించి ఎన్నికల సంఘానికి సమర్పించిన వివరాల ప్రకారం.. ఎన్నికల ప్రక్రియ ముగిసే నాటికి (2026 మే 6 నాటికి) పార్టీ ముగింపు నిల్వ (క్లోజింగ్ బ్యాలెన్స్) రూ.7,627.2 కోట్లకు చేరింది. అదేవిధంగా మార్చి 15, 2026 నాటికి ఈ నిల్వ రూ.6,722.6 కోట్లుగా ఉండేది.

ఎన్నికల ఖర్చుల వివరాలు

మొత్తం వ్యయం: అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర కార్యాలయంతో పాటు సంబంధిత రాష్ట్ర, జిల్లా యూనిట్లు కలిపి మొత్తం రూ.160 కోట్లు ఖర్చు చేశాయి. ఇందులో అస్సాంలో అత్యధికంగా రూ.96.3 కోట్లు ఖర్చు చేయగా, తమిళనాడులో రూ.51.6 కోట్లు, పుదుచ్చేరిలో రూ.11.9 కోట్లు వెచ్చించారు.

ప్రచారానికే సింహభాగం: సాధారణ పార్టీ ప్రచారం కోసం సుమారు రూ.130.4 కోట్లు ఖర్చు చేయగా.. అభ్యర్థులకు లంప్సమ్ (ఏకమొత్తం) చెల్లింపులు, నేర చరిత్రల ప్రచారం కోసం రూ.29.6 కోట్లు కేటాయించారు. కాగా, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల వ్యయ నివేదికలు ఇంకా ఈసీ ద్వారా బహిరంగపరచాల్సి ఉంది.

రాష్ట్రాల వారీగా ఖర్చుల సరళి

అస్సాం: ఈ రాష్ట్రంలో బీజేపీ మొత్తం రూ.96.3 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో సాధారణ ప్రచారం కోసం రూ.76.7 కోట్లు (కేంద్ర యూనిట్ రూ.23.1 కోట్లతో కలిపి) వెచ్చించారు. స్టార్ క్యాంపెయినర్ల ప్రయాణ ఖర్చులకు రూ.27.3 కోట్లు, ప్రకటనల కోసం రూ.37 కోట్లు, ప్రచార సామగ్రికి రూ.8.9 కోట్లు, ఇతర ఖర్చుల కింద రూ.2.3 కోట్లు ఖర్చు చేశారు. ఇక అభ్యర్థులకు లంప్సమ్ కింద రూ.19.4 కోట్లు, వారి నేర చరిత్రల ప్రచురణ కోసం రూ.16.7 లక్షలు కేటాయించారు.

తమిళనాడు: ఈ రాష్ట్రంలో సాధారణ పార్టీ ప్రచారం కోసం బీజేపీ రూ.44.5 కోట్లు ఖర్చు చేయగా, అభ్యర్థుల కోసం మరో రూ.7 కోట్లు వెచ్చించింది.

కాంగ్రెస్‌తో పోలిక: ఇదే ఎన్నికల జాబితాకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అంతకుముందు విడుదల చేసిన వ్యయ నివేదికలో తమ మొత్తం ఖర్చు రూ.248.6 కోట్లుగా ప్రకటించిన విషయం తెలిసిందే.

---

# దొరతనం పోకడలను భరించడానికి రాష్ట్రం సిద్ధంగా లేదు

### తెలంగాణ అసెంబ్లీలో కలకలం
### కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్!



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వుదయం)**

తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలు ఉద్రిక్తతల మధ్య కొనసాగుతున్నాయి. సభా కార్యకలాపాలకు తీవ్ర అడ్డంకులు సృష్టిస్తున్నారనే కారణంతో బీఆర్ఎస్ సభ్యులందరినీ ప్రస్తుత సెషన్ ముగిసే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సిఫారసు మేరకు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి సుమారు 19 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఈ వేటు పడింది. మూడో రోజు సభ ప్రారంభమైన వెంటనే విపక్ష సభ్యులు "వీ వాంట్ జస్టిస్" అంటూ వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. సస్పెన్షన్ అనంతరం స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లిన బీఆర్ఎస్ సభ్యులను మార్షల్స్ అడ్డుకున్నారు.

సభాపతిపై తీవ్ర అవమానాలు: విపక్ష నేతల తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్పీకర్‌ను చేయాల్సిన అవమానాలన్నీ బీఆర్ఎస్ నేతలు చేశారని, సభాపతి సూచనలను పట్టించుకోకుండా సభను అడ్డుకోవడం సరికాదని ధ్వజమెత్తారు.

దొరతనం పోకడలు చెల్లవు: సభాపతితో పాటు ఆయన తల్లిని కూడా దూషించి తీవ్ర మనోవేదనకు గురిచేశారని భట్టి ఆరోపించారు. దీనిపై దళితులు శాంతియుతంగా నిరసన తెలిపితే, ఆ నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేసి మరోసారి అంటరానితనాన్ని ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాల అహంకార ధోరణులను, దొరతనం పోకడలను రాష్ట్ర ప్రజలు ఇకపై భరించడానికి సిద్ధంగా లేరని స్పష్టం చేశారు.

---

### అరచేతిలో స్వర్గం చూపించి

# ప్రజలను మోసం చేశారు

### వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు: కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వుదయం)**



రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై గవర్నర్‌ను కలిసి వివరించినట్లు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వెయ్యి రోజులు గడిచినా ప్రజలను మోసం చేస్తూనే ఉందని ఆరోపించారు. డిక్లరేషన్లు, బాండ్ పేపర్లు, అఫిడవిట్ల పేరిట ఏకంగా 420 హామీలు గుప్పించి విఫలమయ్యారని విమర్శించారు.

రైతులకు నిరాశే మిగిలింది: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు అందించామని, కానీ నేడు కాంగ్రెస్ పాలనలో కనీసం యూరియా కూడా సక్రమంగా అందడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. రైతు బీమాను సైతం ఎగ్గొట్టి అన్నదాతలకు ధీమా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులను కూడా మోసం చేస్తూ వచ్చారని గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యేలపై పోలీసుల దాడులు: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ప్రభుత్వ తీరు ఉందని ఆరోపించారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ నల్లటి వస్త్రాలు ధరించినట్లే, తాము కూడా వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసన తెలపడానికి నల్లటి టీషర్టులు వేసుకుని అసెంబ్లీకి వెళ్లామని స్పష్టం చేశారు. అయితే శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ ఎమ్మెల్యేలపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారని తెలిపారు.

మహిళా నేతలకూ అవమానం: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరును, వారిపై జరిగిన దాడిని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని కేటీఆర్ చెప్పారు. దాడులు చేసింది తాము కాకపోయినా, తమపైనే తిరిగి అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ఈ ఘటనలపై పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా కనీసం కేసులు నమోదు చేయలేదని గవర్నర్‌కు ఆధారాలతో సహా సమర్పించినట్లు వెల్లడించారు.

---

# అంతర్జాతీయ సహకారం

### భద్రత, ఆర్థికాభివృద్ధే ప్రధాన అజెండాగా సదస్సు నిర్వహణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (ఏఎంఎస్) :**




న్యూఢిల్లీ వేదికగా శనివారం ప్రారంభంకానున్న రెండు రోజుల బ్రిక్స్ (BRICS) శిఖరాగ్ర సదస్సులో ఆహార, ఇంధన భద్రత, ఆరోగ్యం, విపత్తు నిర్వహణ, కీలక సరఫరా గొలుసుల బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో సభ్య దేశాలన్నీ కలిసి మరింత పటిష్టమైన వ్యవస్థలను నిర్మించుకునే దిశగా ఈ సదస్సులో చర్చిస్తాయి. భారత్ అధ్యక్షతన (2026 చైర్‌షిప్) జరుగుతున్న ఈ సదస్సులో వాణిజ్యం, పెట్టుబడులు, కనెక్టివిటీ, సాంకేతికతతో పాటు పలు కీలకమైన అంతర్జాతీయ, ప్రాంతీయ పరిణామాలపై అగ్రనేతలు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

సదస్సు ప్రధాన అజెండా ముఖ్యాంశాలు

స్థిరత్వం, బలోపేతం : భారత్ ప్రతిపాదించిన 'రెసిలియెన్స్' (స్థిరత్వం) విభాగంలో భాగంగా ఆరోగ్యం, వ్యవసాయం, ఆహార, ఇంధన భద్రత, విపత్తు ముప్పు తగ్గింపు, కీలక సరఫరా గొలుసుల అంశాలపై నేతలు చర్చిస్తారు. భౌగోళిక రాజకీయ ఘర్షణలు, గ్లోబల్ సప్లై నెట్‌వర్క్‌లలో ఏర్పడుతున్న అంతరాయాల నేపథ్యంలో ఈ చర్చలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

వాణిజ్యం, పెట్టుబడులు టెక్నాలజీ: బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను పెంపొందించడం, రవాణా కనెక్టివిటీని మెరుగుపరచడం, హైటెక్నాలజీ రంగంలో సహకారాన్ని విస్తరించడం వంటివి ప్రధాన ఆర్థిక ప్రాధాన్యతలలో ఉన్నాయి. వర్ధమాన ఆర్థిక వ్యవస్థల మధ్య మరింత బలమైన సంబంధాలను ఏర్పరచడానికి భారత్ ఈ అంశాలకు పెద్దపీట వేసింది.

అంతర్జాతీయ పాలన : బహుళక్షేత్రవాదాన్ని బలపరచడం, గ్లోబల్ గవర్నెన్స్‌ను మరింత సమగ్రంగా మార్చడంపై ఈ సదస్సులో చర్చిస్తారు. శనివారం జరిగే తొలి క్లోజ్డ్ డోర్ సమావేశానికి "సమ్మిళిత ప్రపంచ పాలన, బహుళక్షేత్రవాద బలోపేతం" అనే పేరును ఖరారు చేశారు.

గ్లోబల్ & ప్రాంతీయ సమస్యలు: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా సంక్షోభం (హోర్ముజ్ జలసంధి ఆందోళనలతో సహా), అలాగే ట్రంప్ పరిపాలన కాలపు వాణిజ్య, సుంకం విధానాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లపై నేతలు చర్చిస్తారు.

హాజరుకానున్న ప్రముఖ నాయకులు

పీటీఐ వార్తా సంస్థ నివేదిక ప్రకారం.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో తదితర అగ్రనేతలు ఈ సదస్సుకు హాజరుకానున్నారు.

ఆదివారం నాటి ప్రధాన సదస్సు: "స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం మరియు సుస్థిరత: సమ్మిళిత ప్రపంచ వృద్ధికి భవిష్యత్తును తీర్చిదిద్దడం" అనే ప్రధాన అంశంపై ఆదివారం బహిరంగ సదస్సు జరగనుంది. చివరకు 'న్యూఢిల్లీ డిక్లరేషన్' విడుదలతో ఈ సదస్సు ముగియనుంది.

సభ్య దేశాల విస్తరణ: తొలుత బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలతో కూడిన బ్రిక్స్ కూటమి.. 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియాలను చేర్చుకోగా, 2025లో ఇండోనేషియా కూడా సభ్య దేశంగా చేరింది. అలాగే 2025 నాటికి మరో 10 దేశాలు భాగస్వామ్య దేశాలుగా అవతరించాయి. ప్రస్తుతం ఈ కూటమిలో 11 పూర్తి సభ్య దేశాలు ఉండగా.. ఇవి ప్రపంచ జనాభాలో సుమారు 49.5%, ప్రపంచ జీడీపీలో 40%, ప్రపంచ వాణిజ్యంలో 26% ప్రాతినిధ్యం

---

### స్టాక్ మార్కెట్

సెన్సెక్స్ 813 పాయింట్లు పతనం
100 డాలర్లు దాటిన బ్రెంట్ క్రూడ్
నిఫ్టీ 203 పాయింట్లు డౌన్
800 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

---

# 'ఛలో హైదరాబాద్' కార్యక్రమం తాత్కాలిక వాయిదా



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వుదయం)**

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన "ఛలో హైదరాబాద్" ఆందోళన కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) హైదరాబాద్ జిల్లా చైర్మన్ విక్రమ్ కుమార్, కన్వీనర్ ఎమ్.బి. కృష్ణ యాదవ్ ప్రకటించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (CS)తో జరిగిన చర్చల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.


సీఎస్‌తో చర్చలు హామీ: ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి TGEJAC రాష్ట్ర నాయకత్వంతో సమగ్రంగా చర్చించారు. ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిశీలించి, వాటి సాధ్యాసాధ్యాలపై సెప్టెంబర్ 18 నాటికి రాతపూర్వక సమాధానం అందిస్తామని సీఎస్ హామీ ఇవ్వడంతో పాటు, అదే రోజు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

వాయిదా నిర్ణయం: ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న TGEJAC రాష్ట్ర నాయకత్వం అత్యవసరంగా సమావేశమై చర్చించింది. ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వడమే సముచితమని భావించి, సెప్టెంబర్ 10న జరగాల్సిన "ఛలో హైదరాబాద్"ను వాయిదా వేస్తున్నట్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు. సీఎస్‌తో జరిగే చర్చలు, రాతపూర్వక హామీలపై సెప్టెంబర్ 19న మరోసారి సమావేశమై భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

ఉద్యోగుల ఐక్యతకు అభినందనలు: "ఛలో హైదరాబాద్" విజయవంతం కోసం జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో ఉద్యోగుల నుంచి అపూర్వ స్పందన లభించిందని నాయకులు కొనియాడారు. ఉద్యోగుల ఈ ఐక్యతే ప్రభుత్వాన్ని చర్చలకు రప్పించిందని, హక్కుల సాధన కోసం మున్ముందూ ఇదే సహకారం అందించాలని టీజీవోఎస్ సెక్రటరీ ఏమే ఖాదర్, టీఎన్జీవోఎస్ సెక్రటరీ కులాడి శ్రీనివాస్ తదితరులు పిలుపునిచ్చారు.

---

### ఇంతే కదా...!




---

### పారా ఆర్చరీ టోర్నీలో త్రివర్ణ పతాక రెపరెపలు

ప్రపంచ పారా ఆర్చరీ సిరీస్‌లో సత్తా చాటిన భారత్.. రెండు స్వర్ణాలు, నాలుగు కాంస్యాలు
షీతల్ దేవి అద్భుత విజయం.. వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్‌లో తొలి వ్యక్తిగత టైటిల్ కైవసం

---

### తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాదిలో ఐదు రైల్వే ప్రాజెక్టులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వుదయం)**

దేశవ్యాప్తంగా పలు కీలక రైల్వే కారిడార్లలో నాలుగు లైన్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా 8 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 చొప్పున ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు లాభం: కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల పరిధిలో మొత్తం ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రానున్నాయి.

## ఫిజియోథెరపీ ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

**డీఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ**

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి):**

ఫిజియోథెరపీ ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ సూచించారు.ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది. డీఎంహెచ్ఓ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ర్యాలీలో పారామెడికల్ కళాశాల విద్యార్థులు ఫిజియోథెరపీ ప్రాధాన్యతపై నినాదాలు చేస్తూ పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, తెలంగాణ ఫిజియోథెరపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.ఎన్. సుమంత్, కార్యదర్శి డాక్టర్ ఎన్. సృజన, కోశాధికారి డాక్టర్ అంజలి, డాక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ముమ్మర దోమల నివారణ



**వుదయం మనూరు సెప్టెంబర్:9**

సంగారెడ్డి,జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం, మనూరు మండల,అతిమ్యాల్ గ్రామ, సర్పంచ్, కొంగలి విద్యాసాగర్, రెడ్డి తన సొంత,గ్రామంలో,ప్రజల ఆరోగ్యం కోసం, తను చేసే సేవలు,ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో, ఉంచుకుని పరిసరాల, పరిశుభ్రతపై ప్రత్యేక,శ్రద్ధ తీసుకుంటూ, దోమల,నివారణకు నిరంతరం,చర్యలు కొనసాగిస్తున్నాం. ప్రజారోగ్యమే లక్ష్యం పరిశుభ్రమైన,అతిమ్యాల్ మనందరి బాధ్యత.

కొంగరి,విద్యా సాగర్,రెడ్డిఅతిమ్యాల్, గ్రామ,సర్పంచ్,

## పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి



**గద్వాల, సెప్టెంబర్ 09 (వుదయం కరస్పాండెంట్)**

పత్తి, వరి, మొక్కజొన్న, వేరుశనగ, కంది పంటలను రైతులు క్రమం తప్పకుండా పరిశీలిస్తూ సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని దక్షిణ తెలంగాణ మండల వ్యవసాయ సహ పరిశోధన సంచాలకులు డా. ఎల్. కృష్ణ సూచించారు.వర్షాధార ప్రాంతాల్లో నేల తేమను సంరక్షిస్తూ, మట్టి పరీక్ష ఆధారంగా సమతుల్య ఎరువులు వినియోగించాలని తెలిపారు. పంటల్లో పురుగులు కనిపించిన వెంటనే మందులు పిచికారీ చేయకుండా, ఆర్థిక నష్ట పరిమితి దాటినప్పుడు మాత్రమే నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. పత్తిలో రసం పీల్చే పురుగులు, వరిలో ఆకు ముడత, కాండం తొలుచు పురుగు, ప్లాంట్ హాపర్లను పర్యవేక్షించాలని, మొక్కజొన్నలో కత్తెర పురుగును ప్రతి 3-5 రోజులకు గమనించాలని తెలిపారు. వేరుశనగ, కందిలో కలుపు, పురుగు-తెగుళ్లను గుర్తించి సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. రైతులు అవసరమైన సాంకేతిక సూచనల కోసం సమీప వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ పరిశోధనా కేంద్రాలను సంప్రదించాలని డా. కృష్ణ సూచించారు.

## క్షయ నివారణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి



**సంగారెడ్డివుదయం.**

క్షయ వ్యాధి నివారణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని జిల్లా క్షయ కార్యక్రమ అధికారి డాక్టర్ అరుణ కుమారి సూచించారు. మంగళవారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 'క్షయ వ్యాధి గురించి తెలుసుకోండి' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమన్వయకర్త అరుణ మాట్లాడుతూ.. ఎన్‌సీసీ విద్యార్థులు సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, క్షయ వ్యాధి నిర్మూలనలో కూడా వారిని భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం విద్యార్థులను వాలంటీర్లుగా నమోదు చేసి, క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పించేలా శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు.శిక్షణ పొందిన విద్యార్థులు తమ గ్రామాలు, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించేలా ప్రజలకు సూచించాలని తెలిపారు.కార్యక్రమంలో ఎన్‌సీసీ ఏఎన్ఓ విజయ మేడమ్, ఎన్‌సీసీ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**(సెప్టెంబర్ 9, బషీరాబాద్, వుదయం)**

బషీరాబాద్ మండలం కోర్విచేడ్ గని గ్రామానికి చెందిన అంబన్న అనారోగ్యంతో బుధవారం మరణించాడు. ఈ విషయాన్ని సర్పంచి వడ్డే శరణమ్మ శ్రీనివాస్, బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శ్రీ బాలాజీ ఆసుపత్రి అధినేత డాక్టర్ సంపత్ కుమార్ కు తెలుపగా ..మానవత్వంతో అంత్యక్రియల కోసం రూ.3వేల ఆర్థిక సాయం గ్రామస్తుల వడ్డే కోటప్ప. వడ్డే శివకుమార్. విజయ్. మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు.

## రైతుల పాలిట ఆపద్బాంధవంగా 'శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్'




* ఉచిత పశువైద్య సేవలతో మన్ననలు పొందుతున్న డాక్టర్ విహాల్, శివ

**అచ్చంపేట, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి):**

గ్రామీణ రైతుల జీవనాధారమైన పాడి పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్' కార్యక్రమం రైతుల పాలిట ఆపద్బాంధవంగా నిలుస్తోంది. సంస్థ ద్వారా ఈ కార్యక్రమం అమలవుతోంది.రైతుల వద్దకే వెళ్లి ఉచితంగా పశువైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని అంకిరోనిపల్లి, సింగారం, చందాపూర్ గ్రామాల్లో డాక్టర్ విహాల్, శివ అందిస్తున్న సేవలు రైతుల ప్రశంసలు అందుకుంటున్నాయి.ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు తదితర మూగజీవాలకు అవసరమైన వైద్య సేవలను అందిస్తూ, ఫోన్ కాల్ రాగానే స్పందించి గ్రామానికి చేరుకొని సకాలంలో చికిత్స అందిస్తున్నారు. వైద్య వృత్తిని సేవగా భావిస్తూ నిజాయితీగా పనిచేస్తున్న వారి సేవాభావం ఆదర్శనీయమని రైతులు కొనియాడుతున్నారు.ఈ సేవలు అందిస్తున్న ఎస్‌బీఐ ఫౌండేషన్, BAIF సంస్థలకు, డాక్టర్ విహాల్, శివలకు అంకిరోనిపల్లి గ్రామ రైతులు నేనావత్ లక్పతి, నేనావత్ శివరాం తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవలు మరిన్ని గ్రామాలకు విస్తరించాలని కోరారు.

## ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు అందించాలి

* వందశాతం టీకాల లక్ష్యాన్ని సాధించాలి:
* వైద్యాధికారి డాక్టర్ భరత్

**గద్వాల సెప్టెంబర్ 09 (వుదయం కరస్పాండెంట్)**



ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు అందేలా చర్యలు తీసుకుని, వందశాతం టీకాల లక్ష్యాన్ని సాధించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భరత్ సూచించారు.బుధవారం ఉప్పేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముల్కలపల్లి ఉప ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సాధారణ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా టీకాల నమోదు పుస్తకం, తల్లిశిశు సంరక్షణ కార్డులు, టీకాలు వేయాల్సిన పిల్లలు, గర్భిణుల జాబితాను పరిశీలించారు. జాబితా ప్రకారం పిల్లలు, గర్భిణులు అందరూ టీకాలు వేయించుకున్నారా లేదా అనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టీకాలు ప్రారంభించని లేదా మధ్యలోనిలిపివేసిన పిల్లలు ఎవరైనా ఉన్నారా అని ఆరా తీశారు.అనంతరం టీకాల నిల్వ, భద్రత, శీతలీకరణ విధానాన్ని పరిశీలించారు. టీకాల తరలింపు పెట్టె, మంచు ముక్కలు, బీసీజీ, నోటి ద్వారా ఇచ్చే పోలియో టీకా, ఐదు వ్యాధుల సమ్మిళిత టీకా, మీజిల్స్‌రుబెల్లా టీకా, ఎ విటమిన్ వంటి మందుల వివరాలను పరిశీలించారు. తెరిచిన టీకా సీసాలను వినియోగించే విధానం, టీకా నాణ్యత సూచిక, శీతలీకరణ పద్ధతుల గురించి ఆరోగ్య కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు. టీకాల భద్రపరిచే విధానం సక్రమంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి చిన్నారికి టీకాలు అందేలా వందశాతం లక్ష్యాన్ని సాధించాలని, ఒక్క చిన్నారి కూడా టీకాకు దూరం కాకుండా చూడాలని వైద్యాధికారి సూచించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు టీకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. టీకాలు వేసిన వివరాలను అదే రోజు టీకాల నమోదు అంతర్జాల వ్యవస్థలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బహుళ ప్రయోజన ఆరోగ్య విస్తరణ అధికారి రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మి, సహాయక నర్సు మంత్రసాని విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. టీకాల కార్యక్రమం ప్రశాంతంగా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో వేగం పెంచాలి

* బీఎల్ఓలు ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించాలి
* కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల, సెప్టెంబర్ 09 (వుదయం కరస్పాండెంట్)**



ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామిలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి, అవసరమైన పత్రాల సేకరణ, ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. బుధవారం గద్వాల పట్టణంలోని 28, 37వ వార్డులకు సంబంధించిన 266, 267, 268, 269 పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీల్లో విచారణకు హాజరు కాకపోయినా, బీఎల్ఓలు వారి ఇళ్లకు వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించాలన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇప్పటికే సిబ్బందికి శిక్షణ ఇచ్చినందున, విధుల్లో నిర్లక్ష్యం లేదా అవగాహన లోపం ఉండకూడదని స్పష్టం చేశారు. బీఎల్ఓలు ముందస్తు ప్రణాళికతో పనిచేస్తూ, ఏ, బీ, సీ కేటగిరీల వారీగా ఓటర్లను గుర్తించి, అవసరమైన పత్రాలను మాత్రమే సేకరించాలని సూచించారు.కుల ధ్రువీకరణ పత్రాలు అవసరమైన అర్హులకు త్వరితగతిన ధ్రువీకరణ పత్రాలు అందేలా రెవెన్యూ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని, రెండు రోజుల్లోనే వాటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి గల్లంతు కాకుండా, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకమైన సమగ్ర ఓటరు జాబితా రూపొందించడమే ఎస్ఐఆర్ ప్రక్రియ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ మధుమోహన్, కౌన్సిలర్లు చంద్రశేఖర్, మంజులరాణి, అదనపు సహాయ ఎన్నికల నమోదు అధికారి సతీష్, పర్యవేక్షకురాలు నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

* సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట సిపి ఎస్. రష్మీ పెరుమాళ్ పిలుపు

**సిద్దిపేట, సెప్టెంబర్ 9 (వుదయం బ్యూరో)**



సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ ఒక ప్రకటనలో కోరారు. రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, ఆస్తి వివాదాలు, కుటుంబ తగాదాలు, రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్, చెక్ బౌన్స్ తదితర కేసులలో బాధితులు, నిందితులు సంబంధిత పోలీస్ స్టేషన్‌ను గానీ, న్యాయస్థానాన్ని గానీ నేరుగా సంప్రదించి కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.

## గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం




* కాళోజీ జీవితం నేటి యువతరానికి ఆదర్శం: ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం
* ఉత్సాహంగా పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినులు

**గజ్వేల్, సెప్టెంబర్ 9 (వుదయం ప్రతినిధి)**

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాళోజీ జీవితం, ఆయన రచనలు నేటి తెలంగాణ యువతరానికి మార్గదర్శకమని, విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎం. చంద్రశేఖర్ కార్యక్రమ పరిచయం చేస్తూ... నాడు నిజాం దౌర్జన్యాలు, అన్యాయాలపై కాళోజీ తన కలంతో సాగించిన పోరాటాన్ని, ఆయన జీవిత విశేషాలను వివరించారు. అధ్యాపకులు డాక్టర్ జయరాజు, డాక్టర్ సుజాత తెలంగాణ యాస సౌందర్యం, భాషా గొప్పతనాన్ని తెలపగా, సీహెచ్. ఉమారాణి కాళోజీ కవితలలోని సూటిదనాన్ని కవితల రూపంలో వినిపించారు. విద్యార్థినులు ఉపన్యాసాలు, పాటలతో పాటు కాళోజీ సూక్తులను చిత్రాల రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ కమలా క్రిస్టియాన, డాక్టర్ జె. ఉమారాణి, అధ్యాపకులు సరోజన, డాక్టర్ శ్రీలత, కస్తూరి, డాక్టర్ బాలచంద్రం, డాక్టర్ సౌజన్య, శ్రీధర్, శ్యామ్, భాస్కర్, విజయ్, రమాదేవి, సిరాజ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి సమాజానికి కాళోజీ ఆలోచనలు దిక్సూచి



* అన్యాయాన్ని ప్రశ్నించే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలి

**గద్వాల, సెప్టెంబర్ 09 (వుదయం బ్యూరో)**

అన్యాయాన్ని ఎదిరించడం, ప్రజల హక్కుల కోసం ప్రశ్నించడం, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు కృషి చేయడం వంటి కాళోజీ నారాయణరావు ఆలోచనలు ప్రస్తుత సమాజానికి మరింత అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతికత, ఆర్థిక అభివృద్ధి పెరుగుతున్నప్పటికీ పేదరికం, అసమానతలు, వివక్ష, అవినీతి, సామాజిక అన్యాయాలు ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలపై ప్రజలు మౌనంగా ఉండకుండా కాళోజీ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కాళోజీ రచించిన 'నా గొడవ' కేవలం ఒక పుస్తకం మాత్రమే కాదని, అన్యాయంపై ప్రజల్లో చైతన్యం రగిలించే ప్రశ్నాస్త్రమని అన్నారు. సమాజంలో జరుగుతున్న తప్పులను ప్రశ్నించడం, బలహీన వర్గాలకు అండగా నిలవడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రజలకు సేవ చేసే సమయంలో కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పారదర్శకత, బాధ్యత, న్యాయం, మానవతా దృక్పథంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. యువత కాళోజీ సాహిత్యాన్ని చదివి సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య స్పృహ, ప్రశ్నించే ధైర్యాన్ని అలవర్చుకోవాలన్నారు.కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఆయన సాహిత్య సేవలకు దక్కిన గౌరవమని, తెలంగాణ భాషా సంస్కృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా

* తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులకు సన్మానం

**అయిజ సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి)**



పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రముఖ కవి, రచయిత శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని, తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు వెంకటస్వామి, ప్రభ, సుధారాణిలను ఘనంగా సన్మానించారు. అలాగే సెప్టెంబర్ 5న నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన తిమ్మప్ప, వెంకటస్వామిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి, భాస్కర్, రాజేంద్రకుమార్, జి. నర్సింహులు, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, అనితారాణి, శ్వేత, తిమ్మప్ప, రఘు, అరుణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం




**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 09 (వుదయం బ్యూరో):**

ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కోర్టు పరిధిలోని వివిధ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 12న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ న డిటెక్టివ్ డిపార్ట్ మెంట్ (DD) కేసులు, పెట్టీ కేసులు, చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు వంటివి లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చన్నారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ముగించుకోవచ్చని, ఇది శాంతియుత పరిష్కార విధానం కావున ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలకు తక్షణ న్యాయం అందే ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ అన్యాయం

* ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే గొంతు నొక్కుతారా?
* బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 09(వుదయం):**



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం దారుణమని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారని తెలిపారు.

ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం వారిని సభ నుంచి సస్పెండ్ చేయడం ద్వారా ప్రజల గొంతును అణచివేయాలని చూస్తోందని రాజిరెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ ప్రజా సమస్యలపై చర్చించే ప్రజాస్వామ్య వేదిక అని, ప్రతిపక్ష సభ్యులకు తమ వాణిని వినిపించే అవకాశం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ప్రశ్నించే గొంతులను సస్పెండ్ చేసినంత మాత్రాన ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా పోవని, ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని రాజిరెడ్డి కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రశ్నించడం సహజమని, ప్రశ్నించే గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైతే రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని రాజిరెడ్డి హెచ్చరించారు.

## టీఎంజేఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

* మహాసభను విజయవంతం చేయాలి : మున్సిపల్ చైర్మన్ మం. అశోక్

**కోహీర్ సెప్టెంబర్ 9( వుదయం ప్రతినిధి )**



తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజేఎఫ్) 3వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం కోహీర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ మం. అశోక్ చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు.టీఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు చెల్మెడ అనిల్‌కుమార్, మం. సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మం. అశోక్ మాట్లాడుతూ సభలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం టీఎంజేఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, టీఎంజేఎఫ్ నాయకులు, సభ్యులు సమన్వయంతో పనిచేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## సర్పంచ్ లకే చెక్ పవర్ ఇవ్వాలని కలెక్టర్ కు వినతి

**నారాయణపేట సెప్టెంబర్ 9(వుదయం ప్రతినిధి)**




గ్రామాల అభివృద్ధి కోసం ఉప సర్పంచ్‌లకు కల్పించిన జాయింట్ చెక్ పవర్‌ను రద్దు చేసి ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్‌కు చెక్ పవర్ కల్పించాలని సర్పంచులు బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల పరిపాలనలో సర్పంచ్‌లు అత్యంత కీలకమైన ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం గ్రామ పంచాయతీ పరిపాలనలో ప్రధాన బాధ్యతను నిర్వహిస్తున్నారని వారికి చెక్ పవర్ ఇవ్వాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో అప్పిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి,బోయిన్ పల్లి తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,సింగారం సర్పంచ్ నాగిరెడ్డి, బోయిన్ పల్లి సర్పంచ్ వెంకటేష్,ఊటకుంట తండా సర్పంచ్ వెంకట్ నాయక్, ఎక్లాస్పూర్ సర్పంచ్ శేఖర్ గౌడ్ ,జిలాల్పూర్ సర్పంచ్ శివలింగప్ప, లింగంపల్లి తండా సర్పంచ్ సీతాబాయి రాందాస్,ధన్వాడ మండల సర్పంచ్ జ్యోతి,కొండాపూర్ సర్పంచ్ విజయ,బుడమర్రి తండా సర్పంచ్ అనిత,మణిపూర్ తాండా సర్పంచ్ కవిత,గున్ముఖల సర్పంచ్ అనంతమ్మ, దామరగిద్ద మండల్ అధ్యక్షులు శరన్ నాయక్,ఉట్కూరు మండల అధ్యక్షుడు కథలప్ప,ఓబులాపూర్ సర్పంచ్ సత్య నారాయణ రెడ్డి, వత్తు గుండ్ల తండా సర్పంచ్ క్రాంతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## ఉల్లాస్ మేళాలో తెలంగాణ స్టాల్ - ప్రత్యేక ప్రశంసలు

**రంగారెడ్డి, సెప్టెంబర్ 08, (వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా ఉల్లాస్ మేళాలో తెలంగాణ స్టాల్ కు విశేష ప్రశంసలు**

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ భవన్, న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన *ఉల్లాస్ మేళా (ULLAS Mela నవ భారత సాక్షరతా కార్యక్రమం)* లో తెలంగాణ రాష్ట్ర స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది.

గౌరవ అడిషనల్ సెక్రటరీ మేడం అర్చనా శర్మ అవస్థి IAS గారు* తెలంగాణ రాష్ట్ర స్టాల్ ను సందర్శించి, తెలంగాణలో ఉల్లాస్ పనితీరు బాగా ఉన్నదని ప్రశంసించారు. తెలంగాణలోని లంబాడీ జానపద సంస్కృతి, స్థానిక గిరిజన సాక్షరతా కార్యకలాపాలను వీక్షించి, మహిళా వాలంటీర్లు నిర్వహిస్తున్న అక్షరాస్యత కార్యక్రమాలను అభినందించారు. గౌరవ CNCL ప్రొఫెసర్ ఉషా శర్మ గారు* మాట్లాడుతూ, ఉన్నత విద్యా విద్యార్థులను సైతం ఉల్లాస్ వాలంటీర్స్ గా తీసుకొని వారి ద్వారా అక్షరాస్యత అభివృద్ధికి కృషి చేయమని తెలిపారు. *సక్సెస్ స్టోరీ రాజేశ్వరి అభినందన: కామేపేట్ మండలంలోని లంబడి తాండాకు చెందిన వాలంటీర్ *రాజేశ్వరి 312 మంది గ్రామస్తులను అక్షరాస్యులుగా* చేసినందుకు గాను, అదనంగా *32 మందికి ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ* నేర్పించినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ సక్సెస్ స్టోరీగా ఇంటర్వ్యూ తీసుకోవడం జరిగింది.

*సాంస్కృతిక కార్యక్రమాలు:*తదుపరి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా లంబాడీ నృత్య ప్రదర్శన, బతుకమ్మ, బోనాలు, పోతురాజు ప్రదర్శన మొదలైనవాటిని *డెప్యూటీ డైరెక్టర్ పురుషోత్తం గారి ఆధ్వర్యంలో DRP శాంతి, శైలజ, రాజేశ్వర్, కవిత, జ్యోతి, భూమమ్మ, రాజు, హరి లాల్* ప్రదర్శించారు.

*డెప్యూటీ డైరెక్టర్ జనరల్ మొహమ్మద్ నుమాన్ గారు* మాట్లాడుతూ, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రానికి ఉల్లాస్ ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని తెలిపారు. వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, వివిన్న పద్ధతులు ఈ మేళా ద్వారా వీక్షించడం వలన వారి పద్ధతులు, కార్యక్రమాలు మనం కూడా పాటించడం వలన అవుట్ పుట్ మెరుగు అవుతుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అనిత మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఢిల్లీలో ఉల్లాస్ సంబరాలలో ఎన్నో రాష్ట్రాల సక్సెస్ స్టోరీలు విన్న తర్వాత ఏర్పడిన ఉత్సాహంతో తెలంగాణ టీం ఉల్లాస్ కార్యక్రమంలో మరింత ఉత్సాహంగా పాల్గొంటుందని తెలిపారు.





## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



- **డాక్టర్ దాసి నాగరాజు**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9, (వుదయం ప్రతినిధి ).**

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాలుష్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని జగద్గిరిగుట్టలోని ఆరామ్ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చంద్రిక, సురేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే తక్కువ ధరలకు వైద్య సేవలు అందించాలని ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు సామాన్య ప్రజలకు భారంగా మారుతున్నాయని, ముఖ్యంగా దంత వైద్యం విషయంలో కూడా అధిక ఖర్చులు ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు కలిగిస్తున్నాయని ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలను తక్కువ ధరలకు అందిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలవాలని డాక్టర్ చంద్రిక, సురేష్ లను కోరారు. వైద్యం వ్యాపార దృక్పథంతో కాకుండా మానవతా దృక్పథంతో అందించినప్పుడు సమాజానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆరామ్ డెంటల్ హాస్పిటల్ ముందుండాలనికాంక్షిస్తూ ఆసుపత్రి నిర్వాహకులకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచుల అరెస్టులపై ఆగ్రహం

- **ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులా?**
- **కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నాయకుల మండిపాటు**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 9 (వుదయం):**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నిస్తున్న సర్పంచులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పలువురు నాయకులు మండిపడ్డారు. గుమ్మడిదల మండలం అనంతారం, కొత్తపల్లి, నాగిరెడ్డిగూడెం గ్రామాల సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ప్రశ్నించే ప్రజాప్రతినిధులపై పోలీసులను ప్రయోగించడం సరికాదని అన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సర్పంచులు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులను అరెస్టు చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావని అన్నారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల హక్కులను కాపాడుతూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు కొమ్ము శ్రీను, సూరారం సత్యయ్య, గోవర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, వార్డు సభ్యులు గోసుకొండ సాయిరెడ్డి, భాస్కర్ గౌడ్, సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్, పెరుగు లక్ష్మణ్, మహేష్ యాదవ్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ కోస్తా రైల్వే

టెండరు నం: GTL-EM-32&33-2026-27 తేది:02.09.2026

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం: GTL-EM-41-2026-27. పని పేరు: గుంతకల్ డివిజన్ గుత్తి-BOXN ROH డిపోలోని ROH షెడ్ [illegible] మరియు అనుబంధ పనులు-విద్యుత్ ఏర్పాట్లు. సుమారు విలువ: రూ.10896450.05/-

ముగింపు తేది మరియు సమయం: 24.09.2026న 15:00 గం.కు

టెండరు నం: GTL-EM-42-2026-27. పని పేరు: గుంతకల్ డివిజన్ [illegible] విద్యుత్ [illegible] ఏర్పాట్లు. [illegible] సుమారు విలువ: రూ.9332478.90/-

ముగింపు తేది మరియు సమయం: 24.09.2026న 15:00 గం.కు

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే, ఆన్లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

గమనిక: ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/ బిడ్ వేయుటకు టెండరుదారు [illegible] DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

ఇ-టెండరు ప్రకటన నం GSU-GTL-03-2026, తేది.05.09.2026

భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ / గతి శక్తి యూనిట్/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు. ముగింపు తేది & సమయం: 30.09.2026న 11.00 గం.లకు

క్ర.సం. 01, టెండరు నం. GSU-GTL-ROBS-03-2026, పని వివరణ: గుంతకల్ [illegible] SW-I [illegible] కి.మీ. 347/6-7వద్ద ఎల్‌సి నం.213 [illegible] 2X36.0మీ [illegible] 6X30.0మీ PSC గిర్డర్ + 1X18.46మీ PSC గిర్డర్ [illegible] మరియు 6x30.0m PSC గిర్డర్ [illegible] SW-II [illegible] కి.మీ 383/19-23 [illegible] 1x18.0m +1x36m+ 1x18m [illegible] (RHS 5X30.0మీ. LHS 5X30.0మీ PSC గిర్డర్ [illegible]) వద్ద ఎల్ సి నం.160 [illegible] ప్రకటిత విలువ: రూ.128,11,29,363.86, బిడ్‌సెక్యూరిటీ: రూ.2,56,22,600.00/-

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.inకు లాగిన్ కాగలరు. ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతి శక్తి యూనిట్, గుంతకల్

టెండరు ప్రకటన నం.CRS-E-04-26-27, తేది: 05.09.2026

భారత రాష్ట్రపతి తరఫున Dy.CME/ CRS/TPTY [illegible] 11.00 గం.ల వరకు [illegible] ఇ-టెండర్లు కోరుచున్నారు. [illegible]

క్ర.సం. 1. పని వివరణ: CRS-E-04-26-27, తేది:05.09.2026, తిరుపతి క్యారేజ్ రిపేర్ షాప్ [illegible] సుమారు వ్యయం: రూ.1,15,28,600/- [illegible] బిడ్ సెక్యూరిటీ: రూ.2,30,600/- [illegible] పూర్తి చేయు కాలం: 4 నెలలు. ముగింపు తేది : 28.09.2026న 11.00 గం.లకు.

వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in

[illegible] తదుపరి టెండరు నియమాలు / వివరాల కొరకు (టెండరు డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్నాయి) మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ సదరు కొరకు, దయచేసి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in ని సందర్శించగలరు.

చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి

ఇ-టెండరు నం. ELS/BZA-eTN-07-2026-27, తేది. 03.09.2026

భారత రాష్ట్రపతి తరఫున, దిగువ సంతకందారు 25.09.2026న 15.00 గం.ల వరకు దిగువ పని కొరకు ఇ-టెండరును కోరుచున్నారు.

క్ర.సం. 01, టెండరు నం.: B/E.221/ TRS/RC/585, ఇ-టెండరు నం.: ELS-BZA-eTN-07-2026-27, తేది. 03.09.2026. పని వివరాలు:- పని పేరు: ELS/BZA ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ల IOH మరియు TOH కొరకు [illegible] WAP4/WAG7 లోకోమోటివ్‌ల కొరకు 5400 kVA ట్రాన్స్‌ఫార్మర్ యొక్క మరమ్మత్తు/ పునరుద్ధరణ. పూర్తి చేయు కాలం : 12 నెలలు, టెండరు విలువ: రూ.39,46,250.87/- బయానా: రూ.78,900.00/-, టెండరు డాక్యుమెంట్ ధర: 0. టెండరు ముగింపు తేది & సమయం: 25.09.2026న 15.00 గం.లకు

1) టెండరు నిబంధనలు / ఇతర వివరాలు [illegible] www.ireps.gov.in లో [illegible] టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి.

2) ఏదేని టెండరు కోసం ఏదేని మార్పులను/ సవరణలను గమనించడానికి టెండరు ముగింపు తేదీలోగా www.ireps.gov.in వెబ్‌సైట్‌ను దర్శించవలసిందిగా కాబోయే టెండరుదారులకు సూచించడమైనది.

3) టెండరు ప్రకటన సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ రోలింగ్ స్టాక్, ఎలక్ట్రిక్ లోకోషెడ్, విజయవాడ వారి కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శితమై ఉన్నది. దానిని చూడవచ్చును.

4) ఎలాంటి కారణాలను తెలియజేయకుండానే టెండరును రద్దుచేయడానికి రైల్వే హక్కు కలిగి ఉంది.

మా సైట్‌ను దర్శించండి: www.ireps.gov.in

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ TRS/ELS/ విజయవాడ

SCoR-A305

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scor.indianrailways.gov.in


## రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి సహకారం





- **ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి..**

**రామచంద్రపురం, సెప్టెంబర్ 9( వుదయం)**

రామచంద్రపురం మండలం పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. బుధవారం ఆలయ నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాములు గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో రూ.21 కోట్లతో ఆర్‌యూబీ

- **మెదక్ ఎంపీ రఘునందన్‌రావు**

**రామచంద్రపురం, సెప్టెంబర్ 9((వుదయం)**

తెల్లాపూర్-బీహెచ్‌ఈఎల్ ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ అయిన రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ)కి రూ.21 కోట్ల నిధులతో మంజూరు లభించిందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. బుధవారం దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మెదక్ పార్లమెంట్ పరిధిలోని పెండింగ్ రైల్వే సమస్యలు, కొత్త ప్రతిపాదనలపై జీఎంతో చర్చించారు. శనివారం రైల్వే, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆర్‌యూబీ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తామని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

**తెల్లాపూర్ స్టేషన్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి**



తెల్లాపూర్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల ఇబ్బందులు తొలగించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూడా మంజూరైందని ఎంపీ తెలిపారు. ఈ నెలాఖరులో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.

**రామచంద్రాపురం, నాగులపల్లికి ఎంఎంటీఎస్**

లింగంపల్లి వరకు వస్తున్న ఎంఎంటీఎస్ రైళ్లను రామచంద్రాపురం, నాగులపల్లి వరకు పొడిగించాలని రైల్వే జీఎంను కోరినట్లు ఎంపీ తెలిపారు. పశ్చిమ హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ దృష్ట్యా ఎంఎంటీఎస్ విస్తరణ అవసరమన్నారు. అయితే ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు రావాల్సి ఉందని జీఎం తెలిపారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రఘునందన్‌రావు కోరారు.



## సీఎం రేవంత్ రెడ్డి పై బాచుపల్లి పిఎస్ లో పిర్యాదు

**బాచుపల్లి, సెప్టెంబర్ 9,(వుదయం ప్రతినిధి ),**

షాదనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె శంకరయ్య తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కె చంద్రశేఖర్ రావు చావు కోరుకుంటున్నామని వారి నివాసం వద్ద చావు డప్పులు కొట్టిస్తున్నామని వివక్ష పూరిత మైన వ్యాఖ్యలు, అసభ్యకరమైన భాష వాడినందుకు ఎమ్మెల్యేను ఆలా ప్రేరేపించిన సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం సిగ్గు పడేలా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వ్యవహారిస్తున్నారని, అసభ్యకరమైన మాటలు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను దుశించటం చాలా బాధాకరం విషయం అని దీనిని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండిస్తున్నామని సీఎం పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి విచక్షణ కోల్పోయి ఎమ్మెల్యేలను రెచ్చ గొట్టటం సిగ్గు చేటు అని వారి పై కేసు నమోదు చేయాలని బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమములో నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్లు సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాల్లో

## పనులు వేగవంతం చేయాలి

- **భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9, (వుదయం ప్రతినిధి ),**

వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రధాన తొమ్మిది ప్రదేశాల్లో మున్సిపల్ అధికారులు చేపట్టాల్సిన మౌలిక వసతులు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్ దీపాలు, డ్రైనేజీ, పార్కింగ్ తదితర ఏర్పాట్లను వేగవంతం చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి-కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్ కోరారు.

నిమజ్జన ప్రదేశాల్లో జరుగుతున్న పనులను ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, పండుగ ప్రారంభానికి ముందే అన్ని పనులు నాణ్యతతో పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా ఖరారు కాని టెండర్లను తక్షణమే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అధికారులను కోరారు. వెన్నెల గడ్డ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్‌తో కలిసి పరిశీలించారు. కొంపల్లి సర్కిల్ పరిధిలోని ఊరకుంట, ధోమర్ కుంట చెరువుల వద్ద పనులు నెమ్మదిగా కొనసాగుతున్నట్లు గుర్తించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు. సూరారం చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు నిమజ్జనానికి వచ్చే భక్తులు, వాహనదారుల కోసం పార్కింగ్ సౌకర్యం కల్పించే అంశంపై వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించారు. దుండిగల్ పెద్ద చెరువు భారకేట్స్ రోడ్డు వెడల్పు, బరంపేట పెద్ద చెరువు వద్ద నీటి కొరత కారణంగా నిమజ్జనానికి తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. బాచుపల్లి పెద్ద చెరువు వద్ద పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, వాటిని వెంటనే వేగవంతం చేయాలని కోరారు. శ్రీరాముల కుంట వద్ద వర్షాభావ పరిస్థితుల కారణంగా బేబీ పాండ్‌లో నిమజ్జనం నిర్వహించేందుకు చేపడుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. పాపయ్య కుంట వద్ద గత వారం డిప్యూటీ కమిషనర్‌తో కలిసి పరిశీలన జరిపిన విషయాన్ని గుర్తుచేస్తూ, మంచినీటి చెరువులో నిమజ్జనం కాకుండా బేబీ పాండ్ ఏర్పాటు చేయడానికి టెండర్ ప్రక్రియ ఈరోజుతో పూర్తవుతుందని, మరో ఐదు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని ఆకుల సతీష్ తెలిపారు. కుత్బుల్లాపూర్ పరిధిలోని పలు మున్సిపల్ సర్కిళ్లలో నిమజ్జన మార్గాల్లో రోడ్లపై గుంతలు పూడ్చడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం, నిమజ్జన మార్గంలో అడ్డుగా ఉన్న చెట్లను తొలగించడం వంటి పనులు ఇంకా 30 శాతం కూడా పూర్తికాలేదని ఆయన అన్నారు. అన్ని శాఖల అధికారులు, ఉత్సవ సమితి ప్రతినిధుల సమన్వయంతో పనిచేసి వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడంతో పాటు హిందువుల ఐక్యతకు ప్రతీకగా ఈ పండుగ నిలిచేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజిరెడ్డి, కోకన్వీనర్ జై శంకర్ గౌడ్, డివిజన్ కన్వీనర్లు శంకర్ గౌడ్, పెద్ద బత్తుల సతీష్ సాగర్, మాధవులు, నాగరాజు, పీసరి కృష్ణారెడ్డి, పొలబోయిన శ్రీనివాసులు, కోకన్వీనర్లు ఎల్ల స్వామి, శ్రీనివాస్ యాదవ్, కేసారం రాజు, మాధవరావు, అల్లాడి మహేష్, అశ్విన్, కోర్ కమిటీ సభ్యులు, ప్రభాకర్ రెడ్డి ,కంది శ్రీరాములు, శ్యాం కుమార్ రెడ్డి, శరత్ గౌడ్, నాగరాజు, మనీ తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లాలో ఘనంగా ప్రజాకవి కాళోజీ 112వ జయంతి మరియు తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**రంగారెడ్డి , సెప్టెంబర్ 08, (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానం, వారి కష్టాలు, ఆకాంక్షలను తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిన ప్రజాకవి అని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తాయని, కాళోజీ ఆశయాలను ముందుకు పై తన రచనల ద్వారా ప్రశ్నించిన కాళోజీ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలుగు భాషను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావి తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ అధికారి కేషు రామ్, కలెక్టరేట్ ఏ.ఓ సునిల్, సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD**
**O.S.No. 2607 of 2026**

**Between :**
Aditya Shiva Chinta and another ... Plaintiffs.
**AND**
The Tahsildar, Asifnagar Mandal, Hyderabad, and All concerned ...Defendants

Whereas, the above named Plaintiffs filed the above suit for declaring the legal status of the Plaintiffs as only the legal heirs / Status of late Chinta Suresh, who died on 10-03-2019 and his wife Smt. Chinta Chandra Kumari died on 28-03-2021, who are the Father and Mother of the plaintiffs. You are hereby take notice summoned to appear before the court in person or through counsel duly instructed and able to answer all such questions on 24th day of September, 2026 (24-09-2026) at 10.30 a.m, and further you are hereby directed to file Written Statement/Counter from receipt of this notices of your defense, that in default the above case will be decided on merits in your absence according to law.

**(By order of the Hon'ble Court)**
**Sd/-**
**K.HARISH KUMAR, Advocate.**
**# Flat No.403, 4th Floor, H.No.17–1–383/89, Ravi Kiran Apartments Vinay Nagar Colony, Saidabad, Hyderabad – 500 059.**
**Cell : 9346494936.**

**IN THE COURT OF THE HON'BLE IXth JUNIOR CIVIL JUDGE:CITYCIVIL COURT AT HYDERABAD.**
**O.S.No. 2623 of 2026**

**Between :**
Smt Sujatha Gopal ...Plaintiff
**AND**
To Whomsoever it may concern and another ...Defendants
To,
To Whom so ever it may concern (Defendant No.1)

Take notice that the above suit is filed against "To whom so ever it may concern" and another and is arrayed as Defendant No.1. If anyone is interested they are directed to appear in person or through Advocate before the Hon'ble Court on the date of 25-9-2026 at 10.30 A.M. else the matter will be heard and decided in their absence.

// By order of Court //
**Sd/-**
**(Sri YVS) Y.V.Kishore**
**H.No.6-1-343/2, Padmarao Nagar, Secunderabad.**
**Counsel for Plaintiff**

**IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: SECUNDERABAD**
**O.S. No. 577 of 2026**

**Between :**
Deep Charan Agarwal ...Plaintiff
**AND**
1. All Concerned
2. Tahsildar Secunderabad Mandal, Hyderabad, T.S. ...Defendants

To,
All Concerned,

Sir, Please take notice that the above named plaintiff has filed the above suit for Declaration to declare him as legal Heir of deceased **Late Sri Hari Charan Agarwal and his wife Late Smt. Saroj Latha**. The person/s who are interested in the above matter hereby summoned to appear before the Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all the material questions on 18-09-2026 at 10:30 am to answer, support or object the claim of the Plaintiffs. Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence.

**(BY ORDER OF THE COURT)**
**Sd/-**
**M/s PRAMOD KUMAR KEDIA & ASSOCIATES, ADVOCATES**
**# 15-1-503/B/14, 1st Floor, Ashok Market, Siddiamber Bazar, Hyderabad – 12, T.S.**




"సీఎం విజయ్ ది బాధ్యతారాహిత్యం
భారత్‌లో ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి భారీ పోరాటాలు జరిగాయి. వాటితో పాటు అణచివేత, అరాచకాలు కూడా చోటుచేసుకున్నాయి. ఆ సమయంలో పోలీసుల దాడిలో ఎంకే స్టాలిన్ దవడ విరిగింది. అటువంటి నేత శారీరక రూపాన్ని ఎగతాళి చేయడం సరికాదు. స్వయంగా ముఖ్యమంత్రి అలా ప్రవర్తించడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం."

- షణ్ముగం, తమిళనాడు సీపీఎం నేత

## వే'మన' పద్యం

వేము పాలువోసి ప్రేమతో బెంచిన
చేదువిరిగి తీపజెందబోదు
ఓగు నోగెగాక యుచితజ్ఞు డెటులౌను
విశ్వదాభిరామ! వినురవేమ!



# సంపాదకీయం

## అసలు విషయాలు పక్కకు...

ఇటీవలి కాలంలో దేశంలోనూ మరీ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో మార్పులూ చేర్పులూ ఆసక్తినే గాక ఆలోచననూ కలిగిస్తున్నాయి. పాలకపార్టీలలో కొందరు కీలక నాయకులూ, మంత్రులూ అటూ ఇటూ మారుతు న్నారు. ఫిరాయింపులపై కోర్టుల్లో కేసులే నడుస్తున్నాయి. తాము అధికారంలో వున్నప్పుడు ఇబ్బడిముబ్బడిగా ఇతరులను చేర్చు కున్నవారే ఇతరులకు నైతిక సూత్రాలు చెబుతున్నారు. బయటనుంచి వచ్చినవారికి పెద్దపీట వేస్తూ ఎప్పటినుంచో వున్న తమను విస్మరిస్తున్నారని నాయకులు ఫిర్యాదులతో వాపోతున్నారు. అత్యంత విధేయులుగా కుడిభుజాలుగా చలామణి అయిన వారే మాజీ బాస్‌లకు షాక్‌లిస్తున్నారు. వారూ అదేస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పూర్వాశ్రమంలో అధికార యంత్రాంగంలో, పోలీసువ్యవస్థలో వుండి రకరకాల ముద్రలేయించుకున్న వారు తర్వాత అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజల్లోకి వస్తున్నారు. ఇక మీడియా కథనాలూ, వ్యాఖ్యానాలూ కూడా వార్త స్వభావం కోల్పోయి అటో ఇటో ప్రచారం ప్రధానమై పోతున్నది. మొత్తంగా పత్రికల ప్రాచుర్యం తగ్గుతున్నదంటుంటే మీడియా కూడా నిర్ణీత నిర్దేశిత అజెండాలతో నడుస్తున్నదని 'బొద్దింకల' తిరుగు బాటుతో సహా అన్ని సందర్భాల్లో రుజువవుతున్నది. స్థూల జాతీయో త్పత్తినీ, రేటింగును అంచనా వేసే సమయంలో మరింత వాస్తవికంగా వ్యవహరించాలని గౌతమ్ అదానీ బహిరంగంగా పిలుపునివ్వడం ఇందుకో తాజా వుదాహరణ మాత్రమే. ఇప్పుడు పార్టీలలో మార్పులు చేర్పులు, చేరికలూ నిష్క్రమణల వెనక కూడా నిర్దిష్ట ప్రభావాలున్నాయని సాధారణ ప్రజానీకం కూడా భావిస్తున్న పరిస్థితి. సరళీకరణ యుగంలో ప్రజాస్వామ్య వ్యవస్థ సారాన్ని దెబ్బతీసి కార్పొరేట్ వాణిజ్య వర్గాల ప్రాబల్యమే రాజ్యమేలుతున్న తీరుకు ఇవన్నీ నిదర్శ నాలుగా భావించవలసి వుంటుంది.

ఈ మొత్తం పరిణామాలలో కొట్టచ్చినట్టు కనిపించే అంశమేమంటే నిష్క్రమణలూ చేరికలూ విడిపోవడాలూ కొత్త స్థాపనలూ కలయికలూ అన్నిట్లోనూ సామాజిక ప్రజా ఎజెండాలకన్నా వ్యక్తిగత వ్యవహారాలే ముందుకు రావడం. బీఆర్ఎస్ అధినేతపై కుటుంబంపై తిరుగు బాటు చేసిన కవిత, వైసీపీ నుంచి వైదొలగిన విజయసాయి రెడ్డి, రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి తొలగించబడిన కొండా సురేఖ, కొంతమంది మాజీ అధికారుల నిర్ణయాలు ఏవి తీసుకున్నా వ్యక్తిగత విషయాలే ప్రధానంగా చెబుతున్నారు. సమాజం, రాజకీయాలు తర్వాత వస్తున్నాయి. రాజకీయ తేడాలు గాక వ్యక్తిగత కోణాలలో వస్తున్నారు గనకే తామెక్కడ ఏ విషయంలో విభేదించామో చెప్పలేకపోతున్నారు. పైగా తాము విశ్వసనీయంగా వున్నా అవతలివారే తమను అవమానించారని లేక తమను కాదని మరెవరినో ఎంచుకున్నారని ఆరోపిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే జానపద చిత్రాల్లోలాగా రాజు మంచివారే సేనాపతి మంత్రులదే తప్పు అని చెబుతున్నారు. దానికి తగినట్టే ఆయా పార్టీల నాయకులు కూడా విధానపరంగా ఖండించకండా వ్యక్తిగత దాడులు లేదా విశ్వాస ఘాతుకత అంటూ తిట్టిపోస్తున్నారు. వ్యక్తిగతంగా వారి వారి పదవులూ కోపతాపాలకు తోడు కుటుంబాల కథలూ వ్యథలూ మరీ ముఖ్యంగా మహిళలను కించపర్చే దుష్ప్రచారాలు వివాదాలుగా వీడియో ఆడియో లీకులతో ఆరోపణలూ అభాండాలే నిండి పోతున్నాయి. ముందే చెప్పిన మీడియా కూడా వారి వారి అనుబంధాలనూ ప్రయోజనాలను బట్టి అటోఇటో చిత్రిస్తూ తికమక పరుస్తున్నది. అవినీతి ఆరోపణలు, అక్రమ వ్యవహారాలు కూడా ఈ అనుబంధాలను బట్టి చూపించడం తప్ప విలువలు వాస్తవాలను బట్టి జరగడం లేదు.

ఉపాధి, ఉద్యోగాల కల్పన, వ్యవసాయం, ధరల పెరుగుదల, శాంతి భద్రతలు, సామాజిక వివక్ష, దేశ సార్వభౌమత్వం, ప్రపంచశాంతి వంటి ముచ్చట్లే మాయమైపోతున్నాయి, ఏమంటే వీరెవరూ పొరబాటున కూడా వాటి జోలికిపోరు. పైన చెప్పిన చాలా వివాదాలపై మీడియా హడావుడిలో పొరబాటునైనా జాతీయ అంతర్జాతీయ పరిణామాలు ప్రస్తావించడమే జరగదు. పైగా ఇప్పుడు మోడీ యుగంలో తిష్టవేసుకున్న మతతత్వ హిందూత్వ రాజకీయ భావజాలాన్నే రకరకాల మెలికలతో వినిపించి వీరతాడు వేసుకోవడానికి పాకులాడుతుంటారు. ఏమంటే తమపై వత్తిడి అంత తీవ్రంగా వుందంటారు. అవతలివారిని పోటీగా చూపించి సమర్థించుకుంటారు. అసలు మోడీకి ఎవరు ఎక్కువ దగ్గరనేదానిపైనా ఈ పార్టీల నేతల మధ్య గొప్పల పోటీ నడుస్తుంటుంది. కనకనే లౌకికతత్వం, సామాజిక న్యాయం ప్రజాస్వామ్యం వంటి పదాలు చాలామంది గొంతులో అసలు పలకవు. స్థానిక అధికార పోటీ ప్రయోజనాలే దృష్టిలో వుంచుకుని మోడీ సర్కారు పట్ల ప్రశంసలు లేదా మెతకదనం ప్రదర్శిస్తుంటారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోడీని 'బడే భాయ్' అనడంపై చాలా చర్చ నడిచింది. ఇప్పుడాయన అసదుద్దీన్, అక్బరుద్దీన్ ఒవైసీలు కూడా మోడీ, అమిత్ షాలలాగే దేశభక్తులని పాతబస్తీనుంచి ప్రకటించగానే కేంద్రమంత్రులు దాడి ఎత్తుకున్నారు. మతతత్వ రాజకీయాలు ఏవైనా పొరబాటే. అయితే మతాన్ని దేశభక్తినీ కలగాపులగం చేయడం కూడా తప్పువుతుంది. కృత్రిమ వివాదాలకే ఇవన్నీ పనికి వస్తాయి.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ఉద్యోగుల సమస్యలు పట్టించుకోరా?



**2023** డిసెంబర్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎ. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇటీవల 1000 రోజుల పాలన పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దీన్ని కూడా గొప్ప విజయంగా ప్రకటించుకున్నారు. సంతోషించాల్సిన విషయమే. కానీ, ఒకటో తేదీన చెల్లిస్తున్న జీతం మూడేండ్ల క్రితమే చెల్లించాల్సినదని, అంటే 38 నెలల క్రితం రావాల్సినదని కూడా చెప్పి ఉంటే మరింత సంతోషించేవాళ్లం. ఎందుకంటే, ఇది వాస్తవం. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎన్నో ఏళ్లుగా సాగించిన పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదేండ్లకోసారి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేండ్లకోసారి వేతన సవరణ చేయాలనే విధానం ఉంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని భర్తీ చేసేందుకు ప్రతి ఆరు నెలలకోసారి డీఏ చెల్లించాలి. ఆ ప్రకారం తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు 2023 జూలై 1 నుంచి వేతన సవరణ చేసి, అప్పటి డీఏను మూలవేతనంలో కలిపి కొత్త వేతనాలు చెల్లించాలి. కానీ 38 నెలలు గడిచినా వేతన సవరణ జరగలేదు. 2024 జనవరి నుంచి 2026 జూలై వరకు చెల్లించాల్సిన ఆరు విడతల డీఏ, మొత్తం 15.47 శాతం, కూడా పెండింగ్‌లోనే ఉంది.

2023 జూలై నాటికి ఉన్న 33.67 శాతం డీఏను మూలవేతనంలో కలిపితే అంతమేరకు మూలవేతనం పెరుగుతుంది. దానిపై డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు లభిస్తాయి. అంటే ఈ మొత్తానికే ఉద్యోగి 38 నెలలుగా నష్టపోతున్నాడు. వేతన సవరణలో ఫిట్‌మెంట్ కూడా ఇస్తారు. ద్రవ్యోల్బణం, వాస్తవ ధరల పెరుగుదల మధ్య వ్యత్యాసాన్ని కొంత భర్తీ చేయడమే దీని ఉద్దేశం. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం 2014 జూన్ నుంచి 43 శాతం, 2020 ఏప్రిల్ నుంచి 30 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చింది. ఇప్పుడు తమది ఉద్యోగ అనుకూల ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ స్థాయిలోనైనా ఫిట్‌మెంట్ ఇవ్వాలి. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీ అమలు చేస్తామన్న హామీని కూడా గుర్తు చేసుకోవాలి. ఇది కేవలం ఉద్యోగుల జీతాలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. రాష్ట్రంలో లక్షలాది కుటుంబాల జీవన ప్రమాణంతో ముడిపడిన విషయం. జీతాలు, డీఏలు సకాలంలో అందకపోతే ఉద్యోగుల కొనుగోలు శక్తి తగ్గుతుంది. దాని ప్రభావం మార్కెట్‌పై, చిన్న వ్యాపారాలపై కూడా పడుతుంది. కాబట్టి ఉద్యోగుల సమస్యలను ఆర్థిక భారం కోణంలో మాత్రమే కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో భాగంగా చూడాల్సిన అవసరం ఉంది.

కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చే సమయానికి గత ప్రభుత్వం మూడు డీఏలను బకాయి పెట్టింది. అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే వాటిని చెల్లిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారు. భవిష్యత్తులో డీఏలు పెండింగ్‌లో లేకుండా చూస్తామని కూడా చెప్పారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు దాటింది. గత ప్రభుత్వం బకాయి పెట్టిన మూడు డీఏలను చెల్లించడంతోనే సరిపెట్టి, తమ కాలంలో చెల్లించాల్సిన ఆరు డీఏలను పెండింగ్‌లో ఉంచడంపై ప్రభుత్వం ఆలోచించాలి. ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులని ప్రభుత్వం చెబుతోంది. అన్ని అలవెన్సులు, బకాయిలు చెల్లిస్తున్నామని అంటోంది. ఉద్యోగ సంఘాలతో చర్చల్లో అన్నీ చేస్తామని హామీ ఇస్తోంది. కానీ 15 రోజుల్లో చెల్లిస్తామన్న మూడు డీఏలు ఆరయ్యాయి. ఆరు నెలల్లో అమలు చేస్తామన్న వేతన సవరణకు 33 నెలలు గడిచినా నివేదికను కూడా తెప్పించుకోలేదు. 2026 జూన్ 2 నాటికి నివేదిక తెప్పించి అమలు చేస్తామన్న హామీకి కూడా కాలం చెల్లింది. డీఏలు చెల్లించండి, వేతన సవరణ అమలు చేయండి, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించండి, ఎన్నికల హామీలను అమలు చేయండి అంటూ ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. తమ హక్కుల కోసం అడుగుతున్న సంఘాలు ఉనికి కోసమే ప్రభుత్వాన్ని బెదిరిస్తున్నాయని చెప్పడం ఉద్యోగులను ప్రజల దృష్టిలో చులకన చేయడమే. గత ప్రభుత్వ వైఖరికి, ప్రస్తుత ప్రభుత్వ వైఖరికి తేడా ఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలి.

ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం కూడా రెగ్యులర్ ఉద్యోగుల జీతాల చెల్లింపులో ఇంతటి జాప్యం చేయలేదని చెప్పవచ్చు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా కాలం నుంచి జీతాల చెల్లింపులో జాప్యం జరిగింది. అయితే రాష్ట్ర కేంద్రం, హైదరాబాద్ జిల్లాలో పనిచేసే ఉద్యోగులకు ఒకటో తేదీన, మిగిలిన వారికి పదో తేదీలోపు జీతాలు చెల్లించేవారు. జీతాలు, ఇతర బిల్లులు సక్రమంగా చెల్లించకపోవడం వల్లే ఉద్యోగుల్లో అసంతృప్తి పెరిగింది. ఇప్పుడు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో కొందరికి ఇటీవలే ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నారని చెబుతున్నారు. గురుకులాలు, మోడల్ స్కూళ్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కూడా ఒకటో తేదీన జీతాలు అందడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పెండింగ్ బిల్లుల భారం కూడా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి కంటే పెరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. అంటే మీ కాలంలో చెల్లించాల్సిన బిల్లులు కూడా పూర్తిగా చెల్లించనట్లే కదా? కేసీఆర్ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ప్రజలు పాలనలో మార్పును కోరుకున్నారు. ఇప్పుడు అదే బాటలో ప్రభుత్వం నడిస్తే మళ్లీ ప్రజల విశ్వాసం ఎలా పొందగలదు?

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నుంచి ఆశించిన మార్పు కనిపించడం లేదు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో, ఉద్యోగ సంఘాలతో చేసిన చర్చలు, ఇచ్చిన హామీలను ప్రభుత్వం మరోసారి సమీక్షించాలి. అరవై నెలల ప్రభుత్వ పదవీకాలంలో ఇప్పటికే 33 నెలలు గడిచిపోయాయి. ఐదేండ్ల పీఆర్సీ కాలంలో 38 నెలలు పూర్త య్యాయి. డీఏను సకాలంలో చెల్లించకపోవడం ఉద్యోగుల కొనుగోలు శక్తిని, జీవన ప్రమాణాన్ని దెబ్బతీస్తుంది. జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ వంటి మొత్తాలు ఉద్యోగులు తమ సొంతంగా దాచుకున్నవే. కాబట్టి వాటిని ప్రభుత్వం తన దయగా చూపకూడదు. ప్రభుత్వం నిజంగా ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా భావిస్తే వారి సమస్యలపై ఇకనైనా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. ఏ డీఏ ఎప్పుడు చెల్లిస్తారు, వేతన సవరణ ఎప్పుడు అమలు చేస్తారు, పీఆర్సీపై నిర్ణయం ఎప్పుడు తీసుకుంటారనే అంశాలపై కాలపట్టిక ఇవ్వాలి. హామీలపై స్పష్టత లేకపోవడమే ఉద్యోగుల్లో అసంతృప్తికి ప్రధాన కారణంగా మారుతోంది.

ప్రభుత్వం ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా భావిస్తే వారి సమస్యలను అదే బాధ్యతతో పరిష్కరించాలి. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను చెల్లించి, వేతన సవరణకు స్పష్టమైన కాలపట్టిక ప్రకటించాలి. పీఆర్సీని అమలు చేసి, ఎన్నికల హామీలను నెరవేర్చాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీతో ముఖ్యమంత్రి స్వయంగా చర్చలు జరిపి ఉద్యోగుల్లోని అను మానాలను తొలగించాలి. ఒకటో తేదీన జీతం ఇవ్వడం విజయమే కావచ్చు. కానీ ఉద్యోగులకు రావాల్సిన డీఏలు, వేతన సవరణ, అలవెన్సులు, బకాయిలను సకాలంలో అందించడమే నిజమైన ఉద్యోగ అనుకూల పాలనకు నిదర్శనం. మాటల్లో ఉద్యోగులు కుటుంబ సభ్యులు కావడం కాదు, వారి హక్కులను గౌరవించి అమలు చేయడమే ఆ మాటలకు నిజమైన అర్థం.



> 2023 జూలై నాటికి ఉన్న 33.67 శాతం డీఏను మూలవేతనంలో కలిపితే అంతమేరకు మూలవేతనం పెరుగుతుంది. దానిపై డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు లభిస్తాయి. అంటే ఈ మొత్తానికే ఉద్యోగి 38 నెలలుగా నష్టపోతున్నాడు. వేతన సవరణలో ఫిట్‌మెంట్ కూడా ఇస్తారు. ద్రవ్యోల్బణం, వాస్తవ ధరల పెరుగుదల మధ్య వ్యత్యాసాన్ని కొంత భర్తీ చేయడమే దీని ఉద్దేశం. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం 2014 జూన్ నుంచి 43 శాతం, 2020 ఏప్రిల్ నుంచి 30 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చింది.

# చెమట చుక్కపై చెలరేగిన పోరుకేక



తెలంగాణ నేల కేవలం పండిత పామరుల సాహిత్య సౌరభాలకే కాదు, సమరశీల ప్రజా ఉద్యమాల గర్జనలకు కూడా పురిటిగడ్డగా నిలిచింది. పాల్కురికి సోమన భక్తి ఉద్యమ చైతన్యం, బమ్మెర పోతన ఆత్మాభిమాన నిరసన వెల్లివిరిసిన ఈ గడ్డపై, శ్రమజీవుల స్వేచ్ఛా పతాకమై ఎగిరిన విప్లవ తేజం చిట్యాల ఐలమ్మ. చాకలి ఐలమ్మగా ప్రజాహృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఈ ధీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో పెల్లుబికిన ఆత్మగౌరవ అగ్నికణం. ఆమె చరిత్ర కేవలం ఒక సామాన్య గ్రామీణ మహిళ తన భూమిని కాపాడుకోవడానికి చేసిన వ్యక్తిగత ప్రతిఘటన కాదు; నిరంకుశ నిజాం పాలనలో, రాబందుల్లా విరుచుకుపడ్డ భూస్వామ్య దొరల పెత్తనానికి వ్యతిరేకంగా రగిలిన సామాజిక విప్లవ శంఖారావం. 1895 సెప్టెంబరు 26న నాటి జనగామ ప్రాంతంలోని కిష్టాపురంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలు దంపతులకు జన్మించిన ఐలమ్మ, చిన్నతనంలోనే పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో వివాహమై అత్తవారింటికి చేరింది. కులవృత్తి అయిన రజక పనితో పాటు వ్యవసాయాన్నే జీవనాధారంగా మలచుకున్న ఆమె కుటుంబం, నాటి నిజాం జాగీర్దారీ వ్యవస్థలో భాగమైన వెట్టి చాకిరీ, కులవివక్ష, అధిక పన్నుల దోపిడీకి గురైంది. నిజాం ఇలాకాలో దేశ్‌ముఖ్‌లు, జమీందార్లు, పటేల్‌పట్వారీలు రైతుల రక్తాన్ని జలగల్లా పీల్చుకు తింటున్న కాలమది. ఆ దుర్మార్గాల నడుమ ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీలు ఊరూరా 'సంఘం' పేరుతో విస్తరించి బడుగు బలహీన వర్గాల్లో చైతన్య రగిలిస్తున్నప్పుడు, ఐలమ్మ ఆ ఎర్రజెండా నీడన అడుగులు వేసి ఉద్యమ బాట పట్టింది.

ఆమె జీవితాన్ని ప్రపంచ విప్లవ పోరాటాల సరసన నిలిపిన చారిత్రక ఘట్టం విస్నూరు దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా చెలరేగింది. పాలకుర్తిలోని మల్లంపల్లి కొండలరావుకు చెందిన 40 ఎకరాల భూమిలో ఐలమ్మ నాలుగు ఎకరాల కౌలు భూమిని సాగు చేసుకుంటూ ధాన్యపు రాశులను పండించింది. అణగారిన వర్గానికి చెందిన మహిళ సంఘం వైపు మొగ్గు చూపడం జీర్ణించుకోలేని విస్నూరు దేశ్‌ముఖ్, తన గుండాలను పురిగొల్పి ఆ పంటను కొల్లగొట్టడానికి కుట్ర పన్నాడు. అప్పటికే ఐలమ్మ భర్త, కుమారులను అక్రమ కేసులతో జైలుపాలు చేసినా ఆమె గుండెల్లో భయం లేశమాత్రమైనా రాలేదు. "నా కష్టార్జితమైన పంటను దొరల పాలు చేయను, ప్రాణమైనా అర్పిస్తాను గానీ ఒక్క గింజను కూడా వదులుకోను" అంటూ బందూకు పట్టిన రజాకార్లు,

దొరల లాఠీ గుండాలకు ఎదురొడ్డి కొంగు నడుముకు చుట్టి నిలిచింది. ఆంధ్ర మహాసభ కార్యకర్తలు, భీంరెడ్డి నరసింహారెడ్డి, చకిలం యాదగిరి వంటి యోధుల అండతో, కొడవళ్ళు పట్టిన శ్రామిక మహిళలతో కలిసి స్వయంగా కళ్ళంలోకి దిగి ధాన్యాన్ని కాపాడుకుని బండ్లకెత్తించి తన ఇంటికి చేర్పించింది. కష్టజీవి చెమట చుక్కపై దోపిడీదారులకు హక్కు లేదని నిరూపించిన ఈ వీరోచిత ఘట్టం, 1946 నాటి దొడ్డి కొమరయ్య అమరత్వంతో కలిసి దావానలంలా వ్యాపించి, 1946 నుండి 1951 వరకు కొనసాగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి నిప్పురవ్వగా మారింది.

ఈ ప్రతిఘటన ఫలితంగా వెల్లువెత్తిన ప్రజా సమరంలో దాదాపు 3,000 గ్రామాల్లో గ్రాజ్యుయేట్ భూస్వామ్య వ్యవస్థ కుప్పకూలి గ్రామ స్వరాజ్యం ఏర్పడింది. సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు పంచడం ప్రపంచ విప్లవ చరిత్రలోనే ఒక అద్భుత ఘట్టం. ఈ క్రమంలో ఐలమ్మ ఇల్లు ఉద్యమకారులకు ఆశ్రయంగా, రహస్య స్థావరంగా మారింది. ఆ కారణంగా దేశ్‌ముఖ్ గూండాలు ఆమె ఇంటిని లూటీ చేసి, తగులబెట్టి, ఆమె కుటుంబ సభ్యులను చిత్రహింసలకు గురిచేసినా ఆమె ఉద్యమ పంథా వీడలేదు. స్త్రీ అంటే అబల కాదు, సమాజ విముక్తికి కదం తొక్కే సబల అని నిరూపించిన ప్రాతఃస్మరణీయురాలు ఆమె.

కులం, వర్గం, లింగం అనే ముప్పేట అణచివేతలను తుత్తునియలు చేస్తూ తుపాకీ చేతబట్టిన తొలితరం వీరవనితగా ఆమె చరిత్రలో నిలిచింది. 1985 సెప్టెంబరు 10న ఐలమ్మ భౌతికంగా కన్నుమూసినా, ఆమె రగిలించిన ఆత్మగౌరవ జ్వాలలు నేటికీ ఆరిపోలేదు. తెలంగాణ ప్రభుత్వం ఆమె జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించడమే కాక, హైదరాబాద్ కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి 'వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం'గా నామకరణం చేసి ఆమె వీరత్వాన్ని సమున్నతంగా గౌరవించింది. రాజులు, రాణుల వైభవాలకే పరిమితమైన చారిత్రక రాతలను తిరగరాస్తూ, సామాన్య శ్రమజీవి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలిపిన చాకలి ఐలమ్మ పోరాట పటిమ తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి, స్త్రీ సాధికారతకు శాశ్వత మార్గదర్శిగా నిలిచి తరతరాలకూ స్ఫూర్తిని రగిలిస్తూనే ఉంటుంది.

> 1895 సెప్టెంబరు 26న నాటి జనగామ ప్రాంతంలోని కిష్టాపురంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలు దంపతులకు జన్మించిన ఐలమ్మ, చిన్నతనంలోనే పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో వివాహమై అత్తవారింటికి చేరింది. కులవృత్తి అయిన రజక పనితో పాటు వ్యవసాయాన్నే జీవనాధారంగా మలచుకున్న ఆమె కుటుంబం, నాటి నిజాం జాగీర్దారీ వ్యవస్థలో భాగమైన వెట్టి చాకిరీ, కులవివక్ష, అధిక పన్నుల దోపిడీకి గురైంది. నిజాం ఇలాకాలో దేశ్‌ముఖ్‌లు,



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

## రైతు నేసిన పచ్చని చీర

భూమాత
పచ్చని చీర
కట్టుకుంది...
చిగురాకుల
పచ్చదనంతో
చీరంతా
నిండిపోయి,
పసుపు బంతిపూలు
చీరపై చుక్కలై
మెరిసిపోతుంటే
ఆ పచ్చదనం
చూసిన కొద్దీ
తీరదేమో...
కానీ
ఆ పచ్చని చీర
ఊరికెనే కట్టిందా
భూమాత?
రైతు
తన చెమట
దారాలతో
నేసిన చీర అది...
చేనేతకారుడు
మగ్గంపై దారాన్ని
లాగి,
ఒక్కో పోగును పేర్చి
ఒక్కో అంగుళాన్ని
అల్లినట్టే...
రైతు
నాగలితో నేలను
దున్ని,
విత్తనాలను చల్లి,
నారును పెంచి,
నాట్లతో పచ్చని
పోగులను పేర్చి
పొలమంతా
అల్లుకున్నాడు...
వాన చినుకులు
ఆ చీరకు జరీ
అంచులై,
కాలువ నీళ్లు
ఆ చీరకు రంగులై,
రైతు చెమట
చుక్కలు
ఆ చీరకు
మెరుపులై...
ఎండల్ని తట్టుకుని,
వానల్ని భరిస్తూ,
చీడపీడలతో
పోరాడుతూ
రైతు
రోజురోజుకీ
ఆ చీరను నేస్తూనే
ఉన్నాడు...
చివరికి...
పచ్చని చీర
బంగారు రంగు
పులుముకుంది...

పొలమంతా
పండిన వడ్ల
కంకులతో
భూమాత
పసిడి చీర
కట్టుకుంది...

ఆ పసిడి చీర కొంగు
ఎందరో ఆకలి
కన్నీళ్లకు
ఓదార్పయింది...

మన పళ్లెంలోకి చేరే
ప్రతి మెతుకూ
ఆ పచ్చని చీరలోంచి
విడిపోయిన
ఒక బంగారు
దారమే...

రామిశెట్టి కావ్య
9390721569



# జాతీయం - అంతర్జాతీయం



## ప్రాణాలను తోడేస్తున్న పొగాకు

- దేశంలో 26.7 కోట్ల మంది బానిసలు
- భారత్‌లోనూ వేగంగా విస్తరిస్తోన్న వ్యసనం
- డబ్ల్యూహెచ్‌ఓ ఆందోళన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 09 (ఎ.ఎం.ఎస్) :**




పొగాకు వాడకంతో దేశవ్యాప్తంగా ఏడాదికి 70 లక్షల మంది బలవుతున్నారు. దాదాపు 26.7 కోట్ల మంది వయోజనులు ఈ పొగాకుకు బానిసలుగా మారుతున్నారు. అంతేకాక ప్రతి ఏటా సుమారు 8,21,000 టన్నుల పొగాకు, దాని సంబంధిత ఉత్పత్తులను దేశ ప్రజలు వినియోగిస్తున్నారు. పొగాకు అధికంగా తాగే వారిలో మిజోరం టాప్‌లో ఉంది. అక్కడి పురుషులలో 73 శాతం మంది, మహిళల్లో 62శాతం మంది పొగాకుకు బానిసయ్యారు. ఈ పొగాకు వాడకంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ), జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ ఎఫ్ హెచ్‌ఎస్) చేసిన అధ్యయనంతో ఈ విషయాలు బయటపడ్డాయి. పొగాకు వాడే వారిలో సుమారు 26 శాతం మంది సిగరెట్లు, బీడీలను సేవిస్తున్నారు. 74శాతం మంది ఖైనీ, గుట్కా, జర్దా వంటి పొగాకు ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. 2034 నాటికి భారతదేశ పొగాకు మార్కెట్ 9,88,000 టన్నులకు చేరుకోవచ్చని ఐఎంఏఆర్ సీ గ్రూప్ అంచనా వేసింది. ప్రపంచంలో చైనా తర్వాత పొగాకును అత్యధికంగా వినియోగించే, ఉత్పత్తి చేసే దేశం ఇండియానే (రెండో ప్లేస్). ఆ తర్వాతి స్థానంలో బ్రెజిల్ ఉంది. భారత్‌లో చౌకగా, విరివిగా పొగాకు ఉత్పత్తులు లభిస్తున్నాయి. దీంతో అన్ని ఆదాయ వర్గాల ప్రజలు పొగాకు వ్యసనం బారిన పడుతున్నారు.

గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే (జీఏటీఎస్ ) ఇండియా 201617 ప్రకారం, 15 ఏండ్లకు పైబడిన సుమారు 26.7 కోట్ల మంది భారతీయులు పొగాకు వాడుతున్నారు. పురుషులు 19.8 కోట్ల మంది, మహిళలు 5.3 కోట్ల మంది పొగాకును వినియోగిస్తున్నారు. పొగాకు ఉత్పత్తులలో పురుషులు, మహిళలు ఇద్దరూ ఎక్కువగా ఉపయోగించే వాటిలో పాన్ మసాలా ఒకటి. 14.9శాతం మంది పురుషులు, 2.2శాతం మహిళలు పొగాకు కలిపిన పాన్ మసాలాను వినియోగిస్తున్నారు. 12.4శాతం పురుషులు, 1.3శాతం మంది మహిళలు ఖైనీని ఉపయోగిస్తున్నారు. సిగరెట్‌ను 13.3శాతం, 1.4శాతం మహిళలు కాల్చుతున్నారు. ధూమపానం చేసే పురుషులలో సగటున 46శాతం మంది రోజుకు ఐదు లేదా అంతకంటే ఎక్కువ సిగరెట్లు, బీడీలను తాగుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ ) ప్రకారం, పొగాకు మానవ శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. క్యాన్సర్, గుండె జబ్బులు, పక్షవాతం, ఊపిరితిత్తుల వ్యాధులకు కారణమవుతుంది. అలాగే సంతానోత్పత్తి సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. క్రమంలో పొగాకు తాగేవారి అకాల మరణానికి దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా 120 కోట్లకు పైగా ప్రజలు పొగాకుకు బానిసయ్యారు. ప్రతి ఏటా పొగాకు వల్ల 70 లక్షలకు పైగా ప్రజలు మరణిస్తున్నారు. ఈ మృతుల్లో సెకండ్ హ్యాండ్ స్మోక్‌కు గురయ్యే 16 లక్షల మంది ఉన్నారు. భారత్‌లో ప్రతి ఏటా 13.5 లక్షల మరణాలు పొగాకు వాడకం కారణంగానే సంభవిస్తున్నాయి.

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ ఎఫ్ హెచ్‌ఎస్) డేటా ప్రకారం, దేశంలో ఎక్కువగా పొగాకు వాడుతున్న రాష్ట్రంగా మిజోరం నిలిచింది. అక్కడ 73శాతం మంది పురుషులు, 62 శాతం మంది మహిళలు పొగాకును వినియోగిస్తున్నారు. అండమాన్ నికోబార్ దీవుల్లో 59శాతం మంది పురుషులు పొగాకు తాగుతున్నారు. మణిపూర్ 58శాతం మంది పొగాకును వాడుతున్నారు. సగటు పొగాకు వినియోగదారుడు పొగాకు ఉత్పత్తులపై నెలకు సుమారు రూ.350 400 ఖర్చు చేసున్నట్టు సర్వేలో తేలింది. 2026 ఫిబ్రవరి 1 నుంచి పొగాకు ఉత్పత్తులపై జీఎస్‌టీని 28శాతం నుంచి 40శాతానికి పెంచింది. అధిక పన్నులు విధించడం వెనుక ఉన్న ఉద్దేశం పొగాకు ఉత్పత్తుల ధరలను పెంచి, వాటి వినియోగాన్ని తగ్గించడం. అయినా పొగాకుకు బానిసలైన వారు ఈ ధరలను లెక్క చేయడం లేదు.

పొగాకు సంబంధిత వ్యాధులు, అకాల మరణాల వల్ల దేశం తన స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో సుమారు 1శాతం మేర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం అంచనా వేసింది. పొగాకు ఉత్పత్తులపై వసూలయ్యే ప్రతి 100 రూపాయల ఎక్సైజ్ పన్నుకు, ఆర్థిక వ్యవస్థపై సుమారు 816 రూపాయల భారం పడుతోంది. మరోవైపు, గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ నిర్వహించిన 'గృహ వినియోగ వ్యయ సర్వే'లో కీలక విషయాలు వెల్లడయ్యాయి.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayIndia
www.scr.indianrailways.gov.in

టెండరు నోటీస్ నం.:12-CWMLGDS-ET-2026-27. తేది:03.09.2026

PUB/631

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న CWM/LGDS వారు టెండర్ నం. 12-CWMLGDS-ET-2026-27కు సంబంధించి ఇ-టెండర్లను కోరుతున్నారు. టెండర్ ముగింపు తేదీ 25.09.2026 ఉదయం 11:00 గంటలకు. [illegible]

[illegible] (EMD) [illegible] IREPS పోర్టల్‌లో [illegible] FDR [illegible]

క్ర.సం.1. టెండర్ నం.12-CWMLGDS-ET-2026-27 తేది: 03.09.2026, పని వివరణ: [illegible] POH [illegible] వ్యయం: (రూ. పై): 4,41,04,813.44 [illegible] బయానా: (రూ.) 8,82,100/- [illegible] పూర్తి చేయు కాలం: 24 నెలలు, ముగింపు తేది: 25.09.2026న 11.00 గం.లు

1. వెబ్‌సైట్ వివరాలు
www.ireps.gov.in

2. [illegible] సికింద్రాబాద్-500017.

[illegible] https://www.ireps.gov.in/ [illegible]

[illegible]

ఓపెన్ ఇ-టెండరు నోటీసు నం.: C/E.29/Elec/M/SC/36/PA/OT/2026-27 తేది:03.09.2026

PUB/633

[illegible] 25.09.2026 15.00 [illegible]

క్ర.సం.1 [illegible] No.C/E.29/Elec/M/SC/36/PA/OT/2026-27 [illegible] Sr.DEN/[illegible]/SC [illegible]

[illegible] 2,50,80,968.00 [illegible] 5,01,600.00. CTF (రూ.): 0.00 [illegible]

[illegible] "www.ireps.gov.in" [illegible] IREPS [illegible]

[illegible]

టెండరు ప్రకటన నం : LGD/L/10/2026-27/OT తేది: 07.09.2026

PUB/635

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న Dy.CEE/LGDS వారు టెండరు నం.LGD/L/10/2026-27/OT-E టెండరుకు గాను ఇ-టెండర్లు కోరుతున్నారు. ముగింపు తేది: 05.10.2026న 15.00 గం.లు. [illegible]

[illegible] IREPS [illegible] B.G. [illegible] B.G. [illegible]

క్ర.సం.1 టెండరు నం.LGD/L/10/2026-27/OT పని వివరణ: M&E స్టోర్స్ [illegible] RSP [illegible] MEMU [illegible] PEB [illegible] VII [illegible] రూ. 3,15,82,682.80 [illegible] రూ. 6,31,700/-, పూర్తి చేయు కాలం [illegible] 12 నెలలు, ముగింపు తేది: 05.10.2026న 15.00 గం.లు.

1. వెబ్‌సైట్ వివరాలు
www.ireps.gov.in

[illegible] https://www.ireps.gov.in/ [illegible]

[illegible] సికింద్రాబాద్

A-733

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.


## ట్రంప్ నిర్ణయాలు.. అధికార పార్టీకి శాపం...

- అనూహ్య ఫలితం తప్పదా ?
- ఆ నాలుగు రాష్ట్రాలే కీలకం
- మధ్యంతరంలో మెజారిటీ అసాధ్యమంటున్న పరిశీలకులు

**వాషింగ్టన్, సెప్టెంబరు 09 :**



అమెరికాలో మధ్యంతర ఎన్నికలకు మరో రెండు నెలలు మాత్రమే సమయం ఉండడంతో ప్రచార హోరు ఉధృతమవుతోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహార శైలి, ఆయన అనుసరిస్తున్న విధానాలపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న తరుణంలో రిపబ్లికన్ల విజయావకాశాలు ప్రమాదంలో పడుతున్నాయి. కాంగ్రెస్‌లో ఇప్పటికే స్వల్ప ఆధిక్యతతో నెట్టుకొస్తున్న రిపబ్లికన్లకు ఈ ఎన్నికలు నిజంగా అగ్నిపరీక్షే. మధ్యంతర ఎన్నికలు అంటే దేశాధ్యక్షుడి పనితీరుపై ప్రజలు ఇచ్చే తీర్పు అని నిపుణుల అభిప్రాయం. ఒకవేళ ప్రతినిధులసభలో డెమొక్రాట్లకు మెజారిటీ లభిస్తే ట్రంప్ పాలనపై దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది. ట్రంప్ అవినీతిపై విచారణ జరుపుతామని ఆ పార్టీ నేతలు ఇప్పటికే ప్రకటించారు. డెమొక్రాట్లకు మెజారిటీ వస్తే ట్రంప్ ఒంటెత్తు పోకడలకు బ్రేక్ పడుతుంది. అనేక చట్టాల విషయంలో శ్వేతసౌధం రాజీపడాల్సి వస్తుంది.

సెనెట్‌పై ఆధిపత్యం కోసం డెమొక్రాట్లు, రిపబ్లికన్ల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఫలితం అనూహ్యంగా ఉండవచ్చునని చెబుతున్నారు. ఒకవేళ సెనెట్‌లో డెమొక్రాట్లకు మెజారిటీ వస్తే సుప్రీం కోర్టులో ఖాళీ అయ్యే న్యాయమూర్తుల నియామకంతో పాటు ట్రంప్ నామినీలను చాలా వరకూ అడ్డుకునే అవకాశం ఉంది. రాయిటర్స్/ఇప్సోస్ తాజా సర్వే ప్రకారం ఇరాన్ యుద్ధం, ఆర్థిక వ్యవస్థ పనితీరుపై చాలా మంది తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో ట్రంప్ రేటింగ్ అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయింది. 2018లో డెమొక్రాట్లు ప్రతినిధులసభలో 40 సీట్లు గెలుచుకున్నారు. అప్పటితో పోలిస్తే ప్రస్తుతం ట్రంప్‌పై వ్యతిరేకత దాదాపు రెట్టింపైంది. రిపబ్లికన్లతో పోలిస్తే డెమొక్రాట్లు ఓటింగ్‌పై బాగా ఆసక్తి కనబరుస్తున్నారు. ఇటీవలి ప్రైమరీ ఎన్నికలలో ఈ విషయం స్పష్టమైంది. రిపబ్లికన్ అభ్యర్థులతో పోలిస్తే డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థులే ఐదు శాతం పాయింట్ల ఆధిక్యతలో ఉన్నారని చెబుతున్నారు.

1938 నుంచి అమెరికాలో జరిగిన మధ్యంతర ఎన్నికలలో రెండు సందర్భాలలో తప్ప మిగిలిన అన్ని ఎన్నికలలోనూ అధ్యక్షుడి పార్టీ ప్రతినిధులసభలో తన బలాన్ని కోల్పోయింది. ప్రతినిధులసభలో ప్రస్తుతం రిపబ్లికన్లకు 218, డెమొక్రాట్లకు 214 మంది సభ్యులు ఉన్నారు. నవంబర్ 3వ తేదీన ప్రతినిధులసభలోని మొత్తం 435 స్థానాలకు, సెనెట్‌లోని వంద స్థానాలలో సుమారు మూడింట ఒక వంతు సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. తీవ్రమైన పోటీ ఉన్న జార్జియా, మైనే, మిచిగాన్, నార్త్ కరోలినాలో డెమొక్రాట్లు మెజారిటీ సెనెట్ స్థానాలను గెలుచుకున్నప్పటికీ 2024 ఎన్నికలలో ట్రంప్‌కు మంచి మెజారిటీ ఇచ్చిన అలాస్కా, లోవా, ఒహియో, టెక్సాస్ రాష్ట్రాలలో వారు కనీసం రెండింటిని గెలుచుకోవాల్సి ఉంటుంది. డెమొక్రాట్లను సోషలిస్టులుగా, కమ్యూనిస్టులుగా రిపబ్లికన్లు చిత్రీకరిస్తున్న విషయం

## బ్రిక్స్ సమావేశాలకు సన్నాహాలు

- భారత్ మండపంలో నిర్వహణ
- ఈనెల 11 నుంచి 13 వరకు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 09 (ఎ.ఎం.ఎస్) :**

BRICS 2026

దేశరాజధాని ఢిల్లీలో బ్రిక్స్ సమావేశాలకు సన్నాహాలు ఊపందుకున్నాయి. భారత్ మండపం వేదికగా సెప్టెంబర్ 11 నుండి 13 వరకు మూడు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సుజరగనుంది. కూటమి లోని సభ్యదేశాలతో పాటు ఇతర ప్రముఖులు సదస్సుకు హాజరుకానున్నారు. ఈనేపథ్యంలో విస్తృతమైన భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. పటిష్టమైన భద్రతా కోసం బయోమెట్రిక్ పాస్‌లు, సీసీటీవీ కెమెరాలు, సాంకేతిక నిఘాను అందుబాటులోకి తెచ్చారు. అదే సమయంలో బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉంటాయి. డ్రోన్‌లు, వైమానిక దళంతో సదస్సు పరిసర ప్రాంతాల్లో భద్రతా సంస్థలు నిఘా పెట్టనున్నాయి. వీవీఐపీ కాన్వాయ్ కదలికలను పర్యవేక్షించడానికి జీపీఎస్ ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థను వినియోగించనున్నారు. ఆకస్మిక విపత్తులు తలెత్తినప్పుడు త్వరితగతిన స్పందించడానికి అగ్నిమాపక సేవలు, అంబులెన్సులు, వైద్య అత్యవసర బృందాలు సిద్ధంగా ఉంటాయి. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాన్ని గుర్తించడానికి, నిఘా సమాచార మార్పిడి , సరిహద్దు తనిఖీలను పటిష్టం చేస్తూ ఢిల్లీ పొరుగు రాష్ట్రాలతో కూడా భద్రతా ఏర్పాట్లను సమన్వయం చేశారు.

పలు చోట్ల బ్రిక్స్ బ్యానర్లు పోస్టర్లు ఏర్పాటు చేశారు. కన్నాట్ ప్లేస్ ఖాన్ మార్కెట్‌తో సహా ప్రధాన ప్రాంతాలు, మార్కెట్లలో రాత్రి వేళల్లో అదనపు విద్యుత్ దీపాలంకరణలు కూడా ఏర్పాటు చేశారు. భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్ల దృష్ట్యా ఢిల్లీలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించానున్నారు. ప్రయివేటు సంస్థలు కూడా తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం సదుపాయాలు కల్పించాలని ఢిల్లీ ప్రభుత్వం సూచించింది.

## దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోన్న బీజేపీ

- దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోన్న బీజేపీ
- కర్నాటక సీఎం డీకే శివకుమార్ విమర్శలు

**బెంగళూరు, సెప్టెంబరు 09 (ఎ.ఎం.ఎస్) :**



మంత్రి సతీష్ జార్కిహోలిని లక్ష్యంగా చేసుకొని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపిన సోదాలు రాజకీయ ప్రేరేపితమైనవని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారం బీజేపీపై విమర్శలు గుప్పించారు. బీజేపీ ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. పలు ప్రాంతాలపై కేంద్ర ఏజెన్సీలు సమన్వయంతో జరిపిన సోదాలపై సీఎం మీడియాతో మాట్లాడుతూ.. ఈ పరిణామాలకు రాష్ట్ర నాయకత్వం చలించలేదని శివకుమార్ స్పష్టం చేశారు. మంత్రిపై జరిగిన ఈడీ సోదాల గురించి తమకు తెలియనిదేమీ కాదు. గతంలో కూడా ఈడీ సోదాలు జరిగాయి. ఆయన ఒక సీనియర్ మంత్రి, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలలో పాలు పంచుకుంటున్నారు. ఆయన కొన్ని సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేపట్టారు." దాచడానికి ఏమీ wలేదు. వారు (బీజేపీ) ఎలాంటి విచారణనైనా జరపనివ్వండి, ఆయన దానికి స్పందిస్తారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ రాజకీయంగా దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని డీకే దుయ్యబట్టారు.



## ఢిల్లీ మాజీ సీఎస్ మెహతా ఆత్మహత్య

- ఆరోగ్య సమస్యల కారణంగానే..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 09 (ఎ.ఎం.ఎస్):**

ఢిల్లీ మాజీ చీఫ్ సెక్రెటరీ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాకేశ్ మెహతా (74) నోయిడాలోని తన ఫ్లాట్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. ఆరోగ్య సమస్యలు, మానసిక ఆందోళనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారని పోలీసులు తెలిపారు. గత ఐదేళ్లుగా ఆయన ఈ నోయిడా ఫ్లాట్‌లో ఒంటరిగా నివసిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆయన భార్య (రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి) డెహ్రాడూన్‌లో నివసిస్తుండగా, కుమార్తె లండన్‌లో నివసిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో అపార్ట్‌మెంట్ సెక్యూరిటీ వెళ్లి చూడగా ఆయన ఉరివేసుకుని కనిపించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. రాకేశ్ మెహతా 1975 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి. మాజీ ముఖ్యమంత్రి దివంగత షీలా దీక్షిత్ హయాంలో ఆయన 2007 నుండి మూడేళ్లకు పైగా ఢిల్లీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఎంసీడీ కమిషనర్‌గా పనిచేయడంతో పాటు, 2010లో ఢిల్లీ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణలోను, ఢిల్లీ రవాణా, విద్యుత్ విప్లవాత్మక మార్పుల్లో ఆయన కీలక భూమిక పోషించారు.



## మనుస్మృతికి వ్యతిరేకంగా రాజ్యాంగ గౌరవ యాత్ర

- మహారాష్ట్రలో యూత్ కాంగ్రెస్ నిర్వహణ

**నాగ్‌పూర్, సెప్టెంబరు 09 (ఎ.ఎం.ఎస్) :**

మనుస్మృతికి వ్యతిరేకంగా మహారాష్ట్ర యూత్ కాంగ్రెస్ బుధవారం నాగ్‌పూర్‌లో 'సంవిధాన సమ్మాన్ యాత్ర' (రాజ్యాంగ గౌరవ యాత్ర)ను నిర్వహించింది. రాహుల్ గాంధీపై కేసు నమోదును, ఖర్గే నిర్వహించిన సభ స్థలంలో శుద్ధికరణ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా యువ కాంగ్రెస్ కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ స్మృతి మందిరం వెలుపల నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రదర్శన సందర్భంగా కార్యకర్తలు రాజ్యాంగానికి మద్దతుగా నినాదాలు చేశారు. రాజ్యాంగ విలువల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. మార్చ్‌లో భాగంగా ఆర్ఎస్ఎస్ ప్రాంగణం వెలుపల గుమిగూడిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. భారీగా తరలివచ్చిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మనుస్మృతికి వ్యతిరేకంగా, అలాగే హల్వానీ 'శుద్ధీకరణ' వివాదంలో పార్టీ నాయకుడు రాహుల్ గాంధీపై నమోదైన ఎఫ్ఐఆర్‌కు వ్యతిరేకంగా తమ నిరసనను నమోదు చేసేందుకే ప్రత్యేకంగా 'సంవిధాన్ సమ్మాన్ యాత్ర'ను నిర్వహించినట్లు మహారాష్ట్ర ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ తెలిపింది.

## కర్నాటక మంత్రి సతీశ్ ఇంట్లో ఈడీ సోదాలు



- కుమార్తె ప్రియాంక ఇంట్లో కూడా

**బెంగళూరు, సెప్టెంబరు 09 (ఎ.ఎం.ఎస్) :**

కర్నాటక పీడబ్ల్యూడీ శాఖ మంత్రి సతీశ్ జార్కిహోలీ, ఆయన కుమార్తె, చిక్కోడి ఎంపీ ప్రియాంకా జార్కిహోలీ నివాసాల్లో ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. ప్రాపర్టీలకు సంబంధించిన కేసులో భాగంగా బెంగళూరు, బెల్గావి, గోకర్ణ తదితర ప్రాంతాల్లో మొత్తం 18 చోట్ల తనిఖీలు కొనసాగుతున్నట్లు సమాచారం. బెంగళూరులోని డాలర్స్ కాలనీలో ఉన్న మంత్రి నివాసంతో పాటు ప్రియాంకా జార్కిహోలీ ఇంట్లోనూ సోదాలు జరుగుతున్నాయి. జార్కిహోలీ కుటుంబ వ్యాపారాలు, కుటుంబ సభ్యులు, సన్నిహితుల ఇళ్లలోనూ తనిఖీలు చేపట్టినట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. ఈ కేసు పూర్తి వివరాలు ఇంకా వెల్లడికావాల్సి ఉంది.

## ఆ తర్వాత ఏం చేద్దాం..

- అమెరికా అధికారుల రహస్య సమాలోచనలు
- బలహీనపడిన మౌలిక సదుపాయాలు
- భూగర్భంలోకి స్థావరాల తరలింపు ?

**వాషింగ్టన్, సెప్టెంబరు 09 :**



ఇరాన్ యుద్ధానికి ముగింపు పలకడంలో ట్రంప్ ప్రభుత్వం విజయం సాధిస్తే ఆ తర్వాత మధ్యప్రాచ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై అమెరికా సైనిక, గూఢచార విభాగాల అధికారులు రహస్య సమాలోచనలు జరుపుతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మోహరించిన సైనిక దళాలను, ఇతర సౌకర్యాలను తగ్గించడంపై వారు చర్చిస్తున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు గత అధ్యక్షులు ఎంచుకున్న మార్గాన్నే ట్రంప్ కూడా అనుసరించే అవకాశం ఉంది. అంటే యుద్ధం ముగిసిన తర్వాత మధ్యప్రాచ్యాన్ని అమెరికా జాతీయ భద్రతా యంత్రాంగం పర్యవేక్షిస్తుందన్నమాట.

2011 సెప్టెంబర్ 11న జరిగిన దాడుల తర్వాత అమెరికా ఆరు దేశాలలో...ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, ఇరాన్, యెమన్, లిబియా... యుద్ధం చేయడానికి, దాడులు జరపడానికి శాశ్వత సైనిక, నిఘా సౌకర్యాలను విస్తరించింది. అయితే ఇరాన్‌తో జరిగిన పోరు మధ్యప్రాచ్యంలోని అమెరికా మౌలిక సదుపాయాలను బలహీనపరచింది. గల్ఫ్ దేశాలలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ అనేక పర్యాయాలు దాడులు చేసింది. ఫలితంగా ఆ స్థావరాలలోని 18 మంది సైనికులు మరణించారు. ఈ చేదు అనుభవాల దృష్ట్యా ట్రంప్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది తెలియడం లేదు. ఆయనకు ఆమోదయోగ్యమైన నిర్ణయం కోసం సంప్రదింపులు జరుపుతున్నామని సైనిక, నిఘా అధికారులు తెలిపారు. యుద్ధానంతరం ఏం చేయాలనే విషయంపై ట్రంప్ ఇంకా ఎలాంటి వ్యూహాన్ని వెల్లడించలేదు.

మధ్యప్రాచ్యంలో ప్రస్తుతం అమెరికాకు చెందిన యాభై వేల మంది సైనికులు, రెండు యుద్ధ విమాన వాహక నౌకలు, డజనుకు పైగా క్షిపణి విధ్వంసక నౌకలు మోహరించి ఉన్నాయి. ఇవి కాకుండా సైనిక ఆస్తులు కూడా భారీగానే ఉన్నాయి. యుద్ధం ముగిసిన తర్వాత కూడా ఆ ప్రాంతంలోనే ఉండిపోయే సైనికుల కోసం రక్షణ వ్యవస్థలను పటిష్టం చేసే విషయంపై సైనిక అధికారులు దృష్టి సారించారు. ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడుల నుంచి రక్షణ పొందడానికి అవసరమైతే కొన్ని స్థావరాలను భూగర్భంలోకి తరలించాలన్న ఆలోచన కూడా ఉంది. 1998 నుంచి ఆ ప్రాంతంలో అమెరికా 27 వేల మంది సైనికులను మోహరించింది. సెప్టెంబర్ 11 దాడుల తర్వాత ఆ సంఖ్య మరింత పెరిగింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 2007 11 మధ్యకాలంలో మధ్యప్రాచ్యంలో అమెరికా సైనికుల సంఖ్య ఏనాడూ లక్షకు తక్కువ లేదు. 2011 తర్వాత కూడా ఆ సంఖ్య 30,000 నుంచి 60,000 వరకూ ఉంది.

## మహిళా ఉద్యోగులను పక్కనబెట్టటమేంటి?

- ఈఫిల్ టవర్ సిబ్బంది నిరసన
- తీవ్ర దిగ్భ్రాంతి

**చాంప్ డీ మార్స్, సెప్టెంబరు 09 :**



హిందూ సంస్థకు చెందిన ప్రతినిధి బృందం సందర్శన సందర్భంగా మహిళా ఉద్యోగులను విధుల నుంచి పక్కన పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈఫిల్ టవర్ సిబ్బంది నిరసనకు దిగారు. దీంతో సోమవారం ఈఫిల్ టవర్‌ను మూసివేశారు. యాజమాన్యం, సిబ్బంది మధ్య చర్చలతో ఈఫిల్ టవర్‌ను మంగళవారం నుండి తిరిగి ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. పర్యటన సందర్భంగా మహిళా ఉద్యోగులను పక్కనపెట్టాలని హిందూసంస్థకు చెందిన ప్రతినిధి బృందం కోరినట్లు ఈఫిల్ టవర్‌ను నిర్వహించే సంస్థ 'ఎస్ఇటిఇ' అంగీకరించింది. అయితే ఇటువంటి షరతులను తాము అంగీకరించకుండా ఉండాల్సిందని ఎస్ఇటిఇ పేర్కొంది. తమ ప్రతినిధి బృందం ఈఫిల్ టవర్‌ను సందర్శించే సమయంలో మహిళా ఉద్యోగులను పక్కన పెట్టాలని బోచాసన్‌వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ (బిఏపిఎస్) కోరినట్లు సిబ్బంది తెలిపారు. దీంతో మహిళా ఉద్యోగులను విధుల నుంచి తప్పించారని పేర్కొన్నారు. వారి స్థానంలో పురుషులను నియమించడం, మహిళలను కనిపించకుండా ఉండాలని ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఈఫిల్ టవర్ సిబ్బంది తెలిపారు. ప్రతినిధి బృందానికి స్వాగతం పలికే సమయంలో మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టర్ సంస్థల్లో పనిచేసే మహిళా సిబ్బంది కనిపించకుండా ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు. కొంతమంది మహిళా ఉద్యోగులను తమ విధులు నిర్వహిస్తున్న ప్రాంతాలను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లాలని కోరినట్లు సిబ్బంది పేర్కొన్నారు. కొన్ని చోట్ల వారి స్థానంలో పురుష ఉద్యోగులను నియమించారని, ప్రతినిధి బృందం ఈఫిల్ టవర్‌లో ఉన్న సమయంలో మహిళా ఉద్యోగులు కొన్ని నిర్దిష్ట ప్రాంతాల గుండా వెళ్లకూడదని కూడా ఆదేశించినట్లు తెలిపారు. ఇటువంటి చర్యల పట్ల తాము తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని సిబ్బంది పేర్కొన్నారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ప్రజాకవి కాళోజీ జీవితం ఆదర్శనీయం



**ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ, సెప్టెంబర్ 09 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కలం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారని, చైతన్య స్ఫూర్తిని కలిగించిన కాళోజీ జీవితం ఆదర్శనీయమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకుని బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అంపశయ్య నవీన్, తదితర ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... తెలంగాణ భాషా దినోత్సవాన్ని కాళోజీ జయంతి సందర్భంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులను తన రచనల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకువెళ్లి, వారిలో చైతన్యం నింపిన కాళోజీ నేటి తరానికి ఆదర్శప్రాయుడని అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్య స్ఫూర్తి, ఆయన రచనలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపాయని అన్నారు. కాళోజీ వరంగల్‌కు చెందిన వారు కావడం గర్వ కారణం అని తెలిపారు. ప్రజాకవి కాళోజీ రచనలు, సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని, ముఖ్యంగా యువత కాళోజీ ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కాళోజీ నారాయణ రావు ఆశయాలను కొనసాగిద్దామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, కాళోజీ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి, కోశాధికారి పందిళ్ల అశోక్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాస రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు, పలువురు కవులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజాకవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో కాళోజీ నారాయణ రావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుడా సిపీవో అజిత్ రెడ్డి, ఈఈ బీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉంది

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**భద్రాచలం, సెప్టెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. భద్రాచలం పర్యటనలో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయానికి చేరుకున్న కేంద్ర మంత్రికి దేవస్థానం అధికారులు, సిబ్బంది సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం బండి సంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామివారి మూల విరాట్టును దర్శించుకున్న అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు అందజేశారు. దేవస్థానం వేద పండితులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వేదాశీర్వచనం అందించారు. అనంతరం దేవస్థానం ఈవో కే. దామోదర్ రావు దేవస్థానం తరపున కేంద్ర మంత్రికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామివారి ఆశీస్సులు దేశ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్టు చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు అన్ని విధాలా మంచి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ప్రార్థించినట్లు బండి సంజయ్ పేర్కొన్నారు. అనంతరం దేవస్థానం అధికారులు, అర్చకులు, సిబ్బంది కేంద్ర మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసి ప్రసాదాలు అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనం అనంతరం బండి సంజయ్ ఆలయ పరిసరాలను పరిశీలించారు. కేంద్ర మంత్రి రాక సందర్భంగా ఆలయ పరిసరాల్లో అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానికులు కేంద్ర మంత్రిని పలకరించి అభివాదం తెలిపారు. భద్రాచలం పర్యటనలో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనం తనకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని మంత్రి బండి సంజయ్ తెలిపారు.

## ప్రజాకవి కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలి



**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి):**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలు, మానవతా దృక్పథం, సామాజిక న్యాయమార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాళోజీ 112వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ ఆత్మను, ప్రజల జీవనాన్ని, సామాజిక స్పృహను తన కవిత్వంలో ప్రతిబింబించిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. బహుభాషా కోవిదుడైన కాళోజీ ప్రజల సమస్యలపై స్పందిస్తూ, ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. 1992లో పద్మవిభూషణ్ పొందిన ఆయన, ఎమ్మెల్యేగా సేవలందిస్తూ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. మరణానంతరం అవయవదానం చేసి సమాజానికి గొప్ప ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోమ్, జీసీడీఓ గౌసియా బేగం, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యాశాఖ, ఐడీఓసీ సిబ్బంది, సర్పంచులు, పాల్గొని కాళోజీకి నివాళులర్పించారు.

## కాళోజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ భాషా దినోత్సవంగా వేడుక



**తెలంగాణ భాష, యాస, సంస్కృతిని కాపాడుకోవాలి: అదనపు కలెక్టర్ హరిసింగ్**

**సూర్యాపేట, సెప్టెంబర్ 9, (వుదయం ప్రతినిధి):**

సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హరిసింగ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవన విధానం, భాష, యాస, సంస్కృతి, సామాజిక చైతన్యాన్ని తన రచనల ద్వారా చాటి చెప్పిన మహనీయుడు కాళోజి అని అన్నారు. సామాన్య ప్రజల సమస్యలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ, ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడారని, ఆయన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. తెలంగాణ భాష మన అస్తిత్వానికి ప్రతీక అని, అది కేవలం మాట్లాడే విధానం మాత్రమే కాదని, అది తెలంగాణ ప్రజల జీవన విధానం, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఆధునిక కాలంలో ఇతర భాషల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో మన మాతృభాష, యాసను కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, యువత కాళోజి సాహిత్యాన్ని చదివి ఆయన ఆలోచనలను అర్థం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్ఓ ప్రేమ్ రాజ్, బీసీ సంక్షేమ అధికారి విశాల్ ధారా, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీడబ్ల్యూఓ నరసింహారావు, డీటీఓ రవి కుమార్, డీఎస్ఓ మోహన్ బాబు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## "నో–గో–టెల్" పాటించి వ్యసనాలకు దూరంగా ఉండాలి




**న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ**

**జడ్పీహెచ్ఎస్‌లో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు**

**వరంగల్, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి) :**

గంజాయి రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కందుకూరి పూజ పిలుపునిచ్చారు. బుధవారం మొగిలిచెర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "మాదకద్రవ్యాల అవగాహన - ఆరోగ్యం, అనారోగ్యం" అనే అంశంపై ప్రత్యేక చైతన్య కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జడ్జి కందుకూరి పూజ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు న్యాయసేవాధికార సంస్థల ద్వారా విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నో-గో-టెల్ సూత్రం, ఎవరైనా మత్తు పదార్థాలు ఇస్తే స్పష్టంగా తిరస్కరించాలి (No), ఆ ప్రాంతం నుండి వెంటనే వెళ్లిపోవాలి (Go), ఈ విషయాన్ని ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రులకు చెప్పాలి. దుష్పరిణామాలు సరదాగా మొదలయ్యే వ్యసనం జీవితాలను నాశనం చేస్తుందని, మానసిక ఒత్తిడి, చెడు స్నేహాలు, సోషల్ మీడియా ప్రలోభాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే పోలీసులకు లేదా న్యాయసేవాధికార సంస్థ ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు తెలియజేయాలని కోరారు. సదస్సు అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం భైరి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ. 85 లక్షల నకిలీ ఉద్యోగాల మోసం, నిందితుడి అరెస్ట్



**హనుమకొండ క్రైం, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి) :**

ఇన్కమ్ టాక్స్ (ఆదాయపు పన్ను) శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగ యువతను నమ్మించి రూ. 85 లక్షల నగదు, 4 తులాల బంగారం వసూలు చేసిన ఘరానా మోసగాడిని కాజీపేట పోలీసులు అరెస్ట్ చేశారు.

నిజామాబాద్ జిల్లాకు చెందిన మెట్టు ప్రవీణ్ కుమార్ (41) అనే వ్యక్తి స్పోర్ట్స్, ఎన్‌సీసీ కోటాల పేరిట బ్యాక్‌డోర్ రిక్రూట్‌మెంట్ ద్వారా 'టాక్స్ అసిస్టెంట్', 'ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్' ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఈ మోసానికి పాల్పడ్డాడు. అభ్యర్థులను నమ్మించేందుకు నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు, మెమోరాండమ్‌లు సృష్టించి చూపించడమే కాకుండా, నకిలీ మెడికల్ టెస్టులు, పోలీస్ వెరిఫికేషన్‌లను కూడా నాటకీయంగా నిర్వహించాడు. ఓరియెంటేషన్ కోర్సులను ప్రభుత్వ ఉద్యోగ శిక్షణగా నమ్మించి అభ్యర్థుల నుంచి అసలు సర్టిఫికెట్లు వసూలు చేశాడు. కాజీపేట ఏసీపీ పి. ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఇన్‌స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో పోలీసు బృందం నిందితుడిని అదుపులోకి తీసుకుంది. నిందితుడి వద్ద నుంచి రూ. 2 లక్షల నగదు, డెల్ ల్యాప్‌టాప్, మారుతి బ్రెజ్జా కారు, ఐఫోన్, ఇతర మొబైల్స్, నకిలీ పత్రాల తయారీ సామాగ్రి సహా మొత్తం రూ. 18.22 లక్షల విలువైన ఆస్తులను, బాధితుల అసలు సర్టిఫికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ కేవలం అధికారిక నోటిఫికేషన్ల ద్వారానే జరుగుతుందని, ఎలాంటి 'బ్యాక్‌డోర్' ఉద్యోగాలు ఉండవని పోలీసులు తెలిపారు. ఉద్యోగాల పేరిట డబ్బులు, సర్టిఫికెట్లు అడిగే దళారులను నమ్మి మోసపోవద్దని ప్రజలను హెచ్చరించారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ లోకి భారీ చేరికలు



రాష్ట్ర అధ్యక్షులు ఒడ్నాల రాజశేఖర్

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి (సెప్టెంబర్ 09)**

నల్గొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ సిద్ధాంతం మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘ పనితీరు పట్ల ఆకర్షితులైన నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ డివిజన్ లోని PRTU నాయకులు,ఉపాధ్యాయులు భారీ స్థాయిలో TPUS సంఘ సభ్యత్వంను తపస్ రాష్ట్ర అధ్యక్షులు ఒడ్నాల రాజశేఖర్ నుండి స్వీకరించనైనది.మిర్యాలగూడ డివిజన్ ఇంచార్జి తలకొల శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ సమావేశంలో మిర్యాలగూడ డివిజన్ లో బలమైన నాయకులుగా పేరుపొందిన గుడిపాటి కోటయ్య మరియు ధీరావత్ నర్సింహా నాయక్ గారి ఆధ్వర్యంలో డివిజన్ లోని వివిధ మండలాల నుండి అలుగోముల శ్రీనివాస్,డొంకల వెంకటేశ్వర్లు, చిలుక నరేందర్ రెడ్డి,కర్నాటి రామిరెడ్డి, చనుమోలు లక్ష్మీనారాయణ,ధారగాని జనార్ధన్,బంటు నాగేందర్, బీసం వెంకటేశ్వర్లు,శ్రీను నాయక్, ధూపాటి రాజశేఖర్, నిమ్మనగోటి నాగమణి, ఆవుల వెంకటేశ్వర్లు, దాసరాజు మధు కోడి, చంద్రశేఖర్ లు సభ్యత్వం స్వీకరించడమైనది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం,సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిన భూనారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్,రాష్ట్ర కార్యదర్శి ఇరుగు శ్రీరామ్,యామిని వెంకటేశ్వర్లు ,కొండ లింగయ్య గారు,సాకేత్ రాము గారు,వివిధ మండలాల TPUS అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రత్యేక సమగ్ర సవరణ తాజా వివరాలు రాజకీయ పార్టీలకు వెల్లడించాలి



**– జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**ములుగు, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి) :**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026కు సంబంధించిన తాజా వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు వెల్లడించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో 109-ములుగు ఎస్టీ శాసనసభ నియోజకవర్గానికి సంబంధించిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో చేపడుతున్న ప్రతి అంశాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ షెడ్యూల్‌ను అక్టోబర్ 19 నుంచి నవంబర్ 9 వరకు పొడిగించిన నేపథ్యంలో, సవరించిన షెడ్యూల్ ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు అందిన దావాలు, అభ్యంతరాలకు సంబంధించిన ఫారాలు-9,10,11 జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.

పోలింగ్ కేంద్రాల వారీగా అందిన దావాలు, అభ్యంతరాలు, ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, వాటి ప్రస్తుత స్థితికి సంబంధించిన వివరాలను సమావేశంలో వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలోని 308 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉంటే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీఓ కృష్ణవేణి, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ నివాళి



**మహబూబాబాద్, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి) :**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కాళోజీ 112వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కాళోజీ తెలంగాణ ఆత్మను, సామాజిక స్పృహను తన కవిత్వంలో ప్రతిబింబించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. బహుభాషా కోవిదుడైన ఆయన సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. భారత ప్రభుత్వం ఆయన సేవలకు గానూ 1992లో 'పద్మ విభూషణ్' పురస్కారంతో గౌరవించిందని తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చిన కాళోజీ, మరణానంతరం అవయవ దానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐడీఓసీ సిబ్బంది పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల కరపత్రంను ఆవిష్కరించిన ఎంపీ కావ్య



**హనుమకొండ, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి) :**

చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో సెప్టెంబర్ 14 నుంచి 23 వరకు నిర్వహించనున్న శ్రీ ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహోత్సవాల కరపత్రాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎంపీ రుద్రేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించగా, అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో విజయవంతం చేయాలని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆమె పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ అవధాని తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్లో చేరాలి : డిఆర్డిఓ శ్రీ టి నాగిరెడ్డి



**యాదాద్రి భువనగిరిజిల్లా వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 9.**

అనివార్య కారణాల చేత మధ్యలో చదువు మానేసిన యువతీ యువకులు ఓపెన్ స్కూల్లో చేరాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ టి.నాగిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు ఇతర యువతీ యువకులను ఓపెన్ స్కూల్లో చేర్పించడానికి బుధవారం జిల్లాకు వచ్చిన రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీమతి అరుంధతి గారితో సమీక్ష సమావేశం జరిపి ఆయన ప్రసంగించారు.ఓపెన్ స్కూల్లో చేరడానికి సెప్టెంబర్ 15వ తేదీ చివరి గడువుగా ఉన్నదని ఆలోపు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు . రాష్ట్రం నుండి ఇచ్చిన టార్గెట్ ను త్వరలో పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు.తర్వాత ఓపెన్ స్కూల్ పోస్టర్స్ను, కరపత్రాన్ని, మాడ్యూల్ ని ఆయన విడుదల చేశారు. అంతకు ముందు రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ బొల్లారం బిక్షపతి గారిని ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీ బి సురేష్‌రెడ్డి గారిని కలిసి ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లు చేయించాలని కోరారు.రాష్ట్ర కోఆర్డినేటర్ వెంట జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి,కరుణశ్రీ తదితరులు ఉన్నారు.

## కాళోజీ జయంతి వేడుక



**హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి) :**

ప్రముఖ ప్రజాకవి, తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక, తెలంగాణ సాధన ఉద్యమ నేత కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన జీవితమంతా ప్రజల సమస్యలపై పోరాడిన గొప్ప ప్రజాకవి అని అన్నారు. సామాజిక అసమానతలు, అన్యాయం, నిరంకుశత్వంపై తన కలం ద్వారా నిరంతరం ప్రశ్నించిన కాళోజీ భావజాలం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే ధైర్యాన్ని, సామాజిక బాధ్యతను యువత అలవర్చుకోవాలని ఆమె సూచించారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల ఆత్మగౌరవం కోసం కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొని కాళోజీ నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.

## పాఠశాలలో బాలికల భద్రత సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెప్టెంబర్ 09(వుదయం ప్రతినిధి)**

మహాదేవపూర్ మండలం సూరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు పలిమెల మండలంలోని పాఠశాలలో బుధవారం విద్యార్థినులకు మహిళలు, బాలికల భద్రత, సైబర్ నేరాలపై షీ టీం భరోసా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం ఎస్సై స్వప్న కుమారి విద్యార్థినులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, స్ట్రీట్ హరాస్మెంట్, మహిళలు మరియు బాలికల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియాను అప్రమత్తంగా వినియోగించాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, మహిళలు లేదా విద్యార్థినుల పట్ల ఎవరైనా అసభ్యంగా, అనుచితంగా ప్రవర్తించినా వెంటనే పోలీసులకు లేదా షీటీంకు 8712658162 కు సమాచారం అందించాలని తెలిపారు ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యార్థినులకు భరోసా కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు.విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని, తల్లిదండ్రులు తమ చదువు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సై స్వప్న కుమారి సూచించారు.

ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళోజీ కి ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 9.**

ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ ఘనంగా నివాళులర్పించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప ప్రజాకవి అని అన్నారు. తన రచనల ద్వారా ప్రజల సమస్యలను, వారి భావాలను ప్రతిబింబించిన మహనీయుడిగా కాళోజీ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాళోజీ చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, సామాజిక చైతన్యాన్ని తన రచనల ద్వారా ప్రజల్లో నింపిన కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాళోజీ జయంతిని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం ఆయనకు అందిస్తున్న గొప్ప గౌరవమని తెలిపారు. యువత కాళోజీ సాహిత్యం, ఆయన ఆశయాలను అధ్యయనం చేసి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె కిషోర్ కుమార్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డిఆర్వో విజయలక్ష్మి, డిపియార్వో ప్రేమలత మరియు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## "పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది"...

**అంటూ ప్రజల్లో చైతన్యాన్ని నింపిన మహనీయులు కాళోజి...**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జిల్లా కలెక్టరేట్‌లో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు...**

**జగిత్యాల సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి)**

ప్రజాకవి తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ హాజరై కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా సామాన్య ప్రజల సమస్యలను సామాజిక రుగ్మతలను అన్యాయాలను ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. ప్రజల పక్షాన నిలబడి తన కలం గళం ద్వారా సామాజిక మార్పు కోసం కాళోజి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ భాష యాస సంస్కృతి సంప్రదాయాలపై కాళోజికి అపారమైన అభిమానం ఉండేదని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ తెలంగాణ ఉద్యమానికి తన రచనలు పోరాటాల ద్వారా స్ఫూర్తిని అందించారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలు సామాజిక న్యాయం మానవతా విలువల పరిరక్షణ కోసం కాళోజి నారాయణరావు జీవితాంతం పోరాడారన్నారు. ఆయన రచనలు నేటికీ సమాజాన్ని ఆలోచింపజేస్తూ ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కాళోజి ఆశయాలను ఆయన చూపిన ప్రజాస్వామ్య స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. తెలంగాణ భాష సాహిత్యం సంస్కృతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బివిఎస్ లత అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజి నారాయణరావు చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు.



## పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

**వెంకటాపూర్–ఆరెంద రహదారి విస్తరణ పనులను వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలి**

**ప్రతి విద్యార్థికి కనీస చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు వచ్చేలా బోధించాలి**

**విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**మంథని మండలంలో పలు పాఠశాలలు, రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి (మంథని) సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి)**

పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.మంథని మండలంలోని ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాల, భట్టుపల్లి ఎంపీపీఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల, మల్లారం ఎంపీపీఎస్ పాఠశాల, ఆరెంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, స్వర్ణపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలను బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిపై సంబంధిత అధికారులను, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వెంకటాపూర్ నుంచి ఆరెంద వరకు ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రహదారిపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో మంజూరైన అదనపు తరగతి గది నిర్మాణాన్ని నెల రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల్లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులు కొత్తగా కల్పించిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా నైపుణ్యాలు కల్పించాలిప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఉపాధ్యాయులు FLN (Foundational Literacy and Numeracy) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి విద్యార్థికి కనీసం చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు ఉండేలా బోధన అందించాలని ఆదేశించారు.విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా శ్రద్ధ చూపాలని తెలిపారు.విద్యార్థుల హాజరుపై నిరంతర పర్యవేక్షణప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్నట్లయితే సంబంధిత తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదించి, కారణాలను తెలుసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పాఠశాలలో నెలకోసారి తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యసన సామర్థ్యాలపై తల్లిదండ్రులకు వివరించి వారి సహకారం తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి చిన్నారి పట్ల మనం చూపించే శ్రద్ధ మన బోధనలోనూ, విద్యార్థుల అభ్యసనలోనూ స్పష్టంగా కనిపించాలి. ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎంపీడీవో శ్రీజ రెడ్డి, ఎం.పి. ఓ.షబ్బీర్ పాషా, ఏఈ పి.ఆర్. జగదీశ్, సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లోఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



**కరీంనగర్ సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి):**

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని, ప్రజా అవసరాల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. తెలంగాణ భాష, సాహితీ సేవకు అంకితమయ్యారని, అణిచివేత, అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని అన్నారు. కాళోజి మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలన్నారు.

## కాళోజి నారాయణరావు బహుభాషా కోవిదులు - కలెక్టర్

**మంచిర్యాల /సెప్టెంబర్ 9 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు ల తో కలిసి హాజరై కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాడని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని, తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కాళోజీ నారాయణరావు బహు బాషా కోవిదులు అని, కవిగా, రచయితగా తెలుగుతో పాటు వివిధ భాషలలో హ్యూమన్ రైట్స్, కుల వివక్ష లేని సమాజంపై రచనలు చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ రావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్



**నిర్మల్ జిల్లా 9 సెప్టెంబర్ 2026 (వుదయం ప్రతినిధి)**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లాకలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. చేశారు. సీసీ కెమెరాల పనితీరు చూశారు. అగ్నిమాపక వ్యవస్థ పనితీరు తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతోమెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులోఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గంద్రత్ రమేష్, సిరికొండ రమేష్, మజార్, ముజాహిద్మావణ్,అజార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి ప్రపంచానికే ఆదర్శం- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**

హిందూ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటి గొప్పతనాన్ని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. భారతదేశంలో పుట్టడం మన అదృష్టమని పేర్కొన్నారు. ధర్మం వైపు నిలబడినప్పుడు ఎలాంటి కష్టాలు ఎదురైనా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే శక్తి ఉంటుందని అన్నారు.ఆదిలాబాద్‌లోని అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ గంగారామ్ బాబా మఠం, శివాలయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం సందర్శించారు. మఠంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండపాన్ని పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఆధ్యాత్మికతతో పాటు మానవతా విలువలు ఇమిడి ఉన్నాయని అన్నారు. తరతరాలుగా వస్తున్న ధార్మిక సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పాయల్ శంకర్ అన్నారు. గంగారామ్ బాబా మఠం వంటి పురాతన ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి అందరూ సహకరించాలని సూచించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ రేవతి హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), సెప్టెంబర్ 9:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన రూ.48 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును కొండపల్లి గ్రామానికి చెందిన గుర్లే నీలిమ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆర్టీఏ మెంబర్ లావాడ్య రమేష్, కొండపల్లి మాజీ ఎంపీటీసీ రఘుపతి, రెబ్బెన టౌన్ అధ్యక్షులు వనమాల మురళి, కృష్ణ ప్రసాద్, సీనియర్ నాయకులు పల్లె రాజేశ్వర రావు, యువజన నాయకులు సోనాలే సంతోష్ బాబు, స్థానిక నాయకులు బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆర్టీఏ మెంబర్ లావాడ్య రమేష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చెక్కు అందుకున్న కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్‌కు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మపురిలో ప్రశాంతంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపర మైన చర్యలు**

**వినాయక మండపాల నిర్వాహ కులతో సమన్వయ సమావేశం**

**ధర్మపురి, సెప్టెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**

పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావర ణంలో,భక్తిశ్రద్ధలతో విజయవం తం చేయాలని సీఐ రాం నరసిం హరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి ఉత్సవాల నిర్వహ కులతో పోలీసుశాఖ ఆధ్వ ర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో సీఐ రాంనరసింహారెడ్డి, ఎస్సై సధాకర్,మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్షి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల.దినేష్, కౌన్సిలర్లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సీఐ రాం నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉత్సవ నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రతి వినాయక మండపాన్ని తప్పని సరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. మండపాల ఏర్పాటు వల్ల ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమా దాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు పాటించాలి. యువత బాధ్యతాయుతంగా మెలుకువగా ఉంటూ, ఈవ్‌టీ జింగ్ వంటి చర్యలకు ఆస్కారం ఇవ్వకూడదు.భారీ విగ్రహాల నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వాటి ని ఒకే మార్గం వైపు తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టాలి. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు, యువత, ప్రజలు పోలీసు శాఖ కు సంపూర్ణ సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎలాంటి మొహ మాటం లేకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## స్త్రీ నిధి రికవరీని 95 శాతానికి, రుణాల పంపిణీని 100 శాతానికి చేరేలా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి)**

స్త్రీ నిధి రుణాల రికవరీని 95 శాతానికి, అర్హులైన వారికి రుణాల పంపిణీని 100 శాతానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన నిర్వహించిన స్త్రీ నిధి జిల్లా సమీక్షా సమావేశంలో రికవరీ, రుణాల పంపిణీ, డిజిటల్ సేవల వినియోగం, సుస్థిర జీవనోపాధులు, ఆర్థిక క్రమశిక్షణ తదితర అంశాలపై సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో 74 శాతంగా ఉన్న స్త్రీ నిధి రికవరీని సెప్టెంబర్ నెలాఖరులోగా గణనీయంగా పెంచి కనీసం 90 శాతానికి చేర్చాలని ఆదేశించారు. స్త్రీ నిధి క్రెడిట్ లక్ష్యాన్ని కూడా సెప్టెంబర్ నెలాఖరులోగా కనీసం 70 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ 100 శాతం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జీవనోపాధి రుణాల మంజూరును మరింత పెంచాలని, మహిళలు సుస్థిరమైన జీవనోపాధులు ఏర్పాటు చేసుకునేలా రుణాలను సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. స్త్రీ నిధి లావాదేవీల్లో పారదర్శకత, వేగవంతమైన అడ్జస్ట్‌మెంట్, సమగ్ర సమాచార నిర్వహణ కోసం అన్ని స్థాయిల్లో "మన స్త్రీ నిధి" యాప్ వినియోగాన్ని తప్పనిసరి చేయాలని ఆదేశించారు. రికవరీ, నగదు బదిలీ ప్రక్రియలు 100 శాతం డిజిటల్ విధానంలో జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ వివరాలు తదితర సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో యాప్ వినియోగంపై సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు, సాంకేతిక సహకారం అందించాలని అధికారులను ఆదేశించారుస్త్రీ నిధి కార్యకలాపాల్లో అవకతవకలకు పాల్పడే VOAలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్త్రీ నిధి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని సంఘాలపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని, అవసరమైన సందర్భాల్లో రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో జీరో రికవరీ ఉన్న స్వయం సహాయక సంఘాల సంఖ్యను సున్నాకు తీసుకురావాలని ఆదేశించారు. రికవరీలో వెనుకబడిన సంఘాలను గుర్తించి, వాటికి సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రికవరీ ప్రక్రియలో సంఘాల సభ్యులకు రుణ చెల్లింపుల ప్రాధాన్యత, ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు. రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా సంఘాల క్రెడిట్ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.రికవరీతో పాటు ఇతర విధుల నిర్వహణలో స్త్రీ నిధి, మెప్మా, సెర్ప్ సిబ్బందికి అన్ని స్థాయిల్లో పూర్తి సహకారం అందించాలని సూచించారు. విధుల నిర్వహణకు ఆటంకం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని, రికవరీ లక్ష్యాల సాధనకు శాఖల మధ్య సమన్వయం మరింత పెంచాలని ఆదేశించారు. తక్కువ పనితీరు ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి జూలపల్లి, ఎలిగేడు, పాలకుర్తి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్ మండలాల్లో స్త్రీ నిధి రికవరీ పనితీరును మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తక్కువ పనితీరు కనబరుస్తున్న క్లస్టర్లను గుర్తించి, వాటి వారీగా రికవరీ లక్ష్యాలను నిర్దేశించుకుని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రికవరీలో వెనుకబడిన ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలకు సుస్థిర జీవనోపాధులు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు స్త్రీ నిధి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న జీవనోపాధి కార్యక్రమాలకు అవసరమైన రుణ సదుపాయాలను స్త్రీ నిధి ద్వారా అనుసంధానం చేయాలని, అర్హులైన మహిళా సంఘాలకు రుణాలు అందేలా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు.స్త్రీ నిధి రుణాల సద్వినియోగం, సకాలంలో రుణ చెల్లింపులు, ఆర్థిక క్రమశిక్షణపై సంఘాల సభ్యులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. సెప్టెంబర్ నెలాఖరు లక్ష్యాలను ప్రతి స్థాయిలో కచ్చితంగా సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ కాళిందిని, సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి అధికారులు, సిబ్బంది, జిల్లా సమాఖ్య ఓబీలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పోలీస్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు...



**జగిత్యాల సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి)**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతివేడుకలనుజిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు కాళోజీ చిత్రపటానికి అదనపు ఎస్పి చేతన్ నితిన్ పోలీస్ అదికారులు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన సాహిత్య సేవలను ప్రజా సమస్యలపై తన రచనల ద్వారా కల్పించిన చైతన్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు ఆయన రచనలు సమాజంలో చైతన్యం తీసుకురావడం లో ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పోలీసు అధికారులు సిబ్బంది అంకితభావంతో పని చేయాలని అదనపు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్ ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీఖాన్ వేణు సైదులు శ్రీధర్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: కలెక్టర్



**కరీంనగర్ సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి):**

ప్రజలు భక్తులు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, రామగుండం ఆధ్వర్యంలో రూపొందించిన "మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే పోస్టర్‌ను కలెక్టర్ బుధవారం సాయంత్రం తన చాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణహిత గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు మట్టి గణపతులను ప్రోత్సహించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణ హితంగా జరుపుకోవాలని తెలిపారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, హుజూరాబాద్ ఆర్డీఓ జల కుమారిలకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ బిక్షపతి పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## భూముల రీసర్వే వేగవంతం చేయాలి



అచ్చంపేట,
సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి)

: జిల్లాలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రభుత్వ, అటవీ భూముల వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం అచ్చంపేట మండలంలోని చెన్నారం గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనుల పురోగతిని సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.చెన్నారంలో మొత్తం 76 సర్వే నంబర్ల పరిధిలో 847 ఎకరాల 20 గుంటల భూమి ఉందని, ఇందులో 147 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఏడీ ల్యాండ్ సర్వే గిరిధర్ కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ భూముల రీసర్వే పూర్తయిందని, రైతుల భూముల రీసర్వే నిబంధనల ప్రకారం కొనసాగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లాలో 20 మండలాల పరిధిలో 70 గ్రామాల్లో రీసర్వే పనులు జరుగుతున్నాయని, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలించిన తర్వాతే ఆన్ లైన్ లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, అటవీ భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లను ప్రత్యేకంగా పరిశీలించి నమోదు చేయాలని, భవిష్యత్తులో భూ వివాదాలకు ఆస్కారం లేకుండా రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పుస్తకాలను విద్యార్థులకు అందించాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.గ్రామ సర్పంచ్ ప్రేమలత సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్రామపంచాయతీ నిధుల నుంచి మౌలిక వసతులు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడీ ల్యాండ్ సర్వే గిరిధర్, తహసీల్దార్ సైదులు, సర్పంచ్ ప్రేమలత, నాయకులు బిజ్జుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం

*** సామాజిక, రాజకీయ చైతన్యానికి కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయం**
*** జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్***

సంగారెడ్డి,
సెప్టెంబర్ 09:-వుదయం



ప్రజా కవి కాళోజీ నారాయణరావు జీవితం, ఆయన సాహిత్య స్ఫూర్తి, ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా ప్రజా సమస్యలు, అన్యాయాలను ఎప్పటికప్పుడు సమాజం ముందుకు తీసుకువచ్చి ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని నింపారని అన్నారు. ప్రజా పక్షాన నిలబడి, సామాన్యుల గొంతుకగా తన సాహిత్యాన్ని మలిచిన కాళోజీ ప్రజా కవిగా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. సమాజంలోని అసమానతలు, ప్రజల సమస్యలు, సామాజిక పరిస్థితులపై తనదైన శైలిలో స్పందించి ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. కాళోజీ ఆలోచనా విధానం, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత కాళోజీ జీవితం, సాహిత్యం, ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు కేవలం కవిగా మాత్రమే కాకుండా సామాజిక చైతన్యవేత్తగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.తెలంగాణ సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్య స్ఫూర్తి, ఆయన రచనలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపాయని అన్నారు. ఆయన సాహిత్యం నేటికీ ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తోందని, కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, డీపీఆర్వో విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గం చేత ఉపాధ్యాయులకు ఘన సన్మానం



మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండలం రాంపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించినట్లు సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎం మరియు ఉపాధ్యాయ బృందం చేసిన కృషి వల్ల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 42 నుండి 77 కు చేరడం జరిగింది అని అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని వారి కృషిని అభినందించడానికి ఈ సన్మానం కార్యక్రమాన్ని ని పాఠశాల హెచ్ఎం పద్మా రెడ్డి మాట్లాడుతూ పాలకవర్గం చేసిన సన్మానం మా యొక్క బాధ్యతను మరింతగా పెంచిందని అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పద్మారెడ్డి గారిని ఉపాధ్యాయ బృందం ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి లను సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చంద్రహాస్ ఏఏపీసీ చైర్పర్సన్ యాదమ్మ వార్డు మెంబర్లు సతీష్, బాలరాజు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో 'హమారా ప్రసాద్' దిష్టిబొమ్మ దహనం



*** దేశద్రోహం కేసు నమోదు చేయాలని దళిత, బహుజన సంఘాల డిమాండ్**

గజ్వేల్,
సెప్టెంబర్ 9 (వుదయం ప్రతినిధి)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై "కల్పిత నాయకుడు" అనే పేరుతో పుస్తకం రాసి అవమానించిన హమారా ప్రసాద్ పై దళిత, బహుజన సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కులాల మధ్య ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న అతనిపై వెంటనే దేశద్రోహం కేసు నమోదు చేయాలని దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి దాసరి చిన్నల యాదగిరి డిమాండ్ చేశారు. అంబేద్కర్ ను కించపరిచేలా వ్యవహరించినందుకు నిరసనగా గజ్వేల్ లోని అంబేద్కర్ సర్కిల్ లో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ ను అవమానిస్తే సహించేది లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే హమారా ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోకపోతే దళిత, బహుజన, మైనారిటీలందరూ ఏకమై భారీ ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సందీప్ రంగారెడ్డి, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పిడిచేడు లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు బ్యాగరి యాదగిరి, నాయకులు నీలమయ్య, రవీందర్, మల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితం - మట్టి గణపతి



*** జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్
సెప్టెంబర్ 9 (వుదయం ప్రతినిధి)

వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు, రసాయనాలతో కూడిన రంగుల వినియోగం వల్ల నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందన్నారు.తద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని ఆమె సూచించారు.ముందుగా కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన 'మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం' అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డి.ఆర్.ఓ. వి. నిర్మల, ఆర్.డి.ఓ. నవీన్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులుతో పాటు పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షపు నీరు భూగర్భ జలాలు



*** 'తెలంగాణ జలసిరి'ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశం**
*** కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ పనుల పరిశీలన**
*** ప్రభుత్వ భవనాలన్నీ ప్రజలకు మోడల్గా నిలవాలని పిలుపు**

సిద్దిపేట,
సెప్టెంబర్ 9 (వుదయం బ్యూరో)

వర్షపు నీటిని సంరక్షించి, భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్మిస్తున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత, ప్రతి పొలానికీ పంటకుంట, ప్రతి గ్రామానికీ నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీరు వృథాగా పోకుండా భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలన్నారు. ముందుగా గ్రామాలు, మండలాల్లోని అన్ని ప్రభుత్వ భవనాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు ఏర్పాటు చేయాలని, ఇవి ప్రజలకు ఒక మోడల్గా ఉపయోగపడతాయని తెలిపారు. నీటి సంరక్షణపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని పేర్కొంటూ, ప్రజా భాగస్వామ్యంతో జిల్లాను నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఆర్డీఓ రమేష్, కొండపాక ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, దుద్దేడ సర్పంచ్ శివ కుమార్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు




నాగర్ కర్నూల్,
సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి):

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో బుధవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి చేతుల మీదుగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి అలంకరించారు. సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతయ్య చేతుల మీదుగా పూలు అర్పించారు. అనంతరం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ, ఎండి కాజా, గుంజి శ్రీనివాసులు, జగదీశ్వర్ రెడ్డి, పి. అరుణ, భాగ్యలక్ష్మి తదితరులు పూలు అర్పించి నివాళులు... టి. మద్దిలేటి మాట్లాడుతూ.. కాళోజీ జీవితం, తెలంగాణ కోసం ఆయన పరితపించిన విధానం, ఆయన రచనలు, పోరాట పటిమ గురించి వివరించారు. తెలుగు ఉపాధ్యాయురాలు పి. శారద మాట్లాడుతూ.. కాళోజీ రచనల శైలి, వ్యక్తిత్వం గురించి విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం పద్యాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు తక్షణ అమలు

*** బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ నిమ్మల శ్రీనివాస్**

అచ్చంపేట
సెప్టెంబర్ 09: (వుదయం ప్రతినిధి)



తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను 420 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం కేంద్రం విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ మాజీ సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే , బీఆర్ ఎస్ పార్టీ నాయకులను ఊర్ల లో తిరగనివ్వం ,కొడుదాం అంటూ కాంగ్రెస్ పార్టీ లీడర్లు చేస్తున్నా వ్యాఖ్యలు వాళ్ల రౌడీ రాజకీయానికి నిదర్శనం. మొన్న అసెంబ్లీ సమావేశాల సమయంలో మహిళా శాసనసభ్యుల మీద దాడి ,1000 రోజుల పాలన పై చర్చ కు సవాల్ చేస్తే ,సవాల్ స్వీకరించాల్సింది పోయి దాడులు చేస్తాం అని చెప్పడం సిగ్గు చేటు,ప్రజా సమస్యల పై పోరాటం చేయడం,బి ఆర్ ఎస్ పార్టీ కి కొత్తేం కాదు,మీరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా భయపడేది లేదు ,ప్రజా క్షేత్రం లో తేల్చుకుంటాం, మీ విఫల పాలన ని ప్రతి గడప లోకి తీసుకు వెళతాం, మాజీ ఎం ఎల్ ఏ మర్రి జనార్ధన్ రెడ్డి గురించి మాట్లాడుతున్నారు ,ఆయన చేసిన మంచి పనులు ప్రతి ఊర్లో కనిపిస్తాయ్ ,ప్రతిఊర్లో ఎందుకు కాంగ్రెస్ పార్టీ కి వోట్ వేసినం అని ప్రజలు ప్రశ్చాతప పడుతున్నారు ,నల్లమల ముద్దు బిడ్డ అని చెప్పుకునే ఎంఎల్ ఏ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లమల కు ఏం చేసిండ్రో శ్వేతపత్రం విడుదల చేయాలి ఎంత సేపు ఉన్న నేను స్థానికుడి ని అని మాట్లాడుతావ్ ఎన్ని ప్రాజెక్ట్స్ తీసుకొచ్చినవ్ ,ఎం డెవలప్మెంట్ చేసినవ్ ,ఎంత సేపు గుంతలు తోవ్వాలి,అనే ఆలోచన మాత్రమే ఉందని ఏద్దేవా చేశారు.శ్రీకాంత్ భీమా స్థానికత్వం గురించి మాట్లాడుతున్నారు మీ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ స్థానికుడా,మల్కాజ్గిరి స్థానికూడా అక్కడి ప్రజలు ఆశీర్వదించడం వల్లనే ఇవాళ ముఖ్య మంత్రి స్థానం లో ఉన్నారు ,అదే మీ ఎంపీ మల్లు రవి స్థానికుడా , ప్రజా సమస్యలపై పోరాటం చేయడం కోసం వచ్చే నాయకుడి ని పట్టుకొని మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు . వారం రోజుల ప్రణాళిక కే మీరు ఇలా మాట్లాడుతున్నారు మునుముందు ప్రతి రోజు ప్రతి ఊర్లో ప్రతి గడప కి మీ 420 హామీల మోసం ని తీసుకెళ్తాం.. బల్మూర్ మండల్ మర్రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ల గురించి దూషిస్తూ కించపరుస్తూ మాట్లాడిన మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు టిఆర్ఎస్ పార్టీ పెట్టిన భిక్షతో నే బతుకుతున్నావు నువ్వు తప్పుగా మాట్లాడితే సహించేది లేదు శ్రీకాంత్ భీమ మానవత్వవాది గొప్ప నాయకుడు ఎస్సీ ఎస్టీలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి అచ్చంపేటలో ప్రజలు సమస్యలపై ఎన్నో పోరాటం చేసిన వ్యక్తి శ్రీకాంత్ భీమ అని అచ్చంపేటలో ఓటర్ ఐడి ఉంది వెంకటేశ్వర కాలనీలో ఇల్లు రేషన్ కారు కూడా ఉంది నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఇల్లు ఉంది ఎక్కడి నుంచి వచ్చినావ్ అంటున్నావ్ కదా వచ్చి చెక్ చేసుకో బిడ్డ హెచ్చరించారు. కార్యక్రమంలో రాయలగండి చెన్న కేశవ స్వామి ఆలయ మాజీ చైర్మన్ ఇమ్మడి నిరంజన్, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర నాసర్, కాట్రాజ్ మల్లయ్య. మర్రిపల్లి మాసయ్. నల్లబోతుల వెంకటయ్య మంతటి రమణ. శివ. లింగం అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సమరభేరి: రేవంత్పై మర్రి ఫైర్



నాగర్ కర్నూల్,
సెప్టెంబర్ 09 (వుదయం బ్యూరో):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తోందని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి, యువజన, నిరుద్యోగ పోరుబాట ర్యాలీ, విద్యార్థుల సమరభేరి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. లక్ష కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు నిధులు ఉన్న ప్రభుత్వానికి, ఫీజు రీయింబర్స్ మెంట్ కు 12 వేల కోట్ల నిధులు లేవా అని ప్రశ్నించారు. సీఎం కుటుంబ సభ్యులు లక్ష కోట్లకు అధిపతులుగా మారారని, రాష్ట్రాన్ని దోచుకుని భారీగా ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందని ద్రాక్షగా మారాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆరు గ్యారంటీలతో పాటు వందలాది హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, మెగా డీఎస్సీ వేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక పక్కన పెట్టిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో లక్షకు పైగా ఉద్యోగాల భర్తీ జరిగితే, ప్రస్తుత ప్రభుత్వం పరిమిత సంఖ్యలో ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగులను మభ్యపెడుతోందన్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వేల కోట్లకు చేరాయని, వాటిని చెల్లించకపోవడం వల్ల కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పదో తరగతి, ఇంటర్, రూ.10 వేలు, రూ.15 వేలు, రూ.20 వేలు ఇస్తామన్న హామీ, విద్యార్థినులకు స్కూటీల హామీ ఏమైందని నిలదీశారు. ప్రజలకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలోనే బంగాళాఖాతంలో కలిపేస్తారని, రేవంత్ రెడ్డి సీటు పీకేస్తేనే విద్యా వ్యవస్థ బాగుపడుతుందని, కేసీఆర్ వస్తేనే మంచి రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలి

నాగర్ కర్నూల్ రూరల్ ,
సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి):



ఉపసర్పంచులకు ఉన్న జాయింట్ చెక్ పవర్ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ పిలుపు మేరకు నాగర్కర్నూల్ జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 100 మంది సర్పంచులు తరలివచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వార్ల వెంకటయ్య మాట్లాడుతూ.. సర్పంచులు బాధ్యతలు చేపట్టి ఎనిమిది నెలలు కావస్తున్నా 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఉపసర్పంచులకు ఉన్న జాయింట్ చెక్ పవర్ వల్ల గ్రామాల అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని అన్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ, వీధిదీపాలు తదితర చిన్నచిన్న పనులకు సైతం ఉపసర్పంచుల సంతకాలు అవసరం కావడంతో పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే ఉపసర్పంచుల జాయింట్ చెక్ పవర్ను రద్దు చేసి సర్పంచులకు పూర్తి అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల తొలి పౌరులైన సర్పంచులకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.6,500 గౌరవ వేతనాన్ని రూ.25 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు ఇటీవల విడుదల చేసిన నిధులను కూడా పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ భీష్మతో పాటు సర్పంచులు సుప్రియ, రాజు, శ్రీను, శ్యామ్, సంద మల్లేష్, సైదులు, రమేష్, పద్మ, పుష్ప, శ్రీలత, లక్ష్మమ్మ, అంజమ్మ, బాల వెంకటయ్య, చిన్న రాములు, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి దోపిడీని అడ్డుకుంటాం

*** డిండి ప్రాజెక్టు పేరుతో తరలించే నీటిని వెంటనే నిలిపివేయాలి**

అచ్చంపేట,
సెప్టెంబర్ 09(వుదయం ప్రతినిధి)



ఉమ్మడి పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుల జల సాధన జేఏసీ పిలుపు మేరకు సాగునీటి దోపిడీపై పోరాడుతామని జేఏసీ నేతలు స్పష్టం చేశారు.బుధవారం అచ్చంపేట అమరవీరుల స్తూపం వద్ద ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాగునీటి దోపిడీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులకు దక్కాల్సిన సాగునీటిని డిండి ప్రాజెక్టు పేరిట తరలించే చర్యను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్, వెల్దుర్తి గొందిమల్ల బ్యారేజీలను నిర్మించాలని, అమ్రాబాద్ లెఫ్ట్, జూరాలగట్టు ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టాలని, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ అందుబాటులోకి తేవాలని కోరారు. లేనిపక్షంలో తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక నారాయణ, రాజ్యాంగ పరిరక్షణ సమితి విజయ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం, జక్క బాలకృష్ణయ్య, దండోరా నేత సాంబయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్, టీజేఏసీ శ్రీనివాస్, పౌర హక్కుల సంఘం నేత బాలయ్య, రామ్ రహీం యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, ఓయూ జేఏసీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం వలలో ఇంటర్మీడియట్ అధికారి

*** రూ.20 వేల నగదు తీసుకుంటుండగా ఏసీబీకి రెడ్హ్యాండెడ్గా పట్టుబాటు**
*** ముందుగా రూ.30 వేలు.. మిగిలిన రూ.20 వేల కోసం ఫోన్**

సంగారెడ్డి,వుదయం

ప్రైవేట్ కళాశాలకు అనుకూల నివేదిక (పాజిటివ్ రిపోర్ట్) ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోవిందరాం చివరకు ఏసీబీ వలలో చిక్కుకున్నారు. రూ.20 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకోవడం సంగారెడ్డిలో కలకలం రేపింది.ఏసీబీ డీఎస్పీ సుదర్శన్రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోవిందరాం తనిఖీ చేశారు. అనంతరం కళాశాలకు అనుకూలంగా నివేదిక ఇవ్వాలంటే రూ.50 వేల లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.

అధికారి డిమాండ్ మేరకు బాధితుడు గత వారం రూ.30 వేల నగదును అందజేశాడు. అయితే అంతటితో ఆగని అధికారి.. మిగిలిన రూ.20 వేల కోసం ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. దీంతో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదును స్వీకరించిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నారు.

వలలో చిక్కిన అధికారి..బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో గోవిందరాం రూ.20 వేల నగదు తీసుకుంటుండగా మాటు వేసిన ఏసీబీ పట్టుకున్నారు. దీంతో కార్యాలయంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అనంతరం ఏసీబీ అధికారులు కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. లంచం డిమాండ్ చేసి స్వీకరించిన వ్యవహారంపై కేసు నమోదు చేసి, పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీఎస్పీ సుదర్శన్రెడ్డి వెల్లడించారు. లంచం అడిగితే.. ఏసీబీకి ఫిర్యాదు చేయండి ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేసినా, స్వీకరించినా ప్రజలు నిర్భయంగా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని డీఎస్పీ సూచించారు. అవినీతికి పాల్పడే అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఘనంగా బోనాల పండుగ సంబరాలు

వెల్దండ సెప్టెంబర్ 9 (వు దయం)



వెల్దండ మండల కేంద్రంతో పాటు కుప్పగండ్ల, పెద్దాపూర్ ,బొల్లంపల్లి గ్రామాల్లో బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ దేవతలైన మైసమ్మ, బొడ్రాయి, పోచమ్మ, ఈదమ్మ దేవాలయాలు ప్రత్యేక అలంకరణ చేశారు. ఆయా గ్రామాల సర్పంచులు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ, రమేష్ ముదిరాజ్ ,కేశ మల్ల అనుష కృష్ణ, సత్తూరి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆయా గ్రామాల ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు ఉన్నారు

## విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ**

**మధిర, సెప్టెంబర్ 9,వుదయం, ప్రతినిధి:**




విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ మంజూరులో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ విమర్శించారు. బుధవారం మధిర ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ భవన్లో ఏఐఎస్ఎఫ్ మధిర మండల మహాసభను ఘనంగా నిర్వహించారు.మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం నుండి ఆర్ వి కాంప్లెక్స్ మీదుగా ఆర్టీసీ ఎంప్లాయిస్ వద్ద ఉన్న ఎంప్లాయిస్ యూనియన్ భవన్ వరకు విద్యార్థులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా ఏఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల్లో సమస్యలు విలయ తాండవం చేస్తుంటే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రైవేట్ విద్యా రంగాన్నిప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు లేక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు గురవుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. తక్షణమే సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని లేనిపక్షంలో మంత్రుల క్యాంప్ కార్యాలయాలనుముట్టడిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 19న ఖమ్మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు జిల్లా నలు మూలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, ఉగ్గం సురేష్,జిల్లా నాయకులు ఎంగల ఉజ్వల చరణ్ ఏఐఎస్ఎఫ్ మధిర మండల కన్వీనర్ కళ్లెం అశోక్,మండల నాయకులు ముదుపల్లి గోపి ఎన్ వెంకటేశ్వర్లు ముఖేష్ ఆకాష్ లక్ష్మణ రాజు, యశ్వంత్ అక్షిత సత్య నందిని ప్రియాంక గోపి శ్రీ జెస్సి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి

- **ముక్కోటి ఏకాదశి నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులు పూర్తి చేయాలి**
- **ఐటీడీఏ పీవో బి. రాహుల్**

**భద్రాచలం 09 సెప్టెంబర్ 26 వుదయం ప్రతినిధి**

శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పునరుద్ధరణ పనులు వేగవంతం చేసి ముక్కోటి ఏకాదశి నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులు, అలాగే గోదావరి పుష్కరాల ప్రారంభమయ్యే నాటికి గోదావరి ఘాట్ అభివృద్ధి పనులు భక్తులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు పూర్తిచేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఉన్నారు. బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి, పునరుద్ధరణ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. చిత్రకూట మండపం పరిసరాలు, గోశాల ప్రాంతాన్ని, అన్నదాన సత్రం, విస్టా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, మాడవీధులు, ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సూచించిన ప్రకారం, అలాగే దేవస్థానం ఆగమ శాస్త్ర పండితులు సూచించిన విధంగా ఆలయ అభివృద్ధి పనులను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. దేవస్థానం అభివృద్ధి పనులు అగ్రిమెంట్లో పేర్కొన్న గడువు ప్రకారం కాకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తయ్యేలా సంబంధిత కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన ఆదేశించారు. ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వార దర్శనం అభివృద్ధి పనులను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో భద్రాచలానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున ఉత్తర ద్వార దర్శనం ప్రాంతంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అన్నారు. భక్తుల రాకపోకలు సులభంగా ఉండేలా మార్గాలు, క్యూలైన్లు, పరిసరాల అభివృద్ధి, పారిశుద్ధ్య సదుపాయాలు తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాల నాటికి దేవస్థానంలో చేపడుతున్న అన్ని ప్రధాన అభివృద్ధి, పునరుద్ధరణ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆలయ పరిసరాల్లో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో



ఉండేలా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని తెలిపారు. ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక ప్రాధాన్యతకు ఎలాంటి భంగం కలగకుండా ఆగమ శాస్త్ర నిబంధనలు పాటిస్తూ నిర్మాణ పనులు కొనసాగించాలని సూచించారు. వచ్చే ఏడాది 2027 జూన్–జులై నెలలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న గోదావరి ఘాట్ల నిర్మాణ, అభివృద్ధి పనులను పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయడంతో పాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఐటీడీఏ ఈఈ మధుకర్, దేవస్థానం డీఈ రవీందర్ రావు, ఆర్కిటెక్చర్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ మెంబర్ గా ఎండి గఫార్ ఖాన్

**సత్తుపల్లి సెప్టెంబర్ 9 ( వుదయం ప్రతినిధి )**

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ మెంబర్గా ఎండి గఫార్ ఖాన్ స్థానం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా దంపతులకు ఎండి గఫార్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ



చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ చైర్ పర్సన్ రెహన బేగం తదితరులు ఉన్నారు.

## డీజే'లకు నో ఎంట్రీ.. నిబంధనలు దాటితే కటకటాలకే!

**ఎస్ఐ బండి మోహన్ బాబు**

**చిలుకూరు,సెప్టెంబర్,09:(వుదయం )**

మండలంలో శబ్ద కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ శాఖ కఠిన నిర్ణయం తీసుకుంది. డీజే ల వినియోగానికి అనుమతులు ఇచ్చేది లేదని చిలుకూరు ఎస్సై బండి మోహన్ బాబు ఖరాఖండిగా స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మండల పరిధిలోని డీజే యజమానులకు బుధవారం పోలీస్టేషన్లో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు, ఈ సందర్భంగా, ఎస్సై మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాల్లోనూ భాగంగా డీజేలను పూర్తిగా నిషేధిస్తున్నట్లు వెల్లడించారు. అపరిమితమైన శబ్దాల వల్ల వృద్ధులు, పసిపాపలు, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డీజే వలన ప్రాణా నష్టం జరుగుతుందని, అధిక సౌండ్ వినడం వలన మనుషుల చెవులలో కర్ణభేర్లు ఇబ్బంది జరిగి వినికిడి లోపాలు ఆంగ వైకల్యం సంభవిస్తుం



దని, డీజే నిర్వహించడానికి ప్రభుత్వ నుంచి ఎటువంటి పర్మిషన్ లేదని, నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా డీజేలు ఏర్పాటు చేస్తే సౌండ్ సిస్టమ్ను జప్తు చేయడంతో పాటు యజమానులు, నిర్వాహకులపై కఠిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలం వ్యాప్తంగా ఉన్న డీజే నిర్వహికుల ఐదుగురుపై బైండోవర్ కేసు నమోదు చేశామని తెలిపారు, ప్రశాంతమైన వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో, పోలీస్ సిబ్బంది, డీజే యజమానులు నిర్వాహకులు పాల్గొన్నారు,

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి: ఏఈఓ పద్మజ

**చండూరు, సెప్టెంబర్ 9(వుదయం):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు, సబ్సిడీలు పొందాలంటే రైతులందరూ తప్పనిసరిగా 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' పూర్తి చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) పద్మజ సూచించారు. మండలంలోని శిర్దేపల్లి రైతు వేదికలో బుధవారం రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ప్రభుత్వాలు అమలు చేసే ప్రతీ పథకం ఈ రిజిస్ట్రేషన్ ఆధారంగానే రైతులకు అందుతుందన్నారు. అర్హులైన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం,



ఆధార్తో లింకైన మొబైల్ ఫోన్ నంబర్తో సమీపంలోని 'మీ సేవ' కేంద్రాల్లో లేదా ఏఈఓను సంప్రదించి వెంటనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్లకు నోటీసుల పంపిణీలో జాప్యం.?

**అనంతగిరి సెప్టెంబర్ 9 వుదయం**

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు ఇంటింటికీ వెళ్లి నోటీసులు అందించాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అనంతగిరి మండలంలో కొందరు బూత్ స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పోతే పోతుంది.వాళ్లదే ఓటు మనదేం పోయింది అన్నట్టుగా కొందరి తీరు ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఓటర్ల జాబితా సవరణకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు అందించి, వారి వివరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే కొందరు అధికారులు క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.లెక్కల్లో మాత్రం నోటీసులు అందించినట్లు చెబుతున్నా క్షేత్రస్థాయిలో విచారణ జరిగిన నోటీసుల సంఖ్యను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి భిన్నంగా కనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. గడువు ముగిసేలోపు ప్రతి మ్యాపింగ్ కాని ఓటరుకు నోటీసు అందించి, వారి అభ్యంతరాలు, వివరాలను నమోదు చేయాల్సిన అవసరం ఉంది.ఎన్నికల ప్రక్రియలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఒక్క ఓటరు కూడా జాబితాలో నష్టపోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. నోటీసుల పంపిణీలో క్షేత్రస్థాయి వాస్తవాలకు, అధికారిక లెక్కలకు మధ్య వ్యత్యాసం ఎందుకు ఉందో ఉన్నతాధికారులు పరిశీలించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అడసర్ల పాడులో కొత్త రేషన్ కార్డులు పంపిణీ



**సత్తుపల్లి సెప్టెంబర్ 8 ( వుదయం ప్రతినిధి)**

వేంసూర్ మండల పరిధిలోని అడసర్ల పాడు గ్రామంలో బుధవారం జి పి ఓ అనూష ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కాస్ర చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ కాటేజమలారావు చేతులు మీదుగా లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అట్లూరి సత్యనారాయణరెడ్డి గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉపేంద్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తోలకాలపై చర్యలు తీసుకోండి



**దమ్మపేట మండల సర్పంచులు**

**దమ్మపేట సెప్టెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు 45 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి అధికారులు మరియు సర్పంచుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు తహసీల్దార్ గార్ల సమక్షంలో జరిగింది.సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు: సమావేశంలో పలువురు సర్పంచులు మాట్లాడుతూ, తమ గ్రామ పంచాయతీల పరిధిలో రాత్రి వేళల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని తెలిపారు. దీనివల్ల గ్రామాల్లో రహదారులు దెబ్బతింటున్నాయని, దీనిపై రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. అంకంపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గారు మాట్లాడుతూ, తమ గ్రామ పంచాయతీ పరిధిలో పశు వైద్యుడు (వెటరినరీ డాక్టర్ ) అందుబాటులో లేకపోవడం వల్ల సకాలంలో వైద్య సహాయం అందక మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామాల తరపున కూడా తక్షణమే పశు వైద్యుడిని నియమించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రాకపోయినా, కేంద్రాల నిర్వాహకులు పిల్లల బంధువులకు పాలు, గుడ్లు, బాలామృతం వంటి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లుగా కొందరు సర్పంచులు ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.పై అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీ, దమ్మపేట మండలం సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంత



**మునగాల, సెప్టెంబర్ 9 (వుదయం):**

మునగాల మండల కేంద్రంలోని స్మశాన వాటికలో ఉన్న బోర్వెల్ పక్కన భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంత నిర్మాణానికి బుధవారం గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. వర్షపు నీటిని వృథాగా బయటకు వెళ్లకుండా ఇంకుడు గుంత ద్వారా భూమిలోకి ఇంకేలా చేయడం వల్ల భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు. గ్రామంలో వర్షపు నీటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపడుతూ, భూగర్భ జలాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలు కూడా నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందికి మెగా వైద్య శిబిరం



- **ప్రారంభించిన ఎస్పీ నరసింహ**
- **580 మంది సిబ్బంది, వారి కుటుంబాలకు ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ**

**సూర్యాపేట జిల్లా సెప్టెంబర్ 9:(వుదయం ప్రతినిధి)**

పోలీసు సిబ్బంది ఆరోగ్య సంక్షేమంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆర్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హెల్త్‌పై హాస్పిటల్ మరియు సూర్యాపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సంయుక్త సహకారంతో గుండె సంబంధ, ఇతర ఆరోగ్య సమస్యలపై ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి పూర్తి రక్షణ కల్పించగలరని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో సిబ్బంది పని ఒత్తిడితో నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, అందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సూర్యాపేట పోలీస్ అంతా ఒక కుటుంబమని, హోంగార్డు నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరి యోగక్షేమాలపై శాఖ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచితంగా నాణ్యమైన సేవలు అందించిన ఆర్వీ, హెల్త్‌పై వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 580 మంది సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరసింహ చారి, హెల్త్‌పై హాస్పిటల్ డాక్టర్ చలపతిరావు, ఆర్వీ హాస్పిటల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ కుమార్, గైనకాలజీ డాక్టర్ ప్రియాంక, ఆర్థోపెడిక్ డాక్టర్ భరత్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సత్యం, ఎస్బీ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్ఐలు ప్రవీణ్ కుమార్, రాజశేఖర్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ఆర్ఎస్ఐలు సురేష్, అన్వర్, అఖిల్, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, సెక్రెటరీ కిరణ్, భవాని నర్సింగ్ హోం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

**దమ్మపేట సెప్టెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో ప్రముఖ కవి, సాహితీవేత్త, తెలంగాణ ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం శారద, డిప్యూటీ వార్డెన్ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అంగన్వాడి నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**చిలుకూరు, సెప్టెంబర్,09: ( వుదయం )**

మండల పరిధిలోని ఆచార్యుల గూడెం గ్రామంలో బుధవారం అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మీ బిక్షం మరియు స్థల దాతలు మహాదాత శ్రీ మైలారిశెట్టి చిన్న యలమందయ్య , ధర్మపత్ని శ్రీమతి జానకమ్మ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఈ యొక్క భవనా నికి 200 వందల గజాలు స్థలాన్ని దాతలుగా ఇచ్చినటువంటి చిన్నల మల్లయ్య జానకమ్మ లను అభినందించారు ఉదారంగా దానం చేయడం అభినందనీయం.కార్యక్రమంలో, గ్రామ, ఉపసర్పంచ్ నేమ్మాది వీరబాబు , 1వ వార్డు మెంబర్ అలవాల భాస్కర్, 3వ వార్డు మెంబర్ చింతరెడ్డి లక్ష్మారెడ్డి , 5వ వార్డు మెంబర్ వంగూరి కనకరత్నం సూర్యం, 8వ వార్డు మెంబర్ బొడ్డుపల్లి ధనలక్ష్మి లక్ష్మీనారాయణ , అంగన్వాడి సూపర్వైజర్ పొన్నం ఉపేంద్ర , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంబాబు , బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గట్టు వీరయ్య , గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

**అనంతగిరి సెప్టెంబర్ 9 వుదయం**

తెలంగాణా శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో 2026 సంక్రాంతి పండగ నుండి ప్రారంభం అయిన ప్రతి బుధవారం అన్నప్రసాద వితరణ ముప్పె ఐదవ (35) వారం అయిన బుధ వారం కోదాడ వాస్తవ్యులు పత్తి నరేందర్ ఖానాపురం వాస్తవ్యులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు – అంజలీ దంపతుల సహకారంతో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ,జగిని ప్రసాద్, గింజుపల్లి రఘు, చాపల శ్రీనివాసరావు,యత్తపు యశ్వంత్, బానోతు శివాజీ,దండు రమేష్, గరిడేపల్లి ఉపేందర్ , భక్తులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను కలంతో చాటిచెప్పిన కాళోజి

**ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు**

**మునగాల సెప్టెంబర్ 9 (వుదయం):**

మునగాల మండలం నారాయణగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, ప్రజాకవి, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాంపాటి వెంకట్ మాట్లాడుతూ.. కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా ప్రజల సమస్యలు, సామాజిక అసమానతలు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి అన్యాయాన్ని ప్రశ్నించిన మహోన్నత ప్రజాకవిగా కాళోజి చిరస్థాయిగా నిలిచిపో



యారని పేర్కొన్నారు. కాళోజి రచించిన 'నా గొడవ' వంటి రచనలు ప్రజల్లో చైతన్యాన్ని నింపాయని, సమాజంలోని అన్యాయాలను ప్రశ్నించే ధైర్యాన్ని ప్రజలకు అందించాయని తెలిపారు. కాళోజి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రజిత, వార్డు సభ్యులు కొమ్ము మధు, కొమ్ము నర్సింహారావు, గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

**మధిర, సెప్టెంబర్,9, వుదయం, ప్రతినిధి:**

మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ కవి, ప్రజాకవి, సాహితీవేత్త కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాళోజి సాహిత్య సేవలు, సామాజిక చైతన్యం,తెలంగాణ భాషా సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.కాళోజి రచనలు యువతలో సామాజిక స్పృహను, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.అరుణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్



ఆఫీసర్ డాక్టర్ పి.సుజాత, అధ్యాపకులు పి.లక్ష్మీనారాయణ, ఎస్.కె. ఇమ్రాన్,ఎస్. జ్యోతి శర్మ, ఎస్. పృధ్విరాజ్,టి.ఆదర్శ్ డాక్టర్ ఎం వి ఎన్ శర్మ తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు కాళోజి నారాయణరావు సేవలను స్మరించుకున్నారు.కాళోజి నారాయణరావు ఆశయాలను, సాహిత్య స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కార్యక్రమంలో వక్తలు సూచించారు.

## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి



**మునగాల, సెప్టెంబర్ 9 (వుదయం):**

మునగాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాకవి, తెలంగాణ స్ఫూర్తిప్రదాత కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన రచనలు, కవితలు, సామాజిక ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. తెలంగాణ ప్రజల సమస్యలను తన రచనల ద్వారా ఎత్తిచూపుతూ ప్రజల పక్షాన నిలిచిన మహోన్నత కవిగా కాళోజీ చిరస్మరణీయులని పేర్కొన్నారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, మానవతా విలువల కోసం కాళోజీ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజతో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జానకీనగర్లో రాత్రికి రాత్రే కోళ్లను ఎత్తుకెళ్తున్న దొంగలు

- **అదును చూసి పదును పెడుతున్న దొంగలు**
- **గ్రామంలో భద్రతపై ఆందోళన**

**చిలుకూరు, సెప్టెంబర్, 09: ( వుదయం )**

మండలంలోని జానకీనగర్ గ్రామంలో వరుసగా కోళ్ల దొంగతనాలు జరుగుతున్నాయనే ఆరోపణలు గ్రామస్థుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. రాత్రి సమయాల్లో ఇళ్ల పరిసరాలు, కోళ్ల షెడ్లను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు కోడి పుంజులు, భారీ కోళ్లను ఎత్తుకెళ్తున్నారని స్థానికులు వాపోతున్నారు. వరుస ఘటనలతో "అసలు దొంగలు ఎవరు?", ఇంతకాలంగా జరుగుతున్న దొంగతనాలకు అడ్డుకట్ట ఎప్పుడు? అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. కోళ్లను పెంచుకుని జీవనోపాధి పొందుతున్న కుటుంబాలకు ఈ దొంగతనాలు ఆర్థికంగా నష్టాన్ని కలిగిస్తున్నాయని వారు చెబుతున్నారు. సీసీ కెమెరాలు లేక.. పెట్రోలింగ్ కనిపించక గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో తగిన సీసీ కెమెరాల ఏర్పాటు లేకపోవడం, రాత్రి వేళల్లో పోలీసుల పెట్రోలింగ్ కనిపించకపోవడం వల్లే దొంగలు తమకు అనుకూలమైన



సమయాన్ని ఎంచుకుంటున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్రామంలో భద్రతా చర్యలు బలోపేతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని వరుస కోడి దొంగతనాలపై దృష్టి సారించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచడంతో పాటు, ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "కోళ్ల దొంగతనాలుగా మొదలైన సమస్య భవిష్యత్తులో మరింత పెద్ద దొంగతనాలకు దారితీయకముందే అధికారులు స్పందించాలి" అని జానకీనగర్ గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# చక్కని ఆరోగ్యం

## సాల్మొనెల్లా బ్యాక్టీరియా అంటే ఏమిటి..



సాల్మొనెల్లా అనే బ్యాక్టీరియా కలుషితమైన ఆహారం, నీరు, పెంపుడు జంతువులు, పక్షులు, సరీసృపాలు, అలాగే కలుషితమైన వస్తువులు, ఉపరితలాల ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది. ఆహారంతో వచ్చే అనారోగ్యాలకు కారణమయ్యే ముఖ్యమైన బ్యాక్టీరియాల్లో ఇది ఒకటి. మనం రోజువారీ జీవితంలో తాకే అనేక వస్తువులు, ఆహార పదార్థాలు, జంతువుల ద్వారా ఇది వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో, వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ఆహారాన్ని సురక్షితంగా నిర్వహించడం చాలా ముఖ్యం. తాజాగా అమెరికాలో సాల్మొనెల్లాతో సంబంధం ఉన్న 10 వ్యాప్తి ఘటనలను అధికారులు గుర్తించారు. వీటిలో జలపెనో మిరపకాయలు, ఇంటి వద్ద పెంచే పౌల్ట్రీ, గుడ్లు, మునగ ఆకుల పొడి, తాబేళ్లు, ఊసరవెల్లులు, గెక్కోలు, బియర్డ్డ్ డ్రాగన్స్ వంటి వివిధ వనరులు ఉన్నాయి. గత కొన్నేళ్లలో హోమ్ డెలివరీ భోజనాలు, డ్రై డాగ్ ఫుడ్, తర్బూజా, లోప్, కీరదోస, తరిగిన ఉల్లిపాయలు, అల్ఫాల్ఫా మొలకలు, తులసి, పిండి, పచ్చి కుకీ డో, చేపలు, మాంసం, చార్కుటరీ మాంసం, పిస్తా క్రీమ్, పీనట్ బటర్ వంటి ఆహార పదార్థాలతో కూడా సాల్మొనెల్లా వ్యాప్తి నమోదైంది. సాల్మొనెల్లా ప్రధానంగా మనుషులు, జంతువులు, పక్షులు, కీటకాల జీర్ణాశయాల్లో ఉంటుంది. ఇవి విసర్జించే మలంతో బ్యాక్టీరియా బయటకు వచ్చి, అది తాకిన ఆహారం, నీరు, మట్టి, వస్తువులు లేదా ఇతర ఉపరితలాలను కలుషితం చేస్తుంది. అనుకూల పరిస్థితుల్లో సాల్మొనెల్లా నీటిలో కొన్ని వారాల పాటు, మట్టి లేదా ఆహారంలో సంవత్సరాల పాటు జీవిస్తుంది. ఈ బ్యాక్టీరియా సాధారణంగా 35 నుంచి 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, తటస్థ ఆమ్లత్వం, అధిక తేమ ఉన్న పరిస్థితుల్లో వేగంగా పెరుగుతుంది. అయితే వివిధ పరిస్థితులకు తట్టుకునే సామర్థ్యం కూడా సాల్మొనెల్లాకు ఉంటుంది. తక్కువ ఉష్ణోగ్రతలు, అధిక లేదా తక్కువ ఆమ్లత్వం వంటి పరిస్థితుల్లో కూడా కొంతకాలం జీవించగలగడం వల్ల ఇది అనేక రకాల వాతావరణాల్లో, ఆహారాల్లో కనిపించే అవకాశం ఉంటుంది. సాల్మొనెల్లా మనుషులకు ప్రధానంగా ఫీకల్–ఓరల్ మార్గంలో సోకుతుంది. అంటే సోకిన మనిషి లేదా జంతువు మలంలో ఉన్న బ్యాక్టీరియా చేతులు, ఆహారం, నీరు లేదా ఇతర వస్తువుల ద్వారా మరో వ్యక్తి నోటికి చేరినప్పుడు ఇన్ఫెక్షన్ ఏర్పడుతుంది. సాల్మొనెల్లాలో 2,500కు పైగా రకాలను గుర్తించినప్పటికీ, వాటిలో సుమారు 100 రకాలు మాత్రమే మనుషుల్లో అనారోగ్యానికి కారణమవుతాయి. సాల్మొనెల్లా ఎంటెరిటిడిస్, సాల్మొనెల్లా టైఫిమ్యూరియం వంటి రకాలు ఎక్కువగా ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. సాల్మొనెల్లా సోకిన తర్వాత సాధారణంగా 8 నుంచి 72 గంటల్లో లక్షణాలు ప్రారంభమవుతాయి. ఎక్కువమందిలో ఇవి సుమారు 3 నుంచి 5 రోజుల పాటు కొనసాగుతాయి. తీవ్రమైన కడుపు నొప్పి లేదా మలబద్ధకంకాకుండా నీళ్లవిరేచనాలు, కొన్ని సార్లు మలంలో రక్తం లేదా శ్లేష్మం కనిపించడం సాధారణ లక్షణాలు. తలనొప్పి, వికారం, ఆకలి తగ్గడం వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఆహారం ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లకు మరింత సున్నితంగా ఉండే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వీరు కలుషితమైన ఆహారం, నీరు లేదా జంతువులతో సంబంధం ఉన్నప్పుడు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. సాల్మొనెల్లా ఇన్ఫెక్షన్‌ను నివారించడంలో చేతులు శుభ్రంగా కడుక్కోవడం మొదటి రక్షణ చర్య. టాయిలెట్ ఉపయోగించిన తర్వాత, తినే ముందు, ఆహారం తయారు చేసే ముందు, జంతువులను తాకిన తర్వాత లేదా వాటి మలాన్ని శుభ్రంచేసిన తర్వాత తప్పనిసరిగా చేతులు కడుక్కోవాలి. కలుషితమై ఉండే అవకాశం ఉన్న వస్తువులు లేదా ఉపరితలాలను తాకిన తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలి.

## శరీరంలో రెండో ప్రసరణ వ్యవస్థ ఇది..



మన శరీరంలో రక్త ప్రసరణ వ్యవస్థ అనగానే గుర్తుకు వచ్చేది గుండె, ధమనులు, సిరలు. ఇవి ఎంత ఆరోగ్యంగా ఉండాలో అందరికీ తెలిసిందే. అయితే వీటితోపాటు శరీరంలో నిశ్శబ్దంగా పనిచేసే మరో ముఖ్యమైన రవాణా వ్యవస్థ కూడా ఉంది. అదే లింఫాటిక్ వ్యవస్థ. శరీరంలోని ద్రవ సమతుల్యతను కాపాడటం, కొన్ని రకాల కొవ్వులను తరలించడం, రోగనిరోధక వ్యవస్థకు సహకరించడం వంటి కీలక విధులను ఇది నిర్వహిస్తుంది. అందుకే దీనిని శరీరంలోని రెండో ప్రసరణ వ్యవస్థగా కూడా పిలుస్తారు. రక్త ప్రసరణ వ్యవస్థకు గుండె ప్రధాన పంప్‌గా పనిచేస్తుంది. కానీ లింఫాటిక్ వ్యవస్థకు అలా నిరంతరం ద్రవాన్ని పంపించే ప్రత్యేకమైన కేంద్ర అవయవం ఉండదు. కండరాల కదలికలు, శ్వాస, రోజువారీ శారీరక చలనం వంటి వాటి ద్వారా లింఫ్ ద్రవం లింఫాటిక్ నాళాల్లో ముందుకు కదులుతుంది. అందుకే క్రమం తప్పకుండా శారీరకంగా చురుకుగా ఉండటం కేవలం బరువు నియంత్రణ లేదా ఫిట్‌నెస్‌కే కాకుండా లింఫాటిక్ వ్యవస్థ ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుంది. లింఫాటిక్ వ్యవస్థలో లింఫ్ ద్రవం, లింఫాటిక్ నాళాలు, లింఫ్ నోడ్స్‌తో పాటు ప్లీహం, థైమస్ వంటి అవయవాలు ఉంటాయి. శరీర కణజాలాల్లో పేరుకుపోయే అదనపు ద్రవాన్ని సేకరించి తిరిగి రక్తప్రవాహంలోకి చేర్చడం దీని ముఖ్యమైన పనుల్లో ఒకటి. అలాగే ఆహారం ద్వారా శరీరంలోకి వచ్చే కొన్ని రకాల కొవ్వులను తరలించడంలోనూ ఇది సహాయపడుతుంది. రోగనిరోధక వ్యవస్థలోనూ లింఫాటిక్ వ్యవస్థకు కీలక పాత్ర ఉంది. లింఫ్ నోడ్స్ ఒక రకమైన ఫిల్టర్‌లా పనిచేస్తూ హానికరమైన పదార్థాలు, కొన్ని బ్యాక్టీరియా, వైరస్‌లను గుర్తించడంలో రోగనిరోధక కణాలకు సహకరిస్తాయి. రక్తం శరీరంలోని రక్తనాళాల్లో నిరంతరం ప్రసరిస్తుంటే, లింఫ్ సాధారణంగా లింఫాటిక్ నాళాల ద్వారా ఒకే దిశలో కదులుతూ చివరకు తిరిగి రక్తప్రవాహంలో కలుస్తుంది. కణజాలాల్లోని అదనపు ద్రవాన్ని తొలగించడం, రోగనిరోధక కణాలను తరలించడం, కణాల నుంచి ఏర్పడే వ్యర్థాలు, అదనపు ద్రవాన్ని తొలగించడంలో కూడా ఈ వ్యవస్థ సహాయపడుతుంది. లింఫాటిక్ వ్యవస్థకు గుండెలాంటి కేంద్ర పంప్ లేకపోవడంతో శారీరక కదలికలు దీనికి ఎంతో ఉపయోగపడతాయి. మనం నడిచినప్పుడు, సైకిల్ తొక్కినప్పుడు, ఈత కొట్టినప్పుడు లేదా స్ట్రెచింగ్ చేసినప్పుడు కండరాలు కుచించుకుంటాయి. ఈ కండరాల కదలికలు లింఫ్ ద్రవాన్ని నాళాల ద్వారా ముందుకు కదిలించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా ఎక్కువసేపు కూర్చునే వారికి తరచూ లేచి కదలడం మంచి అలవాటు. శ్వాస కూడా లింఫ్ కదలికలో కొంత ముఖ్యపాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా డయాఫ్రాగ్మాటిక్ అంటే పొట్ట భాగం నుంచి లోతుగా శ్వాస తీసుకోవడం వల్ల ఛాతీ, పొత్తికడుపులో ఒత్తిడిలో మార్పులు ఏర్పడతాయి. ఇవి లింఫ్ ద్రవం కదలడానికి సహాయపడతాయి. ఇందుకోసం ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన శ్వాస వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదు. రోజువారీ జీవితంలో నెమ్మదిగా, లోతుగా శ్వాస తీసుకోవడం కూడా శారీరక చలనంతో పాటు ఉపయోగకరంగా ఉంటుంది.

## రోజువారీ ప్రోటీన్ల కోసం ప్రోటీన్ బార్‌లను రోజూ తినవచ్చా..

ఉదయం అల్పాహారంలో తగినంత ప్రోటీన్ తీసుకోవడం వల్ల శరీరానికి రోజంతా అవసరమైన శక్తి లభించడంతోపాటు ఆకలిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ప్రస్తుతం బిజీ జీవనశైలిలో త్వరగా తినేందుకు వీలుగా ప్రోటీన్ బార్లు చాలామంచి ఎంపికగా మారుతున్నాయి. ఒక్కో ప్రోటీన్ బార్‌లో సుమారు 25 నుంచి 30 గ్రాముల వరకు ప్రోటీన్ ఉంటుంది. అయితే వీటిని ప్రతిరోజూ అల్పాహారానికి ప్రత్యామ్నాయంగా తీసుకోవడం ఎంతవరకు మంచిదో తెలుసుకోవడం ముఖ్యం. అల్పాహారంలో ప్రోటీన్ తీసుకోవడం వల్ల కండరాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు జీర్ణక్రియ నెమ్మదిగా జరిగేలా చేసి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. దీంతో తరచూ ఆకలి వేయడం, ఉదయం వేళల్లో తీపి పదార్థాలు లేదా అనారోగ్యకరమైన స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి కూడా ప్రోటీన్‌తో కూడిన అల్పాహారం ఉపయోగకరంగా ఉంటుంది. ఉదయం సుమారు 30 గ్రాముల ప్రోటీన్ తీసుకోవడం వల్ల ఆకలిని నియంత్రించే హార్మోన్లపై ప్రభావం చూపిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఘ్రెలిన్, లెప్టిన్ వంటి హార్మోన్ల నియంత్రణకు ఇది సహాయపడుతుంది. ఫలితంగా ఉదయం అల్పాహారం తర్వాత ఎక్కువసేపు ఆకలి నియంత్రణలో ఉండటంతో పాటు మధ్యాహ్నానికి ముందు అనవసరంగా స్నాక్స్ తీసుకునే అవకాశం కూడా తగ్గుతుంది. అల్పాహారంలో తగినంత ప్రోటీన్ తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ, శోషణ నెమ్మదిగా జరిగేలా చేయడం ద్వారా రోజంతా స్థిరమైన శక్తిని అందించడంలో ఇది ఉపయోగపడుతుంది. రోజువారీ ప్రోటీన్‌ను మూడు ప్రధాన భోజనాల్లో సమానంగా పంచుకోవడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రోటీన్ శరీరంలోని కండరాల నిర్మాణం, నిర్వహణకు ఎంతో అవసరం. రోజంతా తగినంత ప్రోటీన్ అందడం వల్ల కండరాల ప్రోటీన్ సంశ్లేషణకు మద్దతు లభిస్తుంది. ముఖ్యంగా శారీరకంగా చురుకుగా ఉండేవారు, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేవారు తమ ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం అవసరం. ప్రోటీన్ బార్ ద్వారా 30 గ్రాముల ప్రోటీన్ శరీరానికి అందుతుంది. అయితే అదే మొత్తంలో ప్రోటీన్‌ను పోషక విలువలు కలిగిన సమతుల్య అల్పాహారం ద్వారా తీసుకోవడం మరింత మంచిదిగా పరిగణిస్తారు. ప్రోటీన్‌తో పాటు ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోబయోటిక్స్ వంటి ఇతర పోషకాలు కూడా శరీరానికి అవసరం. ఈ పోషకాలన్నీ కలిగిన అల్పాహారం కేవలం ప్రోటీన్ బార్ కంటే మెరుగైన పోషక విలువలను అందిస్తుంది. అయితే ప్రయాణాల్లో లేదా ఉదయం సమయం తక్కువగా ఉన్నప్పుడు ప్రోటీన్ బార్లు సౌకర్యవంతమైన ఎంపికగా ఉపయోగపడతాయి. చుట్టుపక్కల ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేని సందర్భాల్లో వీటిని తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. అయితే వీటిని ప్రతిరోజూ పూర్తి భోజనానికి ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం మంచిది కాదు. ప్రతి ప్రోటీన్ బార్ ఆరోగ్యకరమైనదే అని భావించకూడదు. కొన్ని ప్రోటీన్ బార్లలో అదనపు చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు, తక్కువ ఫైబర్, అధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలు ఉంటాయి. దీంతో బార్‌లో ప్రోటీన్ ఎక్కువగా ఉన్నప్పటికీ మొత్తం పోషక విలువ తగ్గే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని ఉత్పత్తుల్లో అధిక కేలరీలు ఉంటాయి. అందువల్ల ప్రోటీన్ బార్ కొనుగోలు చేసే ముందు దాని లేబుల్‌ను పరిశీలించడం ముఖ్యం. ఒక్కో బార్‌లో కనీసం 15 నుంచి 20 గ్రాముల ప్రోటీన్ ఉండటం, అదనపు చక్కెర తక్కువగా ఉండటం, ఫైబర్ అధికంగా ఉండటం, వీలైనంత వరకు సంపూర్ణ ఆహార పదార్థాలతో తయారై ఉండటం వంటి అంశాలను గమనించాలి. అలాగే మొత్తం కేలరీల పరిమాణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రోటీన్ బార్‌కు బదులుగా గుడ్లు, సంపూర్ణ ధాన్యాలతో చేసిన టోస్ట్, గ్రీక్ యోగర్ట్‌తోపాటు నట్స్, పనీర్, కూరగాయల చిల్లా, టోఫు స్క్రాంబుల్, పాలు–ఓట్స్‌తో పాటు విత్తనాలు వంటి అనేక పోషక విలువలు కలిగిన అల్పాహారాలను తీసుకోవచ్చు.



## బరువు తగ్గాలనుకునేవారికి ఉపయోగకరమైన వ్యాయామాలు ఇవే..

బరువు తగ్గాలనుకునే చాలామంది కార్డియో వ్యాయామాలపైనే ఎక్కువగా ఆధారపడుతుంటారు. వ్యాయామం చేస్తే చెమటలు పట్టాలి, శ్వాస వేగంగా తీసుకోవాలి, అప్పుడే కొవ్వు కరుగుతుందని చాలామంది భావిస్తారు. నిజానికి కార్డియో ద్వారా శరీరం కేలరీలను ఖర్చు చేస్తుంది. ఆహారం ద్వారా తీసుకునే కేలరీలను నియంత్రించడంతో పాటు వ్యాయామం చేస్తే బరువు తగ్గే ప్రక్రియకు సహాయపడుతుంది. అయితే అన్ని రకాల కార్డియో వ్యాయామాలు శరీరంపై ఒకే విధమైన ప్రభావాన్ని చూపించవు. వ్యాయామం తీవ్రత, కీళ్లపై పడే ఒత్తిడి, శరీరానికి అవసరమయ్యే రికవరీ సమయం, కొవ్వు తగ్గడంలో దాని ప్రభావం వంటి అంశాల్లో వీటి మధ్య తేడాలు ఉంటాయి. ప్రతి ఒక్కరికీ అత్యంత కఠినమైన వ్యాయామమే ఉత్తమమైనది కాదు. ఎక్కువ కాలం కొనసాగించగలిగే, శరీరంపై అధిక ఒత్తిడి కలిగించని వ్యాయామం బరువు తగ్గే ప్రయాణంలో మరింత ఉపయోగకరంగా ఉంటుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. వాకింగ్ కొవ్వు తగ్గించడానికి అత్యుత్తమ కార్డియో వ్యాయామాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇది కీళ్లపై తక్కువ ప్రభావం చూపుతుంది. ప్రత్యేకంగా రికవరీ సమయం కూడా పెద్దగా అవసరం ఉండదు. అంతేకాకుండా ఎక్కడైనా, ఎప్పుడైనా సులభంగా చేయగలగడం దీని ప్రధాన ప్రయోజనం. అధిక తీవ్రత కలిగిన కార్డియోతో పోలిస్తే వాకింగ్ ఆకలిని ఎక్కువగా పెంచదని వారు చెబుతున్నారు. అందువల్ల దీన్ని క్రమం తప్పకుండా కొనసాగించడం సులభం. వాకింగ్‌కు కొద్దిగా ఇన్‌క్లైన్ జోడిస్తే మరింత ప్రయోజనం ఉంటుంది. ట్రెడ్‌మిల్‌పై వంపు పెంచి నడవడం వల్ల హృదయ స్పందన రేటు, కేలరీల ఖర్చు పెరుగుతాయి. అదే సమయంలో పరుగు వంటి హై ఇంపాక్ట్ వ్యాయామాలతో పోలిస్తే మోకాళ్లు, చీలమండలపై పడే ఒత్తిడి తక్కువగా ఉంటుంది. ఇన్‌క్లైన్ వాకింగ్ గ్లూట్స్, కాళ్ల కండరాలను కూడా ఎక్కువగా పనిచేయిస్తుంది. అందుకే కొవ్వు తగ్గించుకోవాలనుకునేవారికి ఇది ప్రత్యేకంగా ఉపయోగపడుతుందని వారు చెబుతున్నారు. స్టెయిర్‌మాస్టర్ కూడా కొవ్వు తగ్గించడానికి సమర్థవంతమైన వ్యాయామం. తక్కువ సమయంలోనే ఎక్కువ కేలరీలను ఖర్చు చేయడంతోపాటు కాళ్ల కండరాలు, ముఖ్యంగా గ్లూట్స్‌పై మంచి ప్రభావం చూపుతుంది. జిమ్‌లో ఎక్కువ సమయం కేటాయించలేని వారికి ఇది ఉపయోగకరమైన కార్డియోగా పేర్కొంటున్నారు. 10 నుంచి 15 నిమిషాల వ్యాయామం కూడా మంచి ఫలితాన్ని ఇస్తుంది. స్విమ్మింగ్ విషయానికి వస్తే ఇది మొత్తం శరీరానికి వ్యాయామాన్ని అందించే తక్కువ ప్రభావం కలిగిన కార్డియో. కీళ్లపై ఎక్కువ ఒత్తిడి ఉండదు కాబట్టి యాక్టివ్ రికవరీకి కూడా ఇది అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా అధిక బరువు ఉన్నవారికి నడవడం అసౌకర్యంగా అనిపిస్తే స్విమ్మింగ్ మంచి ప్రత్యామ్నాయంగా ఉంటుంది. సైక్లింగ్ కూడా కీళ్లపై తక్కువ ప్రభావం చూపించే మంచి కార్డియో వ్యాయామం. ఎక్కువసేపు కొనసాగించడానికి అనుకూలంగా ఉండటంతో పాటు కాళ్ల కండరాల ఓర్పును పెంచడంలో సహాయపడుతుంది.



## వంటల్లో ఇంగువను తప్పనిసరిగా వేయాల్సిందే..

భారతీయ వంటకాలలో రుచితోపాటు జీర్ణక్రియకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. అందుకే తరతరాలుగా వంటల్లో కొన్ని సుగంధ ద్రవ్యాలు, ప్రత్యేకమైన వంట పద్ధతులను ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా పప్పులు, శనగలు, చిక్కుళ్లు వంటి ఆహార పదార్థాలు కొంతమందిలో గ్యాస్, కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని కలిగిస్తాయి. ఇలాంటి ఆహారాన్ని సులభంగా జీర్ణం చేసుకునేందుకు భారతీయ వంటగదిలో పాటించే సంప్రదాయ పద్ధతుల్లో ఇంగువ వాడకం కూడా ఒకటి. గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి జీర్ణ సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడుతుంటాయి. పప్పులు, బీన్స్, కందులు, కొన్ని రకాల కూరగాయలు తిన్న తర్వాత కొందరిలో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. అయితే వీటిలో ఫైబర్, ప్రోటీన్, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, సరిగ్గా తయారు చేయకపోతే కొంతమందికి జీర్ణం కావడం కష్టంగా ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో ఇంగువ ఉపయోగపడే అవకాశం ఉంటుందని సంప్రదాయ వంట విధానాలు సూచిస్తున్నాయి. ఆహారంలో కొద్దిగా ఇంగువను కలపడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం, పొత్తికడుపులో అసౌకర్యం వంటి సమస్యలు కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే పప్పులు, బీన్స్, కందులు వంటి ఆహార పదార్థాలను వండేటప్పుడు ఇంగువను ఉపయోగించే అలవాటు భారతీయ వంటల్లో చాలాకాలంగా ఉంది. ఇంగువలోని కొన్ని సమ్మేళనాలు జీర్ణక్రియకు సంబంధించిన ఎంజైమ్‌ల కార్యకలాపాలను ప్రేరేపిస్తాయని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ప్యాంక్రియాటిక్ అమైలేజ్, లైపేజ్ వంటి జీర్ణ ఎంజైమ్‌లపై ఇవి ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. అందువల్ల ఇంగువ కేవలం ఆహారానికి ప్రత్యేకమైన రుచిని, వాసనను అందించడమే కాకుండా జీర్ణక్రియకు కూడా తోడ్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే జీర్ణక్రియకు ఉపయోగపడే సంప్రదాయ పదార్థం ఇంగువ ఒక్కటే కాదు. ఆహారాన్ని నానబెట్టడం, మొలకెత్తించడం, పులియబెట్టడం, నెమ్మదిగా ఉడికించడం వంటి సంప్రదాయ వంట పద్ధతులు కూడా కొన్ని ఆహార పదార్థాలను సులభంగా జీర్ణం అయ్యేలా చేయడంలో సహాయపడతాయి. ఈ పద్ధతులు ఆహారంలోని నిర్మాణాన్ని మార్చడంతో పాటు జీర్ణక్రియకు ఆటంకం కలిగించే కొన్ని సమ్మేళనాలను తగ్గించి, పోషకాలు శరీరానికి అందుబాటులోకి రావడానికి సహాయపడే అవకాశం ఉంటుంది. బ్రోకలీ, క్యాబేజీ, కాలే, కాలీఫ్లవర్, శనగలు, రాజ్మా వంటి ఆహార పదార్థాలను వండేటప్పుడు కూడా ఇలాంటి సంప్రదాయ పద్ధతులను ఉపయోగించవచ్చు. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం కలిగించే అవకాశం ఉన్న ఆహార పదార్థాలను సరైన విధంగా సిద్ధం చేసి వండడం వల్ల జీర్ణక్రియకు మేలు కలుగుతుంది.




## వాతావరణం మారినప్పుడే చిన్నారులకు దగ్గు, జలుబు వస్తాయి..



ఒక సీజన్ నుంచి మరో సీజన్‌కు మారుతున్న సమయంలో పిల్లలు తరచూ జలుబు, దగ్గు, జ్వరం లేదా జీర్ణాశయ సంబంధిత ఇన్ఫెక్షన్ల బారిన పడటం సాధారణంగా కనిపిస్తుంది. వాతావరణం మారడం వల్లే పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని చాలామంది భావిస్తారు. అయితే వాస్తవానికి వాతావరణ మార్పు ఒక్కటే కారణం కాదు. ఉష్ణోగ్రత, తేమ, గాలి ప్రసరణ, రోజువారీ అలవాట్లలో మార్పులు, ఇతరులతో సన్నిహితంగా ఉండటం వంటి అనేక అంశాలు కలిసి ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందే అవకాశాన్ని పెంచుతాయి. వాతావరణం నేరుగా చాలా వరకు ఇన్ఫెక్షన్లను కలిగించదు. అయితే సీజన్ మారినప్పుడు ఉష్ణోగ్రత, తేమ, వెంటిలేషన్, పిల్లల రోజువారీ కార్యకలాపాల్లో మార్పులు వస్తాయి. వీటి కారణంగా కొన్ని వైరస్‌లు ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాప్తి చెందే పరిస్థితులు ఏర్పడతాయి. ముఖ్యంగా పాఠశాలలు, ఇళ్లు, ఆటస్థలాల్లో పిల్లలు తోటి పిల్లలు, సోదరులు, స్నేహితులతో సన్నిహితంగా ఉండటం వల్ల ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వర్షాలు లేదా చలి మొదలైనప్పుడు పిల్లలు ఎక్కువసేపు ఇంట్లోనే ఉండటం వల్ల ఒకరితో ఒకరికి దగ్గరి సంబంధం పెరుగుతుంది. తరగతి గదులు లేదా ఇళ్లలో కిటికీలు మూసి ఉంచడం వల్ల గాలి ప్రసరణ తగ్గుతుంది. ఇలాంటి రద్దీ ప్రదేశాల్లో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందడం సులభమవుతుంది. అలాగే ఉష్ణోగ్రత, తేమలో మార్పులు కొన్ని శ్వాసకోశ వైరస్‌ల జీవనం, వ్యాప్తిపై ప్రభావం చూపుతాయి. సీజన్ మార్పుతో పిల్లల నిద్ర, బయట ఆడుకునే సమయం, నీరు తాగే అలవాటు, ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు వస్తాయి. పిల్లలు పెద్దల కంటే సాధారణ జలుబుకు ఎక్కువగా గురవుతుంటారు. సాధారణ జలుబు లక్షణాలకు వందల రకాల వైరస్‌లు కారణమవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, సీజనల్ ఫ్లూ వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది సుమారు 100 కోట్ల కేసులు నమోదవుతుండగా, వాటిలో 30 నుంచి 50 లక్షల కేసులు తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తున్నాయి. భారత్‌లోముఖ్యంగా వర్షాకాలం పిల్లల ఆరోగ్యానికి కొన్ని అదనపు సవాళ్లను తీసుకువస్తుంది. ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పాటు జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఇన్ఫెక్షన్ల ప్రమాదం కూడా పెరుగుతుంది. అయితే వర్షం పడటం వల్లనే పిల్లలకు అనారోగ్యం వస్తుందని భావించడం సరికాదు.

## వేగస్ నాడిని ఉత్తేజ పరిచే అధునాతన పరికరాలు..

నేటి వేగవంతమైన జీవనశైలిలో దీర్ఘకాలిక ఒత్తిడి చాలామందికి నిత్య జీవితంలో భాగమైపోయింది. నిరంతరం వచ్చే నోటిఫికేషన్లు, పని ఒత్తిడి, నిద్రలేమి, శారీరక అలసట వంటి కారణాలతో నాడీ వ్యవస్థ ఎప్పుడూ అప్రమత్త స్థితిలోనే ఉండే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ఒత్తిడిని తగ్గించేందుకు కొత్త రకం ధరించగలిగే పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయి. ట్రాన్స్‌క్యూటేనియస్ వేగస్ నర్వ్ స్టిమ్యులేషన్ (టీవీఎన్ఎస్) పరికరాలు చర్మం ద్వారా వేగస్ నాడిని స్వల్ప విద్యుత్ లేదా ఇతర పల్స్‌లతో ఉత్తేజపరిచేలా రూపొందించారు. అయితే ఇవి నిజంగానే దీర్ఘకాలిక ఒత్తిడిని నియంత్రించగలవా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వేగస్ నర్వ్ మన శరీరంలోని కీలక నాడుల్లో ఒకటి. ఇది మెదడు కాండం నుంచి మెడ, గుండె, ఊపిరితిత్తులు, జీర్ణవ్యవస్థ వరకు విస్తరించి ఉంటుంది. శరీరంలోని అంతర్గత పరిస్థితుల గురించి మెదడుకు సమాచారాన్ని అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నాడిని ఉత్తేజపరిచినప్పుడు గుండె వేగం తగ్గడం, శ్వాస నెమ్మదించడం, శరీరంలో అధిక వాపును తగ్గించే ప్రక్రియలు ప్రేరేపించడం వంటి మార్పులు చోటుచేసుకుంటాయి. అలాగే శరీరం సురక్షిత స్థితిలో ఉందనే సంకేతాలను మెదడుకు పంపడంలోనూ ఇది సహాయపడుతుంది. గతంలో వేగస్ నర్వ్ స్టిమ్యులేషన్ కోసం శస్త్రచికిత్స ద్వారా శరీరంలో పరికరాన్ని అమర్చాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు శస్త్రచికిత్స అవసరం లేకుండా చర్మం మీద నుంచే వేగస్ నాడి పరిధిలోని శాఖలను ఉత్తేజపరిచే ధరించగలిగే పరికరాలు అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా చెవి లోపలి భాగంలోని ట్రాగస్ ప్రాంతం లేదా మెడ పక్క భాగాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేసే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరికరాలను కొన్ని కంపెనీలు తక్షణ ఒత్తిడి నివారణ సాధనాలుగా ప్రచారం చేస్తున్నప్పటికీ, శాస్త్రీయ పరిశోధనలు మాత్రం మరింత జాగ్రత్తగా స్పందిస్తున్నాయి. నాన్–ఇన్వేసివ్ వేగస్ నర్వ్ స్టిమ్యులేషన్ స్వయంచాలక నాడీ వ్యవస్థ పనితీరులో మార్పులు తీసుకురావడంతోపాటు మానసిక ఒత్తిడి, ఆందోళన, శారీరకంగా అనుభవించే ఒత్తిడి లక్షణాలను గణనీయంగా తగ్గిస్తుందని గుర్తించారు.



## మరిన్ని దేశాలకు యూపీఐని విస్తరించాలి

డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐకున్న ప్రపంచ స్థాయి పరిధిని పెంచాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫిన్‌టెక్ రంగానికి పిలుపునిచ్చారు. ఇక్కడ ప్రారంభమైన 7వ గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ సదస్సులో ఆయన పాల్గొని, ప్రసంగించారు. విదేశాల్లో స్థానిక చెల్లింపుల వ్యవస్థలతో యూపీఐని అనుసంధానించడం ద్వారా ప్రవాస భారతీయుల (ఎన్నారైల)కు విదేశీ నగదు బదిలీ ఖర్చులను తగ్గించాలని కోరారు. ప్రస్తుతం సింగపూర్ సహా 11 దేశాల్లో యూపీఐ సేవలు విజయవంతంగా లభిస్తున్నాయన్నారు.




# 800 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్



దేశీయ మార్కెట్ సూచీలు బుధవారం భారీ నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడంతో ముడి చమురు ధరలు భగ్గుమన్నాయి. 100 డాలర్ల మార్కు దాటడం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడింది. ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. దీంతో సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 203 పాయింట్లు కోల్పోయింది. సెన్సెక్స్ ఉదయం 75,216.22 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,577.58) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే ఊగిసలాడిన సూచీ.. చివరికి 813.35 పాయింట్లు పతనమై 74,764.23 వద్ద ముగిసింది. నిఫ్టీ 203.60 పాయింట్లు కోల్పోయి 23,431.50 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.11గా ఉంది. సెన్సెక్స్ 30లో హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా నష్టాలను చవిచూశాయి. అదానీపోర్ట్స్, టాటాస్టీల్, ట్రెంట్, ఎన్‌టీపీసీ, ఏషియన్ పెయింట్స్, పవర్ గ్రిడ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 100.60 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్స్ ధర 4,391.07 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఒకే రోజు ఆరు IPOలు ఎంట్రీ



దలాల్ స్ట్రీట్‌లో సందడి చేసేందుకు బుధవారం ఆరు మెయిన్ బోర్డు ఐపీఓలు ఎంట్రీ ఇచ్చాయి. సెప్టెంబర్ 9న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 11న ముగియనున్నాయి. మణిపాల్ పేమెంట్ అండ్ ఐడెంటిటీ సొల్యూషన్స్, రెంట్‌మోజో వంటి పలు కంపెనీల ఐపీఓలు ఉన్నాయి. వివరాలు పరిశీలిస్తే.. ఆన్‌లైన్ ఫర్నిచర్ అండ్ గృహోపకరణాల రెంటల్ ప్లాట్‌ఫాం రెంట్‌మోజో రూ.1,256 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో ఐపీఓకు వచ్చింది. రూ.150 కోట్ల తాజా షేర్లు, రూ.1,106 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు ఉన్నాయి. ధరల శ్రేణి రూ.384–404గా కంపెనీ నిర్ణయించింది. 93.08 లక్షల ఈక్విటీ షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయించింది. కంపెనీ షేర్లు సెప్టెంబర్ 17న స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ కానున్నాయి. మణిపాల్ పేమెంట్ అండ్ ఐడెంటిటీ సొల్యూషన్స్ రూ.805 కోట్ల నిధుల సమీకరణతో పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ధరల శ్రేణి రూ.322–339గా నిర్ణయించింది. ఇందులో రూ.320 కోట్ల తాజా షేర్లు, రూ.485 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు. కరమ్‌తారా ఇంజినీరింగ్ రూ.875 కోట్ల నిధులను ఐపీఓ ద్వారా సమీకరించనుంది. రూ.675 కోట్ల తాజా షేర్లు, రూ.200 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు ఉన్నాయి. ధరల శ్రేణి రూ.241–254 కంపెనీ నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం కేటాయించింది. కనీసం 59 షేర్లు (లాట్ సైజ్) కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గరిష్ఠంగా ప్రైస్ బ్యాండ్ వద్ద రూ.14,986తో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ఆర్సిల్ రూ.733 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ఒక్కో షేరు ధర రూ.132–139గా నిర్ణయించింది. 5.27 కోట్ల ఈక్విటీ షేర్లను పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తున్నారు. కంపెనీ షేర్లు సెప్టెంబర్ 17న స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ కానున్నాయి. రిటెయిల్ ఇన్వెస్టర్లు గరిష్ఠ ప్రైస్ బ్యాండ్ రూ.14,873 వద్ద కనీసం 107 షేర్లు (లాట్ సైజ్) కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఎల్‌సీసీ ప్రాజెక్ట్స్ రూ.427 కోట్ల నిధులను ఐపీఓ ద్వారా సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.139–146గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు. రిటెయిల్ ఇన్వెస్టర్లకు 35 శాతం కేటాయించారు. స్టీమ్‌హౌస్ ఇండియా రూ.414 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో ఐపీఓకు వచ్చింది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు. ధరల శ్రేణి రూ.77–81గా కంపెనీ నిర్ణయించింది. లాట్ సైజ్ 185 షేర్లు, గరిష్ఠ ప్రైస్ బ్యాండ్ రూ.14,985 వద్ద పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. రిటెయిల్ ఇన్వెస్టర్లకు 35 శాతం షేర్లను కేటాయించింది.

# ఉద్యోగులకు ఉబర్ షాక్..




అమెరికాకు చెందిన ప్రముఖ క్యాబ్ సేవల సంస్థ ఉబర్ టెక్నాలజీస్ ఇటీవల ఉద్యోగాల కోత చేపట్టగా.. తాజాగా తమ వర్క్ ఫ్రమ్ హోం (WFH) నిబంధనలను మరింత కఠినతరం చేసింది. ఇటీవల గ్లోబల్ సిబ్బందిలో దాదాపు 10 శాతం మందిని తొలగించడంతో.. దాదాపు 3,300 మంది కార్పొరేట్ ఉద్యోగులపై వేటు పడింది. తాజాగా కేవలం 1 శాతం మంది ఉద్యోగులకే పూర్తి స్థాయి వర్క్ ఫ్రమ్ హోం సదుపాయం కల్పిస్తామని కంపెనీ స్పష్టం చేసింది. ఉద్యోగులు వారానికి కనీసం 3 రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు హాజరుకావాల్సి ఉంటుంది. ప్రస్తుతం రిమోట్ వర్క్ చేస్తున్న ఉద్యోగులు, తమ బృందాలతో కలిసి పనిచేయడానికి వీలుగా ఆయా ప్రాంతాలకు రీలోకేట్ కావాలని కంపెనీ సీఈవో దారా ఖోస్రోషాహి సిబ్బందికి ఇ–మెయిల్ పంపారు. ఉద్యోగుల కోసం న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కోలలో ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేశారు. మేనేజర్లు, వారి కింద పనిచేసే సిబ్బంది ఒకే ప్రాంతంలో ఉండాలని కంపెనీ భావిస్తోంది. మేనేజ్‌మెంట్‌లో అనవసరమైన లేయర్లను తొలగించడంతో పాటు రైడ్ షేరింగ్, డెలివరీ, రోబోట్యాక్సీ వ్యాపారాల్లో పెట్టుబడులను సమీక్షించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ పేర్కొంది. కార్పొరేట్ ఉద్యోగులకే ఇది వర్తిస్తుంది. డ్రైవర్లు, ఇతర సిబ్బందిపై ఎలాంటి ప్రభావం ఉండదు.

# ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లోనే అధికం



దేశంలో ఉద్యోగ నియామకాల విషయంలో హైదరాబాద్ సరికొత్త రికార్డు సృష్టించింది. దేశంలోని ఇతర పెద్ద మెట్రో నగరాలన్నింటినీ వెనక్కి నెట్టి, నియామకాల వృద్ధిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. గతేడాది ఆగస్టుతో పోలిస్తే ఈసారి హైదరాబాద్‌లో నియామకాలు 23% మేర పెరిగాయి. దేశీయ నియామక మార్కెట్ సరళిని అంచనా వేస్తూ నౌకరీ.కామ్ విడుదల చేసిన జాబ్‌స్పీక్ ఇండెక్స్ నివేదిక ఈ అంశాలను వెల్లడించింది.

దేశవ్యాప్తంగా కార్యాలయ ఉద్యోగాల మార్కెట్‌లో స్పష్టమైన పురోగతి కనిపించింది. ఆగస్టులో వార్షిక ప్రాతిపదికన 14 శాతం వృద్ధి నమోదైంది. గతేడాది ఇదే నెలలో 2,664 పాయింట్లుగా ఉన్న నౌకరీ జాబ్‌స్పీక్ సూచీ ఈసారి 3,028 పాయింట్లకు పెరిగింది. ఐటీతోపాటు, ఐటీయేతర రంగాల్లోనూ, అన్ని స్థాయిల అనుభవజ్ఞుల విభాగాల్లోనూ నియామకాలు పెరగడం విశేషం. ఈ నియామకాల ధోరణిని పండగల సీజన్ మార్పుతో ముడిపెట్టి చూడాలని విశ్లేషకులు భావిస్తున్నారు. గతేడాది పండగల సీజన్ ఆగస్టులోనే ప్రారంభం కాగా, ఈసారి అది సెప్టెంబరుకు మారడం నియామకాల గణాంకాలపై ప్రభావం చూపింది. పండగల త్రైమాసికం పూర్తయితేనే మార్కెట్ అసలైన పురోగతిపై మరింత స్పష్టత వస్తుందని ఇన్ఫో ఎడ్జ్ (ఇండియా) లిమిటెడ్ ఎండీ, సీఈఓ హితేష్ ఒబెరాయ్ వివరించారు. వివిధ రంగాల వారీగా విశ్లేషిస్తే.. వాహన విభాగంలో నియామకాలు 19% వృద్ధితో ముందంజలో నిలిచింది. ఆరోగ్య సేవలు 16%, రిటెయిల్ విభాగం 15 శాతంతో మెరుగైన ప్రదర్శన చేశాయి. బీమాలో 12%, సాఫ్ట్‌వేర్‌లో 11% కొత్త అవకాశాలు లభించాయి. బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ రంగాలు చెరో 10 % వృద్ధిని నమోదు చేయగా.. బీపీఓ / ఐటీఈఎస్, చమురు–గ్యాస్, స్థిరాస్తి రంగాలు 8% చొప్పున వృద్ధి చెందాయి. ఫార్మా, బయోటెక్ రంగాలు గతేడాది స్థాయిలోనే స్థిరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు, పర్యాటక–ఆతిథ్యంలో 4%, విద్యా రంగంలో 8% చొప్పున నియామకాలు తగ్గాయి.

ఉద్యోగ మార్కెట్‌లో అనుభవం ఉన్న వారి కోసమే సంస్థలు ఎక్కువగా చూస్తున్నాయి. కొత్తగా ఉద్యోగాన్ని ప్రారంభించే ఫ్రెషర్ల నియామకాల్లో 15 శాతం వృద్ధి నమోదైంది. 4 – 7 ఏళ్ల అనుభవం ఉన్న వారి విభాగంలో 10%; 8–12 ఏళ్ల విభాగంలో 16%; 13 నుంచి 16 ఏళ్ల అనువజ్ఞులకు 18 %, 16 ఏళ్లకు పైబడిన సీనియర్లకు 13% చొప్పున కొత్త అవకాశాలు లభించాయి. నగరాల వారీగా చూస్తే హైదరాబాద్ తర్వాతి స్థానాల్లో కోల్‌కతా 22%, చెన్నై 20 శాతంతో వృద్ధిని సాధించాయి. ఐటీ ప్రధాన కేంద్రాలైన బెంగళూరు, పుణె నగరాలు 14% చొప్పున వృద్ధి సాధించగా, దిల్లీ ఎన్‌సీఆర్ 10%, ముంబయి 7% చొప్పున నియామకాలను పెంచుకున్నాయి. రెండో శ్రేణి నగరాల్లో ఒడిశా రాజధాని భువనేశ్వర్ 32% నియామకాల వృద్ధితో దూసుకుపోయింది. రాయ్‌పూర్ 23%, సూరత్ 21%, రాంచీ 19 శాతంతో మెరుగైన వృద్ధిని నమోదు చేశాయి. అక్టోబరు–డిసెంబరు త్రైమాసికంలో ఉద్యోగ నియామకాల విషయంలో భారత్ ప్రపంచంలోనే తొలి స్థానంలో నిలిచింది.






## భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు

ప్రపంచ పారా ఆర్చరీ సిరీస్ స్టేజ్–3 టోర్నీలో భారత్ పతకాల పంట పండించుకుంటోంది. మంగళవారం రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్యం ఆతిథ్య దేశం ఖాతాలో చేరాయి. పురుషుల కాంపౌండ్ టీమ్ విభాగంలో తోమన్ కుమార్–శ్యామ్ సుందర్ స్వామిలతో కూడిన భారత జట్టు ఫైనల్లో 152–139తో ఇరాక్ (అబ్బాస్, అన్వర్)ను ఓడించి పసిడి గెలిచింది. పురుషుల రికర్వ్ టీమ్ తుది పోరులో భారత్ (హర్వీందర్ సింగ్, విజయ్) 6–2తో స్లొవేకియా (డేవిడ్ ఇవాన్, డెన్నిస్ ఇవాన్)పై గెలిచి స్వర్ణాన్ని సొంతం చేసుకుంది. మహిళల రికర్వ్ టీమ్ ఫైనల్లో భావన–పూజలతో కూడిన భారత జట్టు 0–6తో చైనా (లియాంగ్, చెన్) చేతిలో ఓడింది. డబ్ల్యూ–1 మిక్స్‌డ్ టీమ్ తుది పోరులో భారత్ (స్వాతి–అదిల్ మహ్మద్) 1–5తో చెకియా (మునిలోవా, దేవిద్)కు తలొంచింది. డబ్ల్యూ–1 మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో స్వాతి 6–2తో క్రటోవా (రష్యా)పై గెలిచి కాంస్యం సొంతం చేసుకుంది.

# ఇండియా - A జట్టులో హార్దిక్ పాండ్య.. కానీ ఓ షరతు!

గాయం కారణంగా దాదాపు ఆరు నెలలపాటు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న హార్దిక్ పాండ్య పునరాగమనం చేసేందుకు సిద్ధమవుతున్నాడు. ఆసియా గేమ్స్‌లో ఆడతాడని భావించినా.. ఫిట్‌నెస్ సాధించకపోవడంతో ఎంపిక కాలేదు. ఇక వచ్చే నెలలో న్యూజిలాండ్ పర్యటనకు




సిద్ధమయ్యేందుకు హార్దిక్ పాండ్యకు బీసీసీఐ అవకాశం కల్పించింది. ఆస్ట్రేలియా–ఏ జట్టుతో భారత–ఏ టీమ్ రెండు మల్టీడే మ్యాచులు, మూడు వన్డేలను ఆడనుంది. ఆ సిరీస్‌ల కోసం తాజాగా భారత ఏ స్క్వాడ్‌లను సెలక్షన్ కమిటీ ప్రకటించింది. ఇందులో హార్దిక్ కు ఛాన్స్ ఇచ్చినా.. ఓ షరతు విధించింది. ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటేనే తుది జట్టులో ఆడే అవకాశం కల్పిస్తామని స్పష్టం చేసింది.

ఆసీస్–ఎ జట్టుతో మల్టీడే మ్యాచులకు భారత్ Aను దేవదత్ పడిక్కల్ నడిపిస్తాడు. అతడికి డిప్యూటీగా సాయి సుదర్శన్‌ను సెలక్షన్ కమిటీ నియమించింది. ఇక వన్డేలకు రుతురాజ్ గైక్వాడ్ సారథి కాగా.. దేవదత్ పడిక్కల్ వైస్ కెప్టెన్. తెలుగు కుర్రాడు షేక్ రషీద్‌కూ అవకాశం వరించింది.

మల్టీ డే మ్యాచులు: అమన్ మోఖడే, ఆయుష్ పాండే, దేవదత్ పడిక్కల్ (కెప్టెన్), సాయి సుదర్శన్ (వైస్ కెప్టెన్), యశ్ రాథోడ్, షేక్ రషీద్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్), షమ్స్ ములాని, తనుష్ కొటియన్, తుషార్ దేశ్‌పాండే, అన్షుల్ కాంబోజ్, ప్రఫుల్ హింగే, జగదీశన్ (వికెట్ కీపర్), నచికేత్ భుటె, విజయ్‌కుమార్ వైశాఖ్

సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 25 వరకు తొలి మల్టీడే మ్యాచ్, సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 2 వరకు రెండో మల్టీడే మ్యాచ్

వన్డేలు: ప్రియాంశ్ ఆర్య, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ (వైస్ కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), రజత్ పాటీదార్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్), నిషాంత్ సింధు, విప్రాజ్ నిగమ్, అర్షిన్ కులకర్ణి, అర్షద్ ఖాన్, నమన్ ధిర్, హార్దిక్ పాండ్య★, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్), గుర్జప్‌నీత్ సింగ్, యశ్ ఠాకూర్

అక్టోబర్ 6న తొలి వన్డే, అక్టోబర్ 9న రెండో వన్డే, అక్టోబర్ 11న మూడో వన్డే,

అన్ని మ్యాచులూ పుదుచ్చేరి వేదికగా జరుగుతాయి.

# యూఎస్ ఓపెన్‌లో మరో సంచలనం..



డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కార్లోస్ అల్కరాస్‌కు యూఎస్ ఓపెన్‌లో చుక్కెదురైంది. ఐదు సెట్లపాటు హోరాహోరీగా సాగిన క్వార్టర్ ఫైనల్‌లో అల్కరాస్ ఓడిపోయాడు. గాయం నుంచి కోలుకుని గ్రాండ్‌స్లామ్ టైటిల్ బరిలోకి దిగిన ఈ వరల్డ్ నంబర్ 2 ప్లేయర్‌ను అమెరికాకు చెందిన కుర్రాడు బెన్ షెల్టన్ మట్టికరిపించాడు. దాదాపు నాలుగున్నర గంటలపాటు ఈ మ్యాచ్ సాగింది. చివరికి షెల్టన్ 6–7, 6–1, 6–3, 1–6, 7–6 (10/7) తేడాతో అల్కరాస్‌పై విజయం సాధించాడు. గాయం నుంచి కోలుకుని వచ్చాక అల్కరాస్ (Carlos Alcaraz) మునుపటిలా ఆడలేకపోయాడు. క్వార్టర్ ఫైనల్‌లో తొలి సెట్‌లోనే ఓటమి నుంచి కాస్తలో తప్పించుకున్నాడు. చివరికి ఎలాగోలా 7–6 (7/5)తేడాతో గెలిచాడు. కానీ, ఆ తర్వాత వరుసగా రెండు సెట్లు కోల్పోయాడు. షెల్టన్ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. కానీ, నాలుగో సెట్‌ను సొంతం చేసుకుని మళ్లీ రేసులోకి వచ్చిన అల్కరాస్‌కు ఐదో సెట్‌లోనూ కఠిన సవాల్ తప్పలేదు. చివరి వరకూ పోరాడినా ఓటమి ఎదురైంది. కోర్టులో చురుగ్గా ఉండే అల్కరాస్ ఈసారి మాత్రం చాలా ఇబ్బంది పడ్డాడు. ఇప్పుడీ విజయంతో షెల్టన్ సెమీస్‌లో టియాఫోను ఢీకొట్టనున్నాడు. ఫిట్‌నెస్ కారణంగా యానిక్ సినర్ యూఎస్ ఓపెన్ బరిలోకి దిగలేదు. ఇప్పటికే నొవాక్ జకోవిచ్ తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టాడు. ఇప్పుడు మరో ఛాంపియన్ అల్కరాస్ నిష్క్రమించాడు.

# దులీప్ ట్రోఫీ ఫైనల్.. తిలక్ సెంచరీ మిస్.. ఈస్ట్‌జోన్‌కు భారీ లీడ్

దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో ఈస్ట్ జోన్ పట్టుబిగించింది. సౌత్ జోన్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 336 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో 372 పరుగుల మొదటి ఇన్నింగ్స్ లీడ్‌ను సాధించింది. దీంతో సౌత్ జోన్ ఫాలో ఆన్‌లో పడింది. సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ (99: 211 బంతుల్లో 9 ఫోర్లు) త్రుటిలో సెంచరీని చేజార్చుకున్నాడు. చివరి వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు. రిటర్న్ క్యాచ్‌తో తిలక్‌ను కౌనైన్ ఖురైషి ఔట్ చేశాడు. ఓవర్ నైట్ 242/6 స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సౌత్ జోన్ ఇన్నింగ్స్‌ను తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ, చామా మిలింద్ (43) ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 78 పరుగులు జోడించారు. అయితే, మిలింద్ ఔటైన తర్వాత.. సౌత్ జోన్ పతనం మొదలైంది. స్వల్ప వ్యవధిలో త్రిపురన్ విజయ్ (1), సిరాజ్ (1) ఔటయ్యారు. అప్పటికే తిలక్ సెంచరీకి చేరువగా వచ్చాడు. మరోవైపు నిదీష్ మాత్రమే క్రీజ్‌లో ఉన్నాడు. తిలక్ స్ట్రైకింగ్‌కు వచ్చాడు కదా.. సెంచరీ పూర్తి చేసుకుంటాడని అంతా భావించారు. కానీ, ఖురైషి మాత్రం అవకాశం ఇవ్వలేదు. కట్టుదిట్టంగా బంతులేయడంతో తిలక్ షాట్ కొట్టేందుకు ప్రయత్నించి బౌలర్‌కు దొరికిపోయాడు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముకేశ్ కుమార్ 3, షమీ 2, ఖురైషి 2, శిఖర్ మోహన్ 2 వికెట్లు పడగొట్టారు. రెండు సెషన్లతోపాటు గురువారం మాత్రమే ఆట ఉంది. ఫాలో ఆన్‌లో పడిన సౌత్ జోన్‌కు అవకాశం ఇవ్వకుండా ఈస్ట్ జోన్ తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం గమనార్హం.



# ఎన్ఎస్ఏ పరిధిలోకి బీసీసీఐ ఎందుకు రాకూడదు?: ప్రశ్నించిన సుప్రీం కోర్టు

భారత క్రికెట్ బోర్డుతోపాటు రాష్ట్ర సంఘాలకు సుప్రీం కోర్టు కీలక ప్రశ్నను సంధించింది. జాతీయ క్రీడా పాలనా చట్టం 2025 పరిధిలోకి బీసీసీఐతో పాటు ఆయా రాష్ట్రాల క్రికెట్ సంఘాలు ఎందుకు రాకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బీసీసీఐకి సంబంధించి పలు క్రికెట్ సంఘాలు దాఖలు చేసిన ఓ పిటిషన్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి, జస్టిస్ మోహన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఏ పరిధిలో బీసీసీఐ లేనట్లు గుర్తించింది. ఇప్పటికే పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే విషయాన్ని చెప్పింది. గతంలోనూ బీసీసీఐ – ఎన్ఎస్ఏ అంశంపై చర్చ జరిగిన సంగతి తెలిసిందే. దేశంలోని క్రీడా సమాఖ్యల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సుపరిపాలన కోసం ఎన్ఎస్ఏను (NSA 2025) కేంద్రం తీసుకొచ్చింది. ఇతర జాతీయ క్రీడా సమాఖ్యలు ఈ చట్టం పరిధిలోకి వస్తున్నాయి. బీసీసీఐ మాత్రం ఈ చట్టం పరిధిలో లేదు. బీసీసీఐ పరిపాలనపై సుప్రీంకోర్టు 2014 నుంచి పలు సందర్భాల్లో జోక్యం చేసుకుంది. లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా సంస్కరణలు కూడా తీసుకొచ్చింది. ఇప్పటికీ రాష్ట్ర క్రికెట్ సంఘాల రాజ్యాంగ మార్పులు, అంతర్గత పరిపాలనా వివాదాలకు సంబంధించిన కేసులు కోర్టు ముందున్నాయి. బీసీసీఐ అనేది ఓ స్వతంత్ర సంస్థ.



వుదయం సినిమా MOVIE TIME!

# "రణబాలి" టీజర్ లాంచ్ ఈవెంట్

**వుదయం సినిమా:** విజయ్ దేవరకొండ అభిమానులు, మూవీ లవర్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్న "రణబాలి" సినిమా టీజర్ వచ్చేసింది. ఈ టీజర్ విజయ్ దేవరకొండ నట విశ్వరూపాన్ని చూపిస్తూ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. రాక్షస రాజుగా పేరున్న సర్ థియోడర్ హెక్టార్ ఆజ్ఞపై పండిన ప్రతి ధాన్యపుగింజను దోపిడీ చేస్తూ అన్నపూర్ణగా వెలిగిన మన నేలను కరువు సీమగా మార్చేస్తుంటారు బ్రిటీష్ అధికారులు. ఆకలి అని అడిగిన వారిని క్రూరంగా చంపేస్తుంటారు. ఈ రాక్షస రాజు సర్ థియోడర్ హెక్టర్ కు, అతని అధికారులను తన ధైర్య సాహసాలతో అంతే క్రూరంగా ఎదుర్కొంటాడు రణబాలి. గుండె ధైర్యం నిండిన అతని దాటికి, పదునెక్కిన అతని కత్తి వేటుకి బ్రిటీష్ అధికారులు, పోలీసులు చెల్లాచెదురు అవుతారు. ఒక్క ధాన్యపుగింజ పొలిమేర దాటకుండా కాపలా కాస్తూ తన ప్రజల ఆకలి తీర్చుతాడు రణబాలి. అతని పేరేంటని ఆరా తీసిన బ్రిటీష్ అధికారులకు 'శింగనమల బొబ్బిలి రణబాలిరా..నీ యక్కా' అంటూ పౌరుషంగా సమాధానం ఇస్తాడు. ఆ కొండపైనున్న మా భద్రమల్లాడి మీద ఆన..నేను కాయలి కాసాండంగా, ఒక్క మెతుకు గూడ పొలిమేర దాడదు చెప్తన్నా..అంటూ రణబాలి పాత్రలో విజయ్ చెప్పిన డైలాగ్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. రణబాలి ఒక గుహ ముందు మట్టి కుండలో పెట్టిన ద్రావణాన్ని ఒక చేయి వచ్చి అందుకుంటున్నట్లు టీజర్ చివరి షాట్ లో చూపించడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. 'రణబాలి' చిత్రంతో దర్శకుడు రాహుల్ సంకృత్యన్ ప్రేక్షకులకు మరపురాని సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్నట్లు ఈ టీజర్ తో తెలుస్తోంది. టి సిరీస్, మైత్రీ మూవీ మేకర్స్ వరల్డ్ క్లాస్ ప్రొడక్షన్ క్వాలిటీస్ టీజర్ లో ఆకట్టుకుంటున్నాయి.ఈ చిత్రంలో రశ్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా "రణబాలి" సినిమా రూపొందుతోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.



# బ్యూటిఫుల్ మూవీ 'ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్'

సితార నిర్మించిన సినిమా కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా యువతలో తారస్థాయి అంచనాలను ఏర్పరచుకున్న 'ఎపిక్' చిత్రం, సెప్టెంబర్ 11, 2026న




**వుదయం సినిమా:** బ్లాక్ బస్టర్ 'బేబీ' జోడీ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన మోస్ట్ అవైటెడ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్'. '90s' వెబ్ సిరీస్ తో తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న యువ దర్శకుడు ఆదిత్య హాసన్, ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయం అవుతుండటం విశేషం. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. 'బేబీ' జోడీ, '90s' దర్శకుడి కలయికలో థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా హైదరాబాద్ లోని దస్‌పల్లా హోటల్ లో మంగళవారం సాయంత్రం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "అభిమానులను ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉంది. వచ్చే మూడు నెలలు రెగ్యులర్ గా కలుస్తుంటాను. సెప్టెంబర్ 11న ఆనంద్ దేవరకొండ సినిమా ఉంది. అక్టోబర్ 16న విజయ్ దేవరకొండ సినిమా ఉంది. నవంబర్ లో దేవరకొండ రష్మిక సినిమా ఉంది. ఇప్పుడు రణబాలి సెట్ నుంచే వచ్చాను. ఈ సంవత్సరం తెలుగు సినిమాకి చాలా చాలా బాగుంది. వరుసగా సినిమాలు విజయం సాధిస్తున్నాయి. సెప్టెంబర్ 11న ఎపిక్ వస్తుంది. ఆ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల ప్యారడైజ్ వస్తుంది.

# 'ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్' ఒక అందమైన ప్రయాణం లాంటిది


కథానాయకుడు ఆనంద్ దేవరకొండ

**వుదయం సినిమా:** బ్లాక్ బస్టర్ 'బేబీ' జోడీ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన మోస్ట్ అవైటెడ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్'. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయకుడు ఆనంద్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. **ఎపిక్ సినిమా ఎలా ఉండబోతుంది?** – ఎపిక్ సినిమాపై టీమ్ అంతా మొదటి నుంచి ఎంతో నమ్మకంగా ఉన్నాం. 80s, 90s, 2000s ఇలా అన్ని జనరేషన్ల వారికి ఈ సినిమా కనెక్ట్ అవుతుంది. చదువు కోసం విదేశాలకు వెళ్లిన వారికి మాత్రమే కాకుండా, కుటుంబానికి దూరంగా ఉండే ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది.
**ఆదిత్య పాత్రలో మిమ్మల్ని మీరు చూసుకున్నారా?** – నూటికి నూరు శాతం చూసుకున్నాను. ఎపిక్ కథ వింటున్నప్పుడే ఇదేంటి నా కథ లాగే ఉంది అనుకున్నాను. నేను అమెరికాలో చదువుకున్నాను.
**ఆదిత్య పాత్ర ఎలా ఉండబోతుంది?**
– నేను పోషించిన ఆదిత్య పాత్ర చాలా ఇన్నోసెంట్ గా ఉంటుంది. ప్రతి విషయంలో కన్ఫ్యూజ్ అవుతుంటాడు.
**బేబీ ప్రభావం ఈ సినిమాపై ఎంతవరకు ఉంటుంది?** – బేబీ అంత పెద్ద విజయం సాధించింది కాబట్టి, నేను–వైష్ణవి కలిసి నటిస్తున్నప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడటం సహజమే.
**90s సిరీస్ కి కొనసాగింపుగా ఎపిక్ సినిమా ఉంటుందా?**
– 90s సిరీస్ కి సీక్వెల్ కాదు. కానీ, ఆ ప్రపంచంలో నుంచి, ఆ పాత్రల నుంచి పుట్టిన కథే ఇది. చిన్న కొడుకు ఆదిత్య విదేశాలకు చదువుకోవడానికి వెళ్ళినప్పుడు అక్కడ జరిగే కథగా ఇది ఉంటుంది. **వైష్ణవి చైతన్య పోషించిన కడలి పాత్ర ఎలా ఉండబోతుంది?** – కడలి పాత్ర ప్రతి అమ్మాయికి కనెక్ట్ అవుతుంది. ఒక అమ్మాయి పైకి నవ్వుతూ కనిపిస్తున్నంత మాత్రాన, తను సంతోషంగా ఉందని కాదు. ఆమె వెనుక ఎన్నో భయాలు, బాధ్యతలు ఉంటాయి. అలాంటి పాత్ర కడలి. **మీ వదిన రష్మికతో సినిమాల గురించి చర్చిస్తూ ఉంటారా?** సినిమాల గురించి పెద్దగా మాట్లాడుకోము. కానీ, ఎపిక్ ఎప్పుడు విడుదల చేయాలని రిలీజ్ డేట్ కోసం కొంచెం టెన్షన్ పడుతున్న సమయంలో.. వదిన నాకు మెంటల్ గా సపోర్ట్ గా నిలబడ్డారు.

# 'మన ప్యానెల్' ప్రభంజనం

**వుదయం సినిమా:** తెలుగు చిత్ర నిర్మాతల మండలి (TFPC) 2026 ఎన్నికల్లో 'మన ప్యానెల్' ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్ష (వైస్ ప్రెసిడెంట్) పదవి కోసం నలుగురు అభ్యర్థులు——మోహన్ వడ్లపట్ల, జీవిత, దామోదర్ ప్రసాద్, భరత్ చౌదరి పోటీ పడ్డారు. వీరిలో 'మన ప్యానెల్' తరఫున నిలబడిన మోహన్ వడ్లపట్ల అందరికంటే అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించారు.ఎగ్జిక్యూటివ్ కమిటీకి సంబంధించి మొత్తం 15 స్థానాల్లో 'మన ప్యానెల్'కు చెందిన 12 మంది అభ్యర్థులు విజయం సాధించారు.మొత్తంగా నిర్మాతల మండలి ఎన్నికల్లో 'మన ప్యానెల్' ఆధిపత్యం స్పష్టంగా కనిపించగా, నలుగురి పోటీలో మోహన్ వడ్లపట్ల సాధించిన భారీ విజయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనపై నిర్మాతల సమస్యల పరిష్కారం, పరిశ్రమ ప్రయోజనాల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాల్సిన బాధ్యత ఉంది.NRIగా మోహన్ వడ్లపట్లకు సినీ రంగంలో ప్రత్యేక గుర్తింపు ఉంటూ తెలుగు సినీ పరిశ్రమతో మోహన్ వడ్లపట్ల NRIగా అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. పలు వైవిధ్యమైన చిత్రాలను దర్శకుడు, నిర్మాతగా ఆయన రూపొందించారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన సైకాలజికల్ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ 'M4M' (Motive For Murder) అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు పొందింది.అమెరికన్ నటి జో శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ సైకో–కిల్లర్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రం విడుదలకు ముందే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమై ప్రశంసలు అందుకుంది. అంతేకాకుండా ఈ చిత్రం 15కి పైగా అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది.'M4M–2' సీక్వెల్ ప్రకటన 'M4M' అమెరికాలో విజయవంతంగా 60 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జూలై 2026లో శాన్‌ఫ్రాన్సిస్కోలో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో చిత్ర బృందం అధికారిక సీక్వెల్‌ను ప్రకటించింది. 'M4M–2: Killer Games' పేరుతో ఈ సీక్వెల్ రూపొందనుంది. ఇందులోనూ మోహన్ వడ్లపట్ల, హీరోయిన్ జో శర్మ కలిసి పనిచేయనున్నారు. OTTలోనూ 'M4M'కు ఆదరణథియేట్రికల్ రన్ ముగిసిన అనంతరం 'M4M' చిత్రం జూన్ 19, 2026 నుంచి డిజిటల్ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. Lionsgate Play, Amazon Prime Video వంటి ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో ఈ చిత్రం OTT ప్రేక్షకులను అలరిస్తోంది. చిత్రం OTT ప్రేక్షకులను అలరిస్తోంది.



# "క్రేజీ కల్యాణం" నుంచి 'కాకా ధూమ్ ధమాకా' సాంగ్



**వుదయం సినిమా:** నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. ఈ రోజు మేకర్స్ ఈ సినిమా నుంచి 'కాకా ధూమ్ ధమాకా' సాంగ్ ప్రోమో రిలీజ్ చేశారు. పెళ్లి భారత్ లో చేసే ఎనర్జిటిక్ మాస్ స్టెప్పులతో ఈ సాంగ్ ఉండబోతున్నట్లు ప్రోమోతో తెలుస్తోంది. సురేష్ బొబ్బిలి ఎనర్జీటిక్ కంపోజిషన్ లో కాసర్ల శ్యామ్ లిరిక్స్ తో ఈ పాట మ్యూజిక్ లవర్స్ ని ఆకట్టుకోనుంది. ఈ పాట ఫుల్ వెర్షన్ ని ఈ నెల 12వ తేదీన విడుదల చేయబోతున్నారు.నటీనటులు – నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి, తదితరులు.

# 'సిగ్మా' నుంచి రేజ్ అఫ్ సిగ్మా సాంగ్ రిలీజ్



**వుదయం సినిమా:** లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మాణంలో రాబోతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'సిగ్మా . సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా ద్వారా జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన తొలి రెండు పాటలు 'సిగ్మా స్టైల్', 'అయ్యయ్యో అమ్మడి' సినిమాపై మరింత బజ్ క్రియేట్ చేశాయి. రెండు పాటలు విభిన్నమైన మూడ్స్‌తో ఆకట్టుకోవడంతో 'సిగ్మా'పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ మరింత పెరిగింది. తాజాగా మేకర్స్ రేజ్ అఫ్ సిగ్మా పాటని రిలీజ్ చేశారు. తమన్ అందించిన పవర్‌ఫుల్ మ్యూజిక్, సీన్ రోనాల్డ్ ఎనర్జిటిక్ వోకల్స్‌తో 'Rage Of Sigma' సాంగ్ ఆకట్టుకుంటోంది. విడుదలైన వెంటనే ఈ పాటకు సోషల్ మీడియాలో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.లైకా ప్రొడక్షన్స్, ఏ. సుభాస్కరన్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా, రాజు సుందరం, సంపత్ రాజ్, శివ పండిట్, అన్బు థాసన్, యోగ్ జపి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రానికి తమన్ ఎస్. సంగీతం అందిస్తున్నారు. కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, హరిహరసుధన్ వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్‌గా వ్యవహరిస్తున్నారు.

# "కళ్యాణం కమనీయం జీవితం" ట్రైలర్



**వుదయం సినిమా:** వివిపై మీడియా ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై, ఖాన్ దురాని, సాహితి ఆవంచ హీరో హీరోయిన్స్ గా రవి లోకిరెడ్డి డైరెక్షన్ లో పైలా ప్రసాద్ రావు, కిషోర్ గుండాల సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "కళ్యాణం కమనీయం జీవితం". ఈ సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని రాజవంశీ రిలీజ్ చేస్తున్నారు. "కళ్యాణం కమనీయం జీవితం" సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్టార్ డైరెక్టర్ వి.వి.వినాయక్, నిర్మాతలు కేఎల్ దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోమ్యూజిక్ డైరెక్టర్ శ్రీ మురళీ కార్తికేయ మాట్లాడుతూ – నేను కంపోజ్ చేసిన ఒక పాట వల్ల నాకు ఈ మూవీ అవకాశం వచ్చింది. ఈ సినిమాకు మంచి సాంగ్స్, బీజీఎం అందించే అవకాశం దక్కింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం కావాల్సినంత సమయం లభించింది. పాట ట్యూన్ తో పాటు సాహిత్యం అద్భుతంగా కుదిరాయి. మీ అందరికీ నచ్చేలా మా మూవీ ఉంటుంది. అన్నారు.ప్రొడ్యూసర్ పైలా ప్రసాద్ రావు మాట్లాడుతూ – యూఎస్ లో సాఫ్ట్ వేర్ రంగంలో ఉన్న మాకు సినిమా అంటే ప్యాషన్. మేము గతంలో 24 కిస్సెస్ మూవీ నిర్మించాం. కొత్త వాళ్లకు అవకాశం కల్పిస్తూ ఇన్నోవేటివ్ కంటెంట్ ను ఆడియెన్స్ కు చూపించాలనే ప్రయత్నంతో మా సొంత బ్యానర్ పై "కళ్యాణం కమనీయం జీవితం" సినిమాను నిర్మించాం. నేను లాభపడకపోయినా ఫర్వాలేదు కానీ నష్టపోవడానికి సిద్ధంగా లేను. మనందరిలో ఒకరికి జరిగే లాంటి కథే ఇది. ఈ సినిమాలో లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. మా సినిమా ట్రైలర్ చూస్తుంటే గూస్ బంప్స్ వచ్చాయి. ఈ సినిమాకు పనిచేసింది కొత్త వారైనా ఎక్కడా కొత్త వారు చేసిన సినిమాలా అనిపించదు. శ్రీ మురళీ కార్తికేయ అందించిన మ్యూజిక్ ఆకర్షణగా నిలుస్తుంది. మా సినిమాను అందంగా రూపొందించారు డైరెక్టర్ రవి లోకిరెడ్డి. నాతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించిన కిషోర్కి థ్యాంక్స్. మా మూవీని మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నా.

# నేడే 'మండాడి'

**వుదయం సినిమా:** ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్ మీద సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో మతిమారన్ పుగళేంది తెరకెక్కించిన చిత్రం 'మండాడి'. ఈ సినిమాని ఎల్రెడ్ కుమార్ నిర్మించారు. ఈ మూవీలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటించగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ తదితరులు ఇతర కీలక పాత్రలను పోషించారు. ఈ మూవీని రేపు (సెప్టెంబర్ 10) భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు. ఏపీ, తెలంగాణలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి భారీ ఎత్తున విడుదల చేయనుంది. ఇక ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్ అన్నీ కూడా సినిమా మీద హైప్‌ను పెంచేశాయి. రీసెంట్‌గా వచ్చిన ట్రైలర్ అయితే అందరినీలో సినిమాని చూడాలన్న ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది.తాజాగా ఈ మూవీకి సెన్సార్ పూర్తయింది. 'మండాడి' సినిమాకి యూ/ఎ సర్టిఫికెట్ లభించింది. మూవీ అద్భుతంగా వచ్చిందని, బోట్ సీక్వెన్స్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయని సెన్సార్ టీం అభినందించింది. 'మండాడి' సినిమాకి కథిర్ అందించిన విజువల్స్, జీవీ ప్రకాష్ బీజీఎం, పీటర్ హెయిన్, దిలీప్ సుబ్బరాయన్, మహేష్ మాథ్యూ కంపోజ్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా కానున్నాయి.తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీలో ఈ సినిమాని రేపు గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.